TGTEL/26/A0320

# భారతీయ వెలుగు

జాతీయ తెలుగు దిన పత్రిక

ఆదివారం ఫిబ్రవరి 15, 2026 | సంపుటి :01 | సంచిక :29 | రంగారెడ్డి | గున్నాల లావణ్య | పేజీలు -12 | వెల-5

Hyderabad,KarimNagar, Warangal, Khammam, Nalgonda, Mahabub Nagar, Nizamabad, Gadwal, Medak, Vikarabad, Wanaparthy, Siddipet,

రండి.. అక్షరాన్ని
అనుకున్న విధంగా రాద్దాం..!!
ప్రజల సమస్యలపై పోరాటం
భారతీయ వెలుగు
తెలుగు దినపత్రిక
జిల్లా, మండల మరియు నియోజకవర్గాల
వారిగా రిపోర్టర్లు కావలెను
సంప్రదించండి
96428 44456 | 97050 43131

# మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

## మున్సిపల్ ఫలితాలపై పార్టీ నేతలతో సిఎం రేవంత్

- గెలిపించిన సీనియర్ మంత్రులకు అభినందనలు
- భద్రాద్రి కొత్తగూడెంపై కుదిరిన అవగాహన
- మేయర్ సిపిఐకి, డిప్యూటీ మేయర్ కాంగ్రెస్‌కు
- సిఎం రేవంత్‌తో పల్లా వెంకట్ రెడి&ఢ భేటీలో నిర్ణయం



తెలంగా మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశానికే ఆదర్శంగా తీర్చిదిద్దాలని సిఎం రేవంత్ రెడ్డి దిశానిర్దేశం చేశారు. వాటి అభివృద్ధికి చర్యలు తీసుకోవాలన్నారు. మనపట్ల ప్రజల నమ్మకం పెరిగేలా అభివృద్ధి సాగాలన్నారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి కాంగ్రెస్ పార్టీ నేతలతో సమావేశమయ్యారు.తెలంగాణ మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించిన నేపథ్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రులతో కీలక సమావేశం నిర్వహించారు. ఈ భేటీలో ఎన్నికల ఫలితాలపై విశ్లేషణ చేయడమే కాకుండా.. నిజామాబాద్, కొత్తగూడెం కార్పొరేషన్లలో మేయర్ పీఠాలను కైవసం చేసుకునే వ్యూహాలపై దిశానిర్దేశర చేశారు. మంచి ఫలితాలు సాధించారని మంత్రులు, సీనియర్ నేతలను అభినందించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ.. రెండేళ్ల అభివృద్ధి, సంక్షేమ పథకాలపై నమ్మకాన్ని కల్పించామన్నారు. ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ మరింత ముందుకెళ్లాలన్నారు. సంక్షేమ, అభివృద్ధి పనులను ప్రజల్లోకి తీసుకెళ్లాలని చెప్పారు. ఫలితాలను బేరీజు వేసుకుని మరింతగా పార్టీని పటిష్టం చేసుకుంటూ ముందుకు సాగాలన్నారు. హంగ్ అసెంబ్లీలు ఉన్నచోట వాటిని దక్కించుకునేలా వ్యూహాత్మకంగా కదలాలని అన్నారు. 2లో..

# రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినెట్ ఆమోదం

- అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణం
- ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటు



2లో..

# ఏపీపీఎస్సీలో అక్రమాలపై సిట్ ఏర్పాటు

అమరావతి: ఏపీపీఎస్సీలో అక్రమాల దర్యాప్తు కోసం సిట్ ఏర్పాటుకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసింది. 27/2018 నోటిఫికేషన్ నియామకాల్లో అక్రమాలు చోటు చేసుకున్నట్లు ఆరోపణలు వచ్చాయి. దీనికి సంబంధించి ఈ ఏడాది ఫిబ్రవరి 11న హైకోర్టులో రిట్ అపీల్, అనుబంధ పిటిషన్లు దాఖలు అయ్యాయి. ఈ క్రమంలో ఉన్నత న్యాయస్థానం ఆదేశాల మేరకు సీఐడీ ఐజీ డాక్టర్ రవిశంకర్ అయ్యన్నార్ నేతృత్వంలో ఏపీ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేసింది.




2లో..

# బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర



- తోకపార్టీలకే తోక పార్టీగా మారిన బిఆర్ఎస్
- సిపిఐకి మద్దతు ఇస్తామనడమే ఇందుకు నిదర్శనం
- మీడియాతో జాగృతి అధ్యక్షురాలు కవిత

మున్సిపల్ ఎన్నికల ఫలితాలతో బీజేపీ, బీఆర్ఎస్ పొత్తుకు తొలి అడుగు పడిందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత వ్యాఖ్యలు చేశారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. కంచుకోట ఉత్తర తెలంగాణలో బీఆర్ఎస్ బలహీన పడిందన్నారు. రానున్న ఎన్నికల్లో బీఆర్ఎస్, బీజేపీతో పొత్తు పెట్టుకోవాల్సిన పరిస్థితులు వచ్చాయని అన్నారు. కమ్యూనిస్టులను తోక పార్టీగా అభివర్ణించిన బీఆర్ఎస్.. ఇప్పుడు సీపీఐకు మద్దతు ఇస్తానంటోందని వ్యాఖ్యలు చేశారు. తోక పార్టీలకే.. బీఆర్ఎస్ తోక పార్టీగా మారిందని ఎద్దేవా చేశారు. సీపీఐ అడగకుండానే..

2లో..

# గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి దర్శనానికి మార్గం సుగమం

- శివరాత్రికి అటవీ మార్గంలో అనుమతి
- డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సానుకూలత
- మంత్రి ఫరూక్ విజ్ఞప్తితో వీడిన సందిగ్ధత
- భక్తుల సౌకర్యార్థం అటవీ శాఖ ఉత్తర్వులు



నంద్యాల, మార్కాపురం జిల్లాల సరిహద్దులోని నాగార్జునసాగర్, శ్రీశైలం పులుల అభయారణ్యంలో ఉన్న శ్రీ గుండ్ల బ్రహ్మేశ్వర స్వామి ఆలయానికి మహాశివరాత్రి సందర్భంగా భక్తులు వెళ్లేందుకు మార్గం సుగమమైంది. అశ్వత్థామ మహర్షి ప్రతిష్టించినట్లుగా పేరున్న ఈ స్వయంభూ శివలింగ క్షేత్రానికి ఏటా శివరాత్రికి రెండు రోజులు మాత్రమే అటవీ శాఖ అనుమతి ఇస్తుంది. ఈ ఏడాది పులుల లెక్కింపు ప్రక్రియ కారణంగా భక్తులకు అనుమతి లభించడంపై సందిగ్ధత నెలకొంది. ఈ విషయంపై భక్తులు రాష్ట్ర న్యాయ మైనారిటీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ ను కలిసి విన్నవించారు. మంత్రి ఫరూక్ స్పందిస్తూ భక్తుల మనోభావాలను ఉప ముఖ్యమంత్రి, అటవీ పర్యావరణ శాఖ మంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకెళ్లారు. రెండు రోజుల పాటు భక్తులకు అనుమతి ఇవ్వాలని రాతపూర్వక విజ్ఞప్తి చేశారు. దీనిపై సానుకూలంగా స్పందించిన డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ అటవీ శాఖ ఉన్నతాధికారులకు ఆదేశాలు జారీ చేశారు. దీంతో ఫిబ్రవరి 14, 15 తేదీల్లో భక్తులు క్షేత్రాన్ని దర్శించుకోవచ్చని అటవీ శాఖ చీఫ్ కన్జర్వేటర్ పి.వి.చలపతిరావు ఉత్తర్వులు ఇచ్చారు. తక్షణమే స్పందించిన పవన్ కళ్యాణ్ కు మంత్రి ఫరూక్ కృతజ్ఞతలు తెలిపారు. అటవీ శాఖ నిబంధనలు పాటిస్తూ భక్తులు స్వామివారిని దర్శించుకోవాలని మంత్రి కోరారు. ఇబ్బందులు తొలగించి దర్శనానికి సహకరించిన మంత్రి ఫరూక్ పట్ల స్థానికులు హర్షం వ్యక్తం చేశారు.

# మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

- ఇవి స్థానిక రాజకీయాల ఆధారంగా జరిగినవే
- అయినా గణనీయంగా తమ బలాన్ని పెంచుకున్నాం
- మీడియాతో బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్

2లో..



# వ్యవసాయ బడ్జెట్

## రూ. 53,752.12 కోట్లు

- రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం
- పంచసూత్రాలతో సాగుకు కొత్త ఊపిరి
- స్వర్ణాంధ్ర దిశగా అగ్రిటెక్ అడుగులు
- సాగునీటి రంగానికి భారీ కేటాయింపులు
- అనుబంధ రంగాల బలోపేతానికి ప్రాధాన్యత



రాష్ట్ర అసెంబ్లీలో 2026-27 సంవత్సరానికి గాను రూ. 53,752.12 కోట్లతో వ్యవసాయ, అనుబంధ శాఖల బడ్జెట్‌ను మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రవేశపెట్టారు. రైతును 'రాజు'గా నిలబెట్టడమే లక్ష్యంగా నీటి భద్రత, డిమాండ్ ఆధారిత పంటలు, అగ్రిటెక్, ఫుడ్ ప్రాసెసింగ్, ప్రభుత్వ మద్దతు అనే పంచసూత్రాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. స్వర్ణాంధ్ర-2047 విజన్‌లో భాగంగా ఏఐ, ఐఓటీ, డ్రోన్లు, రోబోటిక్స్ వంటి ఆధునిక సాంకేతికతతో వ్యవసాయాన్ని లాభసాటిగా మారుస్తామన్నారు. రాష్ట్ర జీఎస్‌డీపీలో వ్యవసాయ రంగం 33.20 శాతం వాటాతో రూ. 5,39,454 కోట్లు అందించిందని, 7.83 శాతం వృద్ధి రేటు నమోదు చేసిందని వివరించారు.

2లో..




# ఏపీ ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

- పర్యాటక రంగానికి రూ. 439 కోట్ల కేటాయింపు
- లక్షకు పైగా ఉద్యోగాల కల్పనే లక్ష్యం
- ఏడు యాంకర్ హబ్‌ల ఏర్పాటుకు శ్రీకారం
- గోదావరి పుష్కరాల పనులకు రూ. 60 కోట్లు

ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దిశానిర్దేశం, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ సహకారంతో ప్రవేశపెట్టిన బడ్జెట్ రాష్ట్ర పురోగతికి బాటలు వేసేలా ఉందని పర్యాటక శాఖ మంత్రి కందుల దుర్గేష్ తెలిపారు. శనివారం అసెంబ్లీ మీడియా పాయింట్ లో మాట్లాడిన ఆయన, పర్యాటక రంగానికి రూ. 439 కోట్లు కేటాయించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఏడాదిన్నర కాలంలో రూ. 20,088 కోట్ల పెట్టుబడుల ద్వారా 1,22,637 ఉద్యోగ అవకాశాలకు మార్గం సుగమమైందని వివరించారు.

2లో..

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

# సంపాదకీయం

## సమరీతిలో లేని ఇచ్చిపుచ్చుకోవడాలు!

అమెరికా, భారత్‌ల మధ్య వాణిజ్య చర్చలు ఎట్టకేలకు ఒక కొలిక్కి వచ్చాయి. ఉభయ దేశాల ప్రభుత్వాలు 2026 ఫిబ్రవరి 6న ఒక సంయుక్త ప్రకటన జారీ చేశాయి. 'అది ఏమిటి?'. ఇది ఆ సంయుక్త ప్రకటనకు యోగ్యమైన ప్రశ్న. ఆ సంయుక్త ప్రకటన అంతులేని ఊహాగానాలను పురిగొల్పింది. దానిపై అనేక సందేహాలు వ్యక్తమవుతున్నాయి. భారత ప్రభుత్వం వాణిజ్య ఒప్పందం వివరాలను విపులంగా వెల్లడించకపోవడం వల్ల ఆ అనుమానాలు పెరిగాయేగానీ తొలగిపోలేదు, తగ్గలేదు. ఉభయ దేశాల మధ్య వాణిజ్య ఒప్పందం ఎలా ఉండాలనే విషయాన్ని ప్రభావదాయకంగా నిర్ణయించిందీ, నిర్దేశించిందీ అమెరికా అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ అన్నది నిరాకరించలేని వాస్తవం. కనుక ఆ సంయుక్త ప్రకటనలోని అంశాలు అమెరికాకు ఆందోళన కలిగించకపోవచ్చు గానీ భారత్‌కు తప్పకుండా కలవరం కలిగిస్తున్నాయి. ఉభయ దేశాల మధ్య వాణిజ్య చర్చలలో పాల్గొన్న భారత్ ప్రతినిధులు గత ఏడాది తాము అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదుర్చుకునే విషయమై సంప్రదింపులు జరుపుతున్నామని పదే పదే ప్రకటించారు. సమీప భవిష్యత్తులోనే అమెరికాతో ఒక ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కుదరనున్నదని భారత వాణిజ్య మంత్రి స్వయంగా అనేక మార్లు చెప్పారు. 2025 సంవత్సరాంతంలోగానే ఇండో--అమెరికా ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం తప్పక ఖరారు అవుతుందని కూడా ఆయన ప్రకటించారు. తీరా కొద్దిరోజుల క్రితం సంయుక్త ప్రకటన ద్వైపాక్షిక వాణిజ్య ఒప్పందం కాదు. అది ఒక మధ్యంతర ఒప్పందం కూడా కాదు; అది ఒక మధ్యంతర ఒప్పందానికి ఒక చట్రం మాత్రమే. కొండను తవ్వి ఎలుకను పట్టుకున్నాం సుమా!

సంయుక్త ప్రకటన జారీ అయిన తరువాత అమెరికా --భారత్ వాణిజ్య ఒప్పందం పరస్పర ప్రయోజనకరమని ఇరు పక్షాలూ ప్రకటించాయి. ఈ వాదన పాఠకుని ఇంగితాన్ని అవమానపరచడమే. సంయుక్త ప్రకటనను పైపైన పరిశీలించినా సదరు ఒప్పందం పరస్పర ప్రయోజనాల ప్రాతిపదికన లేనే లేదని స్పష్టమవుతుంది. ఇప్పుడు ఆ సంయుక్త ప్రకటనను నిశితంగా చూద్దాం: అమెరికా పారిశ్రామిక సరుకులు, ఆహార, వ్యవసాయ ఉత్పత్తులలో చాలా వాటిపై భారత్ సుంకాలను పూర్తిగా తొలగిస్తుంది లేదా గణనీయంగా తగ్గిస్తుంది. ఇందుకు అనుగుణంగా భారత్ ఎగుమతులపై విధించే సుంకాలను అమెరికా (2025 ఏప్రిల్ 2న విధించిన 25 శాతం నుంచి) 18 శాతానికి తగ్గిస్తుంది. జౌళి ఉత్పత్తులు, వస్త్రోత్పత్తులు, చర్మ ఉత్పత్తులు, పాదరక్షలు, ప్లాస్టిక్స్, రబ్బర్, సేంద్రియ రసాయనాలు, గృహాలంకరణ సామగ్రి, చేతి వృత్తుల ఉత్పత్తులు, నిర్దిష్ట యంత్రాలు మొదలైన భారతీయ సరుకులపై అమెరికా సుంకాలు 18 శాతానికి తగ్గనున్నాయి. మధ్యంతర ఒప్పందాన్ని విజయవంతంగా అమలుపరచిన తరువాత జెనరిక్ ఫార్మాస్యూటికల్స్, ముత్యాలు, వజ్రాలు, విమానాల విడిభాగాలు మొదలైన వాటిపై సుంకాలను అమెరికా తొలగిస్తుంది. భారత్ సుంకాలు పూర్తిగా తొలగించవలసి ఉండగా అమెరికా 18 శాతం సుంకాలు విధిస్తుంది-- ఇందులో సుంకాలు పరస్పర ప్రయోజనకరంగా ఉండేందుకు దోహదం చేసేది ఏమైనా ఉన్నదా?!

అమెరికా వైద్య పరికరాల వాణిజ్యంలోను, అమెరికా ఐసీటీ సరుకుల విషయంలో పరిమితులతో కూడిన లైసెన్సింగ్ విధానం రద్దు చేసేందుకు సుదీర్ఘకాలంగా ఉన్న అవరోధాలను తొలగించేందుకు భారత్ అంగీకరించింది. అమెరికా ఆహార, వ్యవసాయోత్పత్తుల ఎగుమతులపై సుంకాలేతర అవరోధాలను తొలగించేందుకు కూడా భారత్ అంగీకరించింది. అయితే ఇందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవల్సిన బాధ్యత అమెరికాకు లేదు. సుంకాలేతర అవరోధాలను తొలగించడం భారత్ తప్పనిసరి బాధ్యత కాగా అటువంటి బాధ్యత అమెరికాకు లేదు! ఇది ఎలా పరస్పర ప్రయోజనానికి తోడ్పడుతుంది?; రాబోయే అయిదు సంవత్సరాలలో భారత్ 500 బిలియన్ డాలర్ల విలువైన అమెరికా ఇంధన ఉత్పత్తులు, విమానాలు, విమాన విడిభాగాలు, విలువైన లోహాలు, టెక్నాలజీ ఉత్పత్తులు, కోకింగ్ కోల్ (ఉక్కు తయారీలో ఉపయోగించే బొగ్గు)ను కొనుగోలు చేస్తుంది. గ్రాఫిక్స్ ప్రాసెసింగ్ యూనిట్లు, డేటా సెంటర్స్‌లో ఉపయోగించే ఇతర ఉపకరణాలు మొదలైన టెక్నాలజీ ఉత్పత్తుల వాణిజ్యాన్ని ఉభయ దేశాలు గణనీయంగా పెంపొందించుకున్నాయి. ప్రస్తావిత సరుకులు అన్నీ అమెరికా ఎగుమతులేకానీ, అమెరికా కొనదలుచుకున్న భారత్ ఉత్పత్తులు కావు. ఇటువంటి ఏకపక్ష వాణిజ్యం పరస్పర లబ్ధినిస్తుందా? సంయుక్త ప్రకటనతో పాటు జారీ చేసిన ఒక ఎగ్జిక్యూటివ్ ఆర్డర్‌లో భారత్ చేపట్టనున్న 'ప్రధాన చర్యల' గురించి అమెరికా అధ్యక్షుడు ప్రస్తావించారు. రష్యా నుంచి చమురు ప్రత్యక్ష, పరోక్ష కొనుగోళ్లను నిలిపివేసేందుకు, అమెరికా ఇంధన ఉత్పత్తుల కొనుగోళ్లకు, అమెరికాతో మధ్యంతర ఒప్పంద చట్రాన్ని రక్షణ రంగంలో సహకారానికి కూడా విస్తరింపజేసేందుకు భారత్ కట్టుబడి ఉన్నది. ఈ కారణంగా 2025 ఆగస్టు 6న భారత్ తనపై విధించిన 25శాతం అదనపు సుంకాన్ని ఉపసంహరించుకునేందుకు అమెరికా అధ్యక్షుడు నిర్ణయం తీసుకున్నారు. మూడు కీలక అంశాలలో భారత్ నుంచి హామీ పొంది, అందుకు ప్రత్యుపకారంగా అమెరికా ఎటువంటి సానుకూల నిర్ణయాలు తీసుకోకపోవడం పరస్పర ప్రయోజనకర సూత్రానికి అనుగుణంగా ఉన్నదా?

రష్యా నుంచి చమురు ప్రత్యక్ష లేదా పరోక్ష కొనుగోలును భారత్ పునఃప్రారంభిస్తే భారతీయ సరుకులపై 25శాతం దండనాత్మక సుంకం విధింపుతో సహా అదనపు కఠిన చర్యలు చేపట్టే విషయాన్ని అమెరికా ప్రభుత్వం పరిగణనలోకి తీసుకుంటుంది: ఇది బెదిరింపు కాదా? 2026 ఫిబ్రవరి 6న ఉభయదేశాలు అంగీకరించిన వాణిజ్య ఒప్పందం రష్యా చమురు అనే నిర్దిష్ట అంశంపై ఆధారపడి ఉన్నది. భారత్ ఎట్టి పరిస్థితులలోను రష్యా నుంచి చమురు కొనుగోలు చేయకూడదు. అని అమెరికా నిర్దేశించింది. దాన్ని భారత్ అంగీకరించింది. అమెరికా బెదిరింపు, భారత్ విధేయత మధ్య పరస్పర ప్రయోజనాలకు తోడ్పడేది ఏమైనా ఉన్నదా?

## మున్సిపల్ ఫలితాల ప్రభావం అసెంబ్లీపై ఉండదు

మొదటిపేజీ తరువాయి

తెలంగాణలో ఇటీవల జరిగిన మున్సిపాలిటీ ఎన్నికల ఫలితాల ప్రభావం రానున్న అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. ఈ ఫలితాల ప్రభావం అసెంబ్లీ ఎన్నికలపై ఉండదని వివరించారు. ఆంధ్రప్రదేశ్‌లో ఫలితాలే దీనికి స్పష్టమైన ఉదాహరణ అని ఆయన అన్నారు. పార్లమెంట్ ఎన్నికల నుంచి పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల్లో బీఆర్ఎస్ గణనీయంగా మెరుగుపడిందని కేటీఆర్ తెలిపారు. శనివారం మీడియాతో మాట్లాడుతూ.. ఎక్స్‌అఫీషియో ఓట్ల నమోదు విషయంలో సీఎస్, రాష్ట్ర ఎన్నికల సంఘంతో మాట్లాడినట్లు ఆయన తెలిపారు. బీఆర్ఎస్ 30 మున్సిపాలిటీలకు పైగా సులువుగా గెలుచుకుంటుందని అనుకున్నప్పటికీ, కొంత తగ్గిందని కేటీఆర్ అన్నారు. హంగ్ వచ్చిన ప్రాంతాల్లో కూడా పరిస్థితి తమకు అనుకూలంగా ఉంటుందన్నారు. కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన మేర మున్సిపాలిటీలు రాలేదని ఆయన పేర్కొన్నారు. కరీంనగర్, నిజామాబాద్ ప్రాంతాల్లో మినహాయించి బీజేపీ ప్రభావం ఎక్కడా అంతగా లేదని కేటీఆర్ అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు కాబట్టి అక్కడి పరిస్థితులను బట్టే పొత్తులు ఉంటాయని తెలిపారు. ఫార్ములా కేసులో ఏమీ లేదని ఏసీబీ అధికారులే చెబుతున్నారని కేటీఆర్ పేర్కొన్నారు. ఫార్ములా-ఈ, ఫోన్ ట్యాపింగ్ కేసులో ఇప్పటి వరకు ఐదుసార్లు విచారణకు పిలిచారని, మళ్లీ పిలిస్తే వెళ్తానని చెప్పారు. ప్రభుత్వం అరెస్టు చేయాలనుకుంటే అరెస్ట్ అవుతానని ఆయన వ్యాఖ్యానించారు. సింగరేణి కార్మికులకు స్పష్టమైన సందేశం ఇవ్వాలనే ఆలోచనతోనే కొత్తగూడెంలో సీపీఐకి మద్దతు ఇస్తామని చెప్పినట్లు కేటీఆర్ వెల్లడించారు.

## ఏపీపీఎస్సీలో అక్రమాలపై సిట్ ఏర్పాటు

మొదటిపేజీ తరువాయి

సిట్‌లో మరో సభ్యుడిగా సీఐడీ ఎస్పీ కె.చక్రవర్తిని నియమించారు. దర్యాప్తునకు సంబంధించి సోదాలు చేసేందుకు, ఆధారాల స్వాధీనానికి సిట్‌కు అన్ని అధికారాలు ఇచ్చారు. దర్యాప్తు అవసరాలకు ఏ ప్రభుత్వ శాఖ నుంచైనా అధికారుల నియామకానికి వెసులుబాటు కల్పించారు. ఈ ఏడాది మార్చి 16లోగా సిట్ తన నివేదికను హైకోర్టుకు సమర్పించాలని సూచించారు.

## మున్సిపాలిటీలను ఆదర్శంగా తీర్చిదిద్దుదాం

ఇందులో మంత్రులు, పిసిసి చీఫ్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మంచి ఫలితాలు వచ్చినా, నిజామాబాద్, కొత్తగూడెంలలో మేయర్ పదవులను దక్కించుకోవడంపై సీఎం ప్రత్యేక దృష్టి సారించారు. నిజామాబాద్‌లో మేయర్ పీఠం దక్కించుకునేందుకు ఎంఐఎం పార్టీతో చర్చలు జరపాలని పీసీసీ చీఫ్‌కు సీఎం రేవంత్ సూచించారు. కొత్తగూడెంలో స్వతంత్ర అభ్యర్థులు, ఇతర చిన్న పార్టీల మద్దతు కూడగట్టి కాంగ్రెస్ జెండా ఎగురవేయాలని నిర్ణయించారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై మంత్రులను, కార్యకర్తలను అభినందిస్తూ సీఎం రేవంత్ రెడ్డి ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. 'గత ప్రభుత్వం పదేళ్లలో చేయలేని పనులను మా ప్రజా ప్రభుత్వం కేవలం రెండేళ్లలోనే చేసి చూపించింది. మా సంక్షేమ పథకాలు, అభివృద్ధిపై ప్రజలకున్న నమ్మకమే ఈ విజయానికి పునాది' అని రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మంత్రులందరూ కలిసికట్టుగా పనిచేయడం వల్లే ఈ స్థాయిలో ఫలితాలు వచ్చాయని ఆయన కొనియాడారు. ఎన్నికల విజయం కేవలం ఆరంభం మాత్రమేనని, అసలైన అభివృద్ధి ఇప్పుడే మొదలవ్వాలని మంత్రులకు సీఎం సూచించారు. రాష్ట్రంలోని మున్సిపాలిటీలు, కార్పొరేషన్లను దేశంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దాలని అధికారులకు, మంత్రులకు స్పష్టం చేశారు. ప్రభుత్వ అభివృద్ధి పనులను, సంక్షేమ ఫలాలను ఎప్పటికప్పుడు ప్రజల్లోకి తీసుకెళ్లాలని.. ఇదే స్ఫూర్తితో భవిష్యత్తులో వచ్చే అన్ని ఎన్నికలనూ ఎదుర్కోవాలని సీఎం రేవంత్ రెడ్డి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. ఇదిలావుంటే సీఎం రేవంత్‌రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్‌రెడ్డి సమావేశమయ్యారు. మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, తాజా పరిణామాలు, కొత్తగూడెం కార్పొరేషన్ గురించి చర్చించారు. కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలో కాంగ్రెస్ కూటమి (కాంగ్రెస్-22, సీపీఎం-1) 23 డివిజన్లలో విజయం సాధించింది. సీపీఐకి 22, బీఆర్ఎస్-8, భాజపా-1, స్వతంత్రులు 6 డివిజన్లలో గెలుపొందారు. స్వతంత్రుల్లో ఒకరు సీపీఐ నాయకుడు

కావటంతో ఆ పార్టీ బలం కూడా 23కు చేరింది. మిగిలిన ఐదుగురు స్వతంత్రుల్లో ముగ్గురు, బీఆర్ఎస్ నుంచి గెలిచిన వారిలో ముగ్గురు హస్తం గూటికి చేరటంతో కాంగ్రెస్ కూటమి బలం 29కు పెరిగింది. అయితే భద్రాద్రి కొత్తగూడెం కార్పొరేషన్‌పై ఉత్కంఠ వీడింది. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డితో సీపీఐ నేత పల్లా వెంకట్ రెడ్డి సమావేశం కావడంతో ఉత్కంఠకు తెరపడింది. కొత్తగూడెం కార్పొరేషన్ అంశంపై చర్చించిన నేతలిద్దరూ ఓ అంగీకారానికి వచ్చారు. మేయర్ పోస్ట్ సీపీఐకి, డిప్యూటీ మేయర్ పోస్ట్ కాంగ్రెస్ పార్టీకి ఇచ్చేలా ఒప్పందం చేసుకున్నారు. దీంతో కొత్తగూడెం కార్పొరేషన్ అంశం ఓ కొలిక్కి వచ్చింది. కాగా, ఈ కార్పొరేషన్‌లోని 60 డివిజన్లకు ఈనెల 11న ఎన్నికలు జరగ్గా.. 13న ఫలితాలు వెలువడ్డాయి. ఈ ఫలితాల్లో కాంగ్రెస్ 22, సీపీఐ 22, బీఆర్ఎస్ 8, సీపీఎం 1, బీజేపీ 1, స్వతంత్రులు 6 స్థానాల్లో జయకేతనం ఎగురవేశారు. మరోవైపు కొత్తగూడెం కార్పొరేషన్‌లో బీఆర్ఎస్ 8 డివిజన్లను సొంతం చేసుకుంది. అయితే, వారంతా కాంగ్రెస్ పార్టీతో టచ్‌లో ఉన్నారంటూ ప్రచారం జరిగింది. దీనిపై ఆ 8మంది కార్పొరేటర్లు స్పందించారు. మేయర్ ఎన్నికలో బీఆర్ఎస్ పార్టీ అధిష్ఠానం చెప్పిందే తమకు శిరోధార్యమంటూ తేల్చి చెప్పారు. పార్టీ నిర్ణయానికి తామంతా కట్టుబడి ఉంటామని ప్రకటించారు. ఈ మేరకు బీఆర్ఎస్ కార్పొరేటర్లు అమ్ముడు పోయారంటూ చేసే ప్రచారం అవాస్తమంటూ వీడియో విడుదల చేశారు.


## బిజెపితో బిఆర్ఎస్ పొత్తులకు తెర

మొదటిపేజీ తరువాయి



కొత్తగూడెంలో సీపీఐకు కేటీఆర్ ఓపెన్ ఆఫర్ ఇవ్వటం దిగజారుడే అని చెప్పుకొచ్చారు. కేసీఆర్, బీఆర్ఎస్‌ను అసెంబ్లీలో కూనంనేని సాంబశివరావు ఎన్ని మాటలు అన్నారో కేటీఆర్‌కు గుర్తు లేదా అని కవిత ప్రశ్నించారు. కాళేశ్వరం ప్రాజెక్ట్‌పై కూనంనేని ఆరోపణలను కేటీఆర్ ఒప్పుకున్నట్లేనా అని కవిత నిలదీశారు. కార్మికుల కోసం సీపీఐకు మద్దతు అంటోన్న కేటీఆర్ నయ వంచన చేసుకుంటున్నారని అన్నారు. అవసరం వచ్చినప్పుడు.. బీఆర్ఎస్‌కు కార్మికులు గుర్తొస్తారని మండిపడ్డారు. ప్రధాన ప్రతిపక్షంగా బీఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని మున్సిపల్ ఫలితాలు చెప్తున్నాయన్నారు. మున్సిపాలిటీలను తీర్చిదిద్దానని చెప్పుకుంటోన్న కేటీఆర్.. ఇప్పుడేమంటారని ప్రశ్నించారు. ఈ స్థానాలు రావడమే ఎక్కువ అన్నట్లు కేటీఆర్ మాట్లాడటం సిగ్గు చేటని విమర్శించారు. 'నేనే రాజు నేనే మంత్రి.. సీఎం పదవి ఆరు నెలలు బోనస్' అంటోన్న రేవంత్.. రైతుల బోనస్ గురించి మాట్లాడాలని కవిత డిమాండ్ చేశారు. జాగృతిపై కామెంట్స్ చేస్తోన్న వారికి చెప్తున్న.. ఇది జస్ట్ ట్రైలర్.. పిక్చర్ బాకీ హై' అని అన్నారు కవిత. కరీంనగర్ కార్పొరేషన్ కోసం బీజేపీ అష్టకష్టాలు పడుతోందన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో తప్ప బీజేపీ ఎక్కడా లేదన్నారు. సింగరేణి ఎన్నికల్లో కూడా ఏఐఎఫ్‌బీతో కలిసి జాగృతి పోటీ చేస్తుందని ప్రకటించారు. 40కి పైగా స్థానాల్లో జాగృతి, ఏఐఎఫ్‌బీ అభ్యర్థులను గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు కవిత. వడ్డేపల్లి మున్సిపాలిటీలో కాంగ్రెస్ ప్రలోభాలకు గురిచేస్తోందని ఆరోపించారు. ఎవరికి మద్దతివ్వాలో స్థానిక జాగృతి నేతలు డిసైడ్ చేసుకుంటారని తెలిపారు. చట్టాలను ఉల్లంఘించి ప్రభుత్వ సొమ్ముతో సీఎం రేవంత్ రెడ్డి ప్రచారం నిర్వహించారని కవిత ఆరోపించారు. గతంలో 90 శాతం గెలిచిన బీఆర్ఎస్.. 17 సీట్లకు పడిపోవటం దారుణమన్నారు. ఉత్తర తెలంగాణలో బీజేపీకి మద్దతు ఇవ్వాలని బీఆర్ఎస్ ముందే డిసైడ్ అయిందని కవిత వ్యాఖ్యలు చేశారు.

## రాష్ట్ర ప్రగతికి ప్రతిబింబం 2026-27 బడ్జెట్



గత ప్రభుత్వం వదిలిన రూ.10 లక్షల కోట్ల అప్పుల భారాన్ని అధిగమిస్తూ, అభివృద్ధి, సంక్షేమం, రైతు భరోసాకు ప్రాధాన్యతనిచ్చిన బడ్జెట్‌ను మంత్రి కొలుసు పార్థసారథి స్వాగతించారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ.. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నాయకత్వంలో, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్ సారథ్యంలో ఆర్థిక క్రమశిక్షణతో ముందుకు సాగుతున్నట్లు తెలిపారు. గతంలో 4.41 శాతంగా ఉన్న రెవెన్యూ లోటును 1.11 శాతానికి తగ్గించామని, ద్రవ్యలోటును 3.84 శాతానికి నియంత్రించామని పేర్కొన్నారు. రోడ్లు, సాగునీటి ప్రాజెక్టుల కోసం మూలధన వ్యయం రూ.48,697 కోట్లు ప్రతిపాదించినట్లు వివరించారు.

నీటిపారుదల రంగానికి రూ.18,229 కోట్లు కేటాయించి చింతలపూడి వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామన్నారు. రాయలసీమలో నల్లమల్ల సాగర్, రూ.30,000 కోట్లతో హార్టికల్చర్ హబ్ ఏర్పాటు చేయడం చారిత్రాత్మకమని కొనియాడారు. సంక్షేమ పథకాలకు రూ.91,529 కోట్లు కేటాయించామని, 67.27 లక్షల మందికి తల్లికి వందనం అందిస్తున్నట్లు తెలిపారు. పెన్షన్ రూ.4,000కు పెంచి, పాత బకాయిలతో సహా చెల్లించామన్నారు. ధరల స్థిరీకరణ, జల జీవన్ మిషన్ నిధులను రైతుల కోసం పూర్తిస్థాయిలో వినియోగిస్తున్నట్లు చెప్పారు. అమరావతి నిర్మాణానికి రూ.57,868 కోట్ల పనులకు అనుమతులిచ్చామని, గృహనిర్మాణానికి రూ.6,250 కోట్లు కేటాయించి పేదల సొంతింటి కల నెరవేరుస్తున్నామని తెలిపారు.

## ఏపీ ప్రపంచ స్థాయి పర్యాటక కేంద్రంగా అభివృద్ధి

మొదటిపేజీ తరువాయి



పర్యాటక రంగానికి పారిశ్రామిక హోదా కల్పించడం విప్లవాత్మక నిర్ణయమన్నారు. విశాఖపట్నం, అరకు, రాజమహేంద్రవరం, అమరావతి, శ్రీశైలం, గండికోట, తిరుపతిలో 7 యాంకర్ హబ్‌లు, 25 థీమాటిక్ సర్క్యూట్‌లను ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి తెలిపారు. ఏపీని బ్రాండ్ గా మార్చేందుకు విశాఖ ఉత్సవ్, అమరావతి ఆవకాయ్ ఫెస్టివల్ వంటి 60 ఉత్సవాలను నిర్వహిస్తున్నామన్నారు. 2027 గోదావరి పుష్కరాల ముందస్తు పనులకు రూ. 60 కోట్లు కేటాయించామని, కేంద్ర సహకారం కూడా కోరుతామని చెప్పారు. గత ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల దెబ్బతిన్న 6,036 కిలోమీటర్ల రహదారులను అభివృద్ధి చేస్తున్నట్లు వివరించారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచ స్థాయి పర్యాటక గమ్యస్థానంగా తీర్చిదిద్దడమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని మంత్రి దుర్గేష్ పేర్కొన్నారు.

## వ్యవసాయ బడ్జెట్

మొదటిపేజీ తరువాయి

వ్యవసాయ శాఖకు రూ. 12,152.32 కోట్లు కేటాయించారు. 'అన్నదాత సుఖీభవ-పీఎం కిసాన్' పథకం కింద రైతులకు ఏటా రూ. 20 వేలు అందించేందుకు రూ. 6,600 కోట్లు ప్రతిపాదించారు. వ్యవసాయ యాంత్రీకరణకు రూ. 139.65 కోట్లు, విత్తన రాయితీకి రూ. 240 కోట్లు, ప్రకృతి వ్యవసాయానికి రూ. 208.05 కోట్లు కేటాయించారు. ఉచిత వ్యవసాయ విద్యుత్ పథకం కింద 22.5 లక్షల పంపుసెట్లకు సబ్సిడీ కోసం రూ. 13,722 కోట్లు ప్రతిపాదించారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్వహణకు రూ. 14,276.89 కోట్లు కేటాయించి, పోలవరం, వెలిగొండ వంటి ప్రాజెక్టులను పూర్తి చేస్తామని మంత్రి స్పష్టం చేశారు.

ఉద్యాన శాఖకు రూ. 1,123.86 కోట్లు ప్రతిపాదించగా, రాయలసీమను గ్లోబల్ హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు లక్ష కోట్ల రూపాయల ప్రాజెక్టును సిద్ధం చేసినట్లు తెలిపారు. పశు సంవర్ధక శాఖకు రూ. 1121.26 కోట్లు, మత్స్య శాఖకు రూ. 523.52 కోట్లు కేటాయించారు. ఆక్వా రైతులకు రూ. 1,145 కోట్ల విద్యుత్ సబ్సిడీ అందించనున్నారు. పశువుల గుర్తింపు కోసం 'గో-ఆధార్' పథకాన్ని ప్రవేశపెడుతున్నట్లు మంత్రి వెల్లడించారు. మార్కెటింగ్ శాఖ ద్వారా ధరల స్థిరీకరణ నిధికి రూ. 500 కోట్లు కేటాయించారు. ఎన్టీఆర్ జలసిరి కింద ఉచిత బోర్లు, మోటార్ల పంపిణీకి ప్రణాళికలు సిద్ధం చేశారు. ఈ బడ్జెట్ గ్రామీణ ఆర్థిక వ్యవస్థను బలోపేతం చేస్తుందని అచ్చెన్నాయుడు పేర్కొన్నారు.

## రూ.1,60,504 కోట్ల విలువైన పనులకు కేబినేట్ ఆమోదం

మొదటిపేజీ తరువాయి

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన శనివారం జరిగిన కేంద్ర సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. ఈ భేటీకి కేంద్ర మంత్రులు రాజ్‌నాథ్ సింగ్, అమిత్ షా, అశ్విని వైష్ణవ్ తదితరులు హాజరయ్యారు. ప్రధానంగా ప్రధానమంత్రి కార్యాలయం పేరును 'సేవతీర్థ్'గా మార్చాలని నిర్ణయం తీసుకున్నారు. అలాగే రూ.1,60,504 కోట్ల విలువైన పనులను చేపట్టాలని కేంద్ర సర్కార్ నిర్ణయించింది. అస్సాంలో అండర్ వాటర్ రివర్ టన్నెల్ నిర్మాణానికి క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రోహుపూర్-నుమాలిఘర్ మధ్య అండర్ వాటర్ రోడ్డు టన్నెల్ ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. 34 కిలోమీటర్ల మేర అండర్ వాటర్ టన్నెల్ నిర్మాణం చేపట్టాలని నిర్ణయం తీసుకుంది. ఈ టన్నెల్ నిర్మాణంతో 250 కిలోమీటర్ల దూరం తగ్గనుంది. ఈ టన్నెల్ నిర్మాణం ద్వారా 6 గంటల సమయం

పట్టే గమ్యస్థానాన్ని కేవలం 20 నిమిషాల్లోనే చేరుకునే అవకాశం ఉంది. బ్రహ్మపుత్ర నది కింద రైల్వేలైన్, నేషనల్ హైవే కోసం టన్నెల్‌ని నిర్మించనుంది. అలాగే కసారా-మన్మాడ్ మూడు, నాలుగో రైల్వేలైన్ ప్రాజెక్ట్‌కు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. ఢిల్లీ- అంబాల మధ్య మూడు, నాలుగో రైల్వే లైన్ ఏర్పాటుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది. బళ్లారి-హోస్పేట మధ్య రూ.2,372 కోట్లతో 3, 4 రైల్వేలైన్ల ఏర్పాటుకు క్యాబినెట్ ఆమోదించింది. గూడె బేల్లూరు నుంచి మహబూబ్‌నగర్ సెక్షన్ మధ్య రూ.3,175 కోట్ల ఖర్చుతో నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణానికి ఆమోదం తెలిపింది. మహబూబ్‌నగర్ , నారాయణపేట, రాయచూర్, దేవరకద్ర, హైదరాబాద్‌కు ఈ కనెక్టివిటీ ఉంది. హైదరాబాద్-పనాజీ కారిడార్‌లో భాగంగా కొత్త నాలుగు లైన్ల రోడ్డు నిర్మాణం చేపట్టనుంది. 80 కిలోమీటర్ల రోడ్డు నిర్మాణానికి రూ.3175 కోట్ల ఖర్చు చేయనుంది. దమాసియా- బిటాడ నర్సాపూర్ మలోత సెక్షన్ మధ్య నాలుగు లైన్ల నిర్మాణానికి రూ.4,584 కోట్లను ఖర్చు చేయనుంది. గోతి- ట్రిమ్బక్ - పాల్గర్ సెక్షన్ అబ్రిడేషన్ కోసం రూ.3320 కోట్లని కేంద్ర ప్రభుత్వం ఖర్చు చేయనుంది.

TGTEL/26/A0320
భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

## పూల్వామా అమరుల త్యాగాన్ని దేశం ఎప్పటికీ మరిచిపోదని విప్లవ జ్యోతి అల్లూరి ఫౌండేషన్ ఉపాధ్యక్షుడు జంగా తాతాజీ అన్నారు







,ఈరోజు సురారం కోలనీ నుంచి చింతల్ హెచ్ఎంటి మైదానంలో ఉన్న నిర్మన్మానసిక ఆశ్రమం వరకు బైక్ ర్యాలీ గావచ్చి పూల్వామా ఉగ్ర దాడిలో అమరులైన వీర జవాన్లకు జీడిమెట్ల ట్రాఫిక్ సబ్ ఇన్స్పెక్టర్ సందీప్ గారు, ప్రతినిధులతో కలిసి పుష్పాంజలి ఘటించి ,కోవ్వత్తులు వెలిగించారు ,ఈ సందర్భంగా తాతాజీ మాట్లాడుతూ ఫిబ్రవరి14అంటే ప్రేమికుల దినోత్సవం కాదని ,దేశ రక్షణ కోసం ముందున్న వీర జవాన్లు పై ముష్కరులు దాడి చేసి పోట్టన పెట్టుకున్నరని అన్నారు ,ఆ జవాన్లు త్యాగాలు చరిత్రలో ఎప్పటికీ చిరస్తాయిగా నిలుస్తాయన్నారు ,సందీప్ గారు ఆశ్రమం లో వికలాంగులకు బ్రెడ్ ,పండ్లు అందచేసారు ,ఈ కార్యక్రమంలో నాని ,రవి వర్మ ,చిన్నా ,నరసింహ ్రా నాగరాజు ,జ నాగరాజు ,రాజశేఖర్ ,నగేష్ ,సత్తిబాబు ,క్లాడ్9 నమ్రత టీం శిరిషా ,సంధ్య ,ప్రృదీ్వ ,గంగాధర్ , తదితరులు పాల్గొన్నారు

## పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టులకఅక్రెడిటేషన్స్ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి



**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్:**
జర్నలిస్టులకు పాత జీ.ఓ ప్రకారమే అక్రెడిటేషన్ కార్డులు జారీ చేస్తామని సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి స్పష్టం చేశారు. గురువారం సచివాలయంలో మంత్రి పొంగులేటిని టీయూడబ్ల్యూజే నేతలు, డీజేఎఫ్ టీ నాయకులు, కేబుల్ చానెల్స్ జర్నలిస్టుల జేఏసీ నాయకులు కలిశారు. ఈ సందర్భంగా జీ.ఓ 252, జీ.ఓ 103లో కేబుల్ ఛానల్స్ కు అక్రెడిటేషన్స్ జారీ విషయంలో అన్యాయం జరిగిన విషయాన్ని మంత్రికి వివరించారు. దీంతో వెంటనే స్పందించిన మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి పాత జీ.ఓ ప్రకారమే జర్నలిస్టుకు అక్రెడిటేషన్స్ ఇస్తామని స్పష్టం చేశారు. ఎవరూ ఆందోళన చెందివద్దని మంత్రి భరోసా ఇచ్చారు. మంత్రిని కలిసిన వారిలో టీయూడబ్ల్యూజే ప్రధాన కార్యదర్శి ఆస్కాని మారుతీ సాగర్, తెంజు ప్రధాన కార్యదర్శి ఎ.రమణ కుమార్, సిటీ కేబుల్ ఎం.డి శివరామ కృష్ణ, ఎం.ఎస్ ఓ సంఘం నాయకులు వంగా శ్రీనివాస్ రెడ్డి, డీజేఎఫ్ టీ అధ్యక్షుడు బాదిని ఉపేందర్, నాయకులు రాజారాం, రమేష్ కనపర్తి, సత్య ప్రసాద్, కేబుల్ చానెల్స్ జేఏసీ నాయకులు కడకంచి వెంకటేష్, హెచ్ వి.చలపతి, దేవేందర్ తదితరులు ఉన్నారు.

## విద్యార్థుల ఫీజ్ రియాంబర్స్ మెంట్ వెంటనే విడుదల చేయాలి

**భారతీయ వెలుగు ఫిబ్రవరి 14**
బిసి విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు వడ్ల కృష్ణ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం నుండి ఫీజు రియాంబర్స్ మెంట్ రాకపోవడం లో విద్యార్థులు విద్యకు దూరం అవుతున్నారని కృష్ణ ప్రభుత్వాన్ని కోరారు. ప్రభుత్వం వెంటనే ఫీజ్ రియాంబర్స్ నిధులు విడుదల చేయాలని డిమాండ్ చేశారు.



## అన్ని వర్గాలను వంచించే బడ్జెట్: సబ్బెళ్ళ కృష్ణారెడ్డి

**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ప్రజా వంచన బడ్జెట్ అని సమాజంలో అన్ని వర్గాలను టోకుగా మోసం చేయడం జరిగిందని,ఏ వర్గ ప్రజలను బడ్జెట్ సంతృప్తి పరిచే విధంగా లేదని వైయస్సార్సీపి జిల్లా అధికార ప్రతినిధి సబ్బెళ్ళ కృష్ణారెడ్డి విమర్శించారు. శనివారం కృష్ణారెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక సదుపాయాలు కల్పనకు గత వైసిపి ప్రభుత్వం లో భారీగా నిధులు మంజూరు చేస్తే నాడు నేడు పథకంలో భాగంగా పాఠశాలలు, ప్రభుత్వ ఆసుపత్రులు ఎంతో అభివృద్ధి చెందాయని తెలిపారు. నేటి బడ్జెట్లో కేవలం ప్రభుత్వ పాఠశాలలకు విద్యాభివృద్ధికి రూ.1500 కోట్లు మాత్రమే కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. గత ఎన్నికల్లో ఓటమి నాయకులు అధికారంలోకి వస్తే సూపర్ సిక్స్ పథకాలతో ప్రజలకు స్వర్గం చూపెడతామని హామీ ఇచ్చి మూడు బడ్జెట్లో ప్రవేశపెట్టిన సూపర్ సిక్స్ లో కొన్ని పథకాలకు ఇంకా నిధులే కేటాయించకపోవడం పట్ల కృష్ణారెడ్డి అక్షేపణ వ్యక్తం చేశారు. ప్రజా సంక్షేమం పట్ల ప్రభుత్వానికి చిత్తశుద్ధి లేదని తేటతెల్లమవుతుందని అన్నారు. ఫీజు రియంబర్స్మెంట్, అన్నదాత పథకానికి పూర్తిస్థాయిలో నిధులు కేటాయించలేదని ఆరోపణలు చేశారు. ప్రతి అంశంలోనూ ఎన్నికల వాగ్దానాలకు మంగళం పాడి ప్రజలను వంచించే విధంగా బడ్జెట్ ప్రవేశపెట్టారని కృష్ణారెడ్డి విమర్శించారు.



## దేశం కోసం పోరాడిన వారికి విజయం అంకితం

ప్రజాస్వామ్యం కోసం పోరాడిన వారికోసం ఈ విజయాన్ని అంకితమిస్తున్నట్లు కాబోయే ప్రధాని బంగ్లాదేశ్ నేషనలిస్ట్ పార్టీ ఛైర్మన్ తారిఖ్ రెహమాన్ అన్నారు. . సార్వత్రిక ఎన్నికల్లో విజయం తర్వాత తొలి ప్రసంగం చేశారు. దేశ ప్రయోజనాలకే తొలి ప్రాధాన్యం అని వెల్లడించారు. ఈ విజయం బంగ్లాదేశ్‌కు చెందుతుంది. ఇప్పుడు మనమంతా స్వేచ్ఛను పొందాం. హక్కులకు అసలైన అర్థాన్ని తిరిగి సంపాదించుకున్నాం. బంగ్లాదేశ్, ప్రజల ప్రయోజనాలే దేశ విదేశాంగ విధానాన్ని నిర్ణయిస్తాయని వెల్లడించారు. భారత్, చైనా వంటి ప్రాంతీయశక్తులతో సంబంధాల్లో సమతుల్యత పాటిస్తామని గతంలో తారిఖ్ వెల్లడించారు. ఇటీవల కాలంలో భారత్, బంగ్లాదేశ్ మధ్య సంబంధాలు దెబ్బతిన్నాయి. అయితే జమాత్-ఏ-ఇస్లామీ పార్టీని తారిఖ్ దూరం పెట్టడంతో.. మనదేశంతో రెహమాన్ సానుకూలంగా వ్యవహరించే అవకాశం ఉందనే అభిప్రాయం ఉంది.

## తెలంగాణ పురపాలక ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ ఘన విజయం

» తమ సంక్షేమ పాలనకు లభించిన తీర్పు ఇదని రాహుల్ గాంధీ వ్యాఖ్య
» 116 మున్సిపాలిటీల్లో 64 కైవసం చేసుకున్న కాంగ్రెస్
» గత ఎన్నికలతో పోలిస్తే భారీగా నష్టపోయిన బీఆర్ఎస్
» కొన్ని కార్పొరేషన్లలో బీజేపీ అతిపెద్ద పార్టీగా ఆవిర్భావం

**భారతీయ వెలుగు ప్రతినిధి న్యూఢిల్లీ**
తెలంగాణలో జరిగిన పురపాలక, నగరపాలక సంస్థల ఎన్నికల్లో అధికార కాంగ్రెస్ పార్టీ సత్తా చాటింది. ఈ ఫలితాలు తమ సంక్షేమ పాలనకు, ప్రజల తెలంగాణ నమూనాకు ప్రజలు ఇచ్చిన ఆమోదమని కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. శనివారం ఆయన 'ఎక్స్' వేదికగా స్పందిస్తూ.. ఈ విజయం కాంగ్రెస్ కార్యకర్తలు, తెలంగాణ ప్రజలదని పేర్కొన్నారు. ప్రతి కుటుంబానికీ అభివృద్ధి ఫలాలు అందించాలనే తమ 'ప్రజల తెలంగాణ' లక్ష్యం స్థిరంగా ఉంటుందని హామీ ఇచ్చారు.



రాష్ట్రంలోని 116 మున్సిపాలిటీలకు గాను కాంగ్రెస్ పార్టీ 64 చోట్ల జయకేతనం ఎగురవేసింది. అలాగే 7 కార్పొరేషన్లలో మూడింటిని కైవసం చేసుకుంది. మంచాల, రామగుండం, నల్గొండ కార్పొరేషన్లు హస్తం ఖాతాలో చేరాయి. ప్రధాన ప్రతిపక్షమైన బీఆర్ఎస్ కేవలం 13 మున్సిపాలిటీలు, 3 కార్పొరేషన్లతో సరిపెట్టుకుంది. మరో 38 మున్సిపాలిటీల్లో ఏ పార్టీకీ స్పష్టమైన ఆధిక్యం లభించలేదు. దీంతో ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల కోసం స్వతంత్రులు, చిన్న పార్టీల మద్దతు కూడగట్టేందుకు కాంగ్రెస్, బీఆర్ఎస్ తీవ్రంగా ప్రయత్నిస్తున్నాయి.
2020లో జరిగిన మున్సిపల్ ఎన్నికల్లో అప్పటి టీఆర్ఎస్ (ప్రస్తుత బీఆర్ఎస్) 100కు పైగా స్థానిక సంస్థలను గెలుచుకోగా, ఈసారి ఆ పార్టీ పనితీరు గణనీయంగా తగ్గింది. ఇక బీజేపీ సొంతంగా ఒక్క మున్సిపాలిటీని గెలవనప్పటికీ, తమ ఎంపీ స్థానాలైన కరీంనగర్, నిజామాబాద్ కార్పొరేషన్లలో అతిపెద్ద పార్టీగా అవతరించింది.
మొత్తం 2,582 మున్సిపల్ వార్డులకు గాను కాంగ్రెస్ 1,347, బీఆర్ఎస్ 717, బీజేపీ 261 వార్డులను గెలుచుకున్నాయి. 3బుధవారం జరిగిన ఈ ఎన్నికల్లో 73 శాతానికి పైగా పోలింగ్ నమోదు కాగా, శుక్రవారం ఓట్ల లెక్కింపు ప్రక్రియను పూర్తిచేశారు.

## ఇతోధిక సహాయంగా సిఎం సహాయ నిధి: ఎమ్మెల్యే నల్లమిల్లి

**భారతీయ వెలుగు, తూ గో జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/రామవరం):**
వైద్యం చేయించుకొని ఆర్థికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న అనేకమందికి ఇతోధికంగా సహాయం చేయాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి సహాయ నిధి నుండి ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం అనపర్తి మండలం రామవరం లో నియోజకవర్గానికి చెందిన 34 మందికి వైద్య సహాయ నిమిత్తం సీఎం రిలీఫ్ ఫండ్ నుండి రూ.41.84 లక్షల చెక్ ఎమ్మెల్యే నల్లమిల్లి అందజేశారు.అనంతరం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ



వారం రోజుల క్రితమే 75 మంది లబ్ధిదారులకు రూ.57 లక్షలు వెరశి కోటి రూపాయలు సీఎం సహాయ నిధి నుండి అందించడం జరిగిందని చెప్పారు.2019-24 మధ్య సిఎం సహాయ నిధి తీసుకున్నవారు ఒక్కరూ లేరని కనీసం ఆ పార్టీ కార్యకర్తలకు కూడా వైద్యం చేయించుకుంటే సహకారం అందని పరిస్థితి చూశామని ఎమ్మెల్యే నల్లమిల్లి చెప్పారు. వైద్య సహాయంగా ఆర్థిక సహకారం అందించిన సిఎం చంద్రబాబు కు ఎమ్మెల్సీ నల్లమిల్లి రామకృష్ణారెడ్డి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మండల టిడిపి అధ్యక్షులు, సొసైటీ చైర్మన్ కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను),మల్లిడి ఆదినారాయణరెడ్డి, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి,నియోజకవర్గ జనసేన పార్టీ సమన్వయకర్త రావాడ నాగు,పడాల శ్రీనివాసరెడ్డి,కర్రి వెంకట రామారెడ్డి,సత్తి దేవదాన రెడ్డి, కర్రి చిన్నారెడ్డి తదితరులు ఉన్నారు.

## నైపుణ్యాన్ని పెంచుకుంటేనే భవిష్యత్తు

### - ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి

**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 14:**
అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి సూచించారు. అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు అధ్యక్షతన శనివారం కాచిగూడ లోని మ్యాడం అంజయ్య హాల్ లో 'హెచ్ఎర్ కాంక్లేవ్ -2026' పేరుతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మనచుట్టూ ఉన్నవారితో కాకుండా ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని సంపాదించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, 2047 సంవత్సరం వరకు 30 ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధించాలని




ప్రధాని మోదీ చెప్పారని, ఆ దిశగా నేటి యువత కృషి చేయాలని సూచించారు. ప్రపంచానికి మానవ వనరులు అందించే దిశగా భారత దేశం అభివృద్ధిని సాధించాలన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను అధిగమించి ముందుకు వెళ్ళాలని అన్నారు. ఎఐ టెక్నాలజీకి చాలా ప్రాధాన్యత ఉందని, మనల్ని టెక్నాలజీ కంట్రోల్ చేయకుండా మనమే టెక్నాలజీని కంట్రోల్ చేసే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రతిభావంతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అవంతి కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ యం.ప్రియాంక,



టెక్ మహేంద్ర ఇండియా గ్రోత్ హెడ్ చల్లా వివేకానంద, ఇన్ఫోసిస్ టెక్నికల్ స్పీకర్ డాక్టర్ సర్వేపల్లి కళ్యాణ్, హెచ్డిఎఫ్సి రీజినల్ మేనేజర్ రామ్కిషోర్, విప్రో టాలెంట్ అక్వజేషన్ అసోసియేట్ డైరెక్టర్ సేపురి నరేష్. అంతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అప్పారావు, హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద, వైస్ ప్రెసిడెంట్ ఎంవిఎస్ఎస్ సందేష్, డాక్టర్ రాకేష్, హెచ్ఎర్ ఆలీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

## ఏపీ లిక్కర్ స్కామ్ లో మరో కేసు నమోదు చేసిన సీఐడీ

- డిపోల నుంచి మద్యం దుకాణాలకు సరఫరా చేసే టెండర్లలో అక్రమాలు
- 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలు జరిగినట్టు సమాచారం
- విచారణ బాధ్యతలు సిట్ చీఫ్ రాజశేఖర్ బాబుకు అప్పగింత

**భారతీయ వెలుగు ప్రతినిధి విజయవాడ**
లిక్కర్ స్కాం లో రోజురోజుకు మలుపు తిరుగుతుంది ఏ రోజు ఏం జరుగుతుందో ఎవరిపై ప్రభావం పడుతుందో అన్న భయంతో నేతలు వణుకులు వస్తున్నాయి .
ఏపీ రాజకీయాలను కుదిపేస్తున్న లిక్కర్ స్కామ్ కేసులో మరో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఈ కేసులో సీఐడీ అధికారులు మరో కేసు నమోదు చేశారు. గత




ప్రభుత్వ హయాంలో ఏపీఎస్బీసీఐ డిపోల నుంచి ప్రభుత్వ మద్యం దుకాణాలకు సరఫరా చేసే రవాణా టెండర్లలో అక్రమాలకు పాల్పడ్డారనే ఆరోపణలపై తాజా కేసు నమోదయింది. ప్రభుత్వ ఖజానాకు నష్టం వాటిల్లేలా వ్యవహరించారని కేసు నమోదు చేశారు. రవాణా టెండర్లలో రూ. 200 కోట్ల నుంచి రూ. 400 కోట్ల వరకు అక్రమాలను పాల్పడినట్టు సమాచారం. ఈ కేసు విచారణ బాధ్యతలను సిట్ చీఫ్ ఎస్పీ రాజశేఖర్ బాబుకు అప్పగించారు.
మరోవైపు, లిక్కర్ స్కామ్ లో ప్రధాన సూత్రధారిగా భావిస్తున్న రాజ్ కేసిరెడ్డి బెయిల్ పిటిషన్ ను ఇటీవల సుప్రీంకోర్టు తిరస్కరించిన సంగతి తెలిసిందే. ఈ కుంభకోణంలో రాజకీయ నాయకులు, అధికారుల ప్రమేయంపై కూడా సుప్రీంకోర్టు తీవ్ర వ్యాఖ్యలు చేసింది. ఈ స్కామ్ లో రూ. 3,500 కోట్లకు పైగా అక్రమ లావాదేవీలు జరిగినట్టు సిట్ అధికారులు అంచనా వేశారు. ఈ కేసును ఈడీ కూడా దర్యాప్తు చేస్తోంది. పలువురు వ్యక్తులకు ఇప్పటికే నోటీసులు జారీ అయ్యాయి. ఈ కేసులో ఇప్పటి వరకు 12 మందిని అరెస్ట్ చేశారు. మరో 9 మంది విదేశాల్లో తలదాచుకున్నట్టు సిట్ అధికారులు తెలిపారు.

## జాతిపితగా కేసీఆర్‌కు క్రెడిట్ ఇవ్వని కవిత !

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**
తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత కేసీఆర్ కు జాతిపిత క్రెడిట్ ఇచ్చేందుకు సిద్ధంగా లేరు. అసలు మలి దశ తెలంగాణ ఉద్యమం క్రెడిట్ కూడా కేసీఆర్ కు ఇవ్వడం లేదు. తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో ఉద్యమకారుల ఆత్మగౌరవ సభను హైదరాబాద్‌లో కవిత నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె కేసీఆర్ ఉద్యమ క్రెడిట్ ఇవ్వనట్లుగా మాట్లాడారు.
మలిదశ తెలంగాణ ఉద్యమం కేసీఆర్‌తో మొదలుకాలేదని....
1995లోనే వరంగల్ డిక్లరేషన్‌తో ఉద్యమం మొదలైందని గుర్తు చేశారు. మారోజు వీరన్న, గద్దర్ లాంటి ఎంతోమంది విప్లవకారులు, ప్రజాసంఘాల నాయకులు మలిదశ తెలంగాణ ఉద్యమంలో కీలకంగా వ్యవహరించారుని అన్నారు. ఉద్యమం అనే అగ్గి పుట్టినంక కేసీఆర్ పార్టీ పెట్టారన్నారు. తెలంగాణ



వచ్చిన తర్వాత ఉద్యమకారులకు ప్రభుత్వ పరంగా అండగా నిలవాలని తాను గతంలో ప్రయత్నించిన విషయాన్ని కవిత ఈ సందర్భంగా ప్రస్తావించారు. ఉద్యమకారులకు సాయం చేయాలని అడిగితే.. అసలు ఎవరు ఉద్యమకారులు ఆఫీసర్లు అడిగేవారన్నారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు ఉద్యమకారులు అంటే ఎవరో అని మనకు మనమే చెప్పుకునే దుస్థితి ఉండేదన్నారు.
ఉద్యమకారులను పట్టించుకోకపోవడం వల్లనే ఆ పెద్ద మనిషి అధికారం కోల్పోయారని కేసీఆర్ ను ఉద్దేశించి పరోక్షంగా వ్యాఖ్యానించారు. సభా వేదికపై ఆమె మాట్లాడిన మాటలు ఒక్కసారిగా అందరినీ ఆశ్చర్యానికి గురిచేశాయి. తెలంగాణ ఉద్యమంలో ప్రాణాలకు తెగించి పోరాడిన వారికే నేడు గుర్తింపు కరువైందనే ఆవేదన సభలో వ్యక్తమైంది. తెలంగాణ ఉద్యమాన్ని సృష్టించి..నడిపి.. తెలంగాణను సాధించిన జాతిపిత కేసీఆర్ అని బీఆర్ఎస్ ప్రచారం చేస్తూంటే..ఉద్యమంలో జాగృతి పేరుతో కీలక పాత్ర పోషించిన కవిత ఆ క్రెడిట్ ఇచ్చేందుకు సిద్ధంగా లేకపోవడం మరోసారి హాట్ టాపిక్ అవుతోంది.

## పాతబస్తీలో రాత్రివేళ పోలీసుల సోదాలు

భాగ్యనగరంలో శాంతిభద్రతలను కాపాడటమే లక్ష్యంగా చార్మినార్ జోన్ పోలీసులు శనివారం రాత్రి భారీ 'కార్డన్ అండ్ సెర్చ్' ఆపరేషన్ నిర్వహించారు. డీసీపీ కిరణ్ ఖరే స్వయంగా పర్యవేక్షించిన ఈ సోదాల్లో రౌడీ షీటర్ల ఇళ్లను జల్లెడ పట్టారు. ఈ ఆకస్మిక తనిఖీల్లో సుమారు 300 మందికి పైగా పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. ప్రతి పోలీస్ స్టేషన్ నుంచి ఇద్దరు ఇన్‌స్పెక్టర్లు, ఏసీపీ పర్యవేక్షణలో రెండు ప్రత్యేక బృందాలను ఏర్పాటు చేసి ఏకకాలంలో దాడులు నిర్వహించారు. చార్మినార్ జోన్ వ్యాప్తంగా ఉన్న దాదాపు 90 మందికి పైగా రౌడీ షీటర్ల ఇళ్లలో తనిఖీలు చేపట్టారు. ముఖ్యంగా రెయిన్ బజార్ పోలీస్ స్టేషన్ పరిధిలో విస్తృత సోదాలు జరిగాయి. ఈ సోదాల్లో మారణాయుధాలు, గంజాయి, ఇతర నిషిద్ధ పదార్థాల కోసం పోలీసులు ప్రతి మూలనూ గాలించారు. నేర ప్రవృత్తి కలిగిన వారు తమ పద్ధతి మార్చుకోకపోతే కఠిన చర్యలు తప్పవని డీసీపీ కిరణ్ ఖరే హెచ్చరించారు. నిబంధనలు ఉల్లంఘించే రౌడీ షీటర్లకు రూ. 50,000 నుండి రూ. 1,00,000 వరకు జరిమానాతో పాటు కఠిన కారాగార శిక్ష పడేలా చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. ఇది కేవలం ఒక రోజుతో ముగిసే ప్రక్రియ కాదని, రాబోయే రోజుల్లో మరింత తీవ్రంగా సోదాలు ఉంటాయని హెచ్చరించారు.

# అమరావతి అమరేశ్వరస్వామి దేవాలయం చరిత్ర

అమరావతి గుంటూరుకి 32 కి.మీ. ల దూరంలో పవిత్ర కృష్ణవేణి నది ప్రక్కన వున్నది. గుంటూరు బస్ స్టాండునుంచి అమరావతి గుడి వరకు బస్సులు చాలానే వున్నాయి. ఇవేకాక ప్రైవేటు జీపులు, టాక్సీలు కూడా దొరుకుతాయి. అమరావతిలో వసతి, భోజన సౌకర్యాలకుఇబ్బంది లేదు. వాసవి ఆర్య వైశ్య నిత్యాన్నదాన సమాజంలో వైశ్యులకు ఉచిత భోజన ఏర్పాటు వున్నది. షిరిడి సాయి -- పర్తి సాయి కపోతేశ్వర ధ్యాన మందిరం వారు కులాలకతీతంగా ఎవరు ముందువస్తే వారి పేర్లు నమోదు చేసుకుని, టోకెన్లిచ్చి, రోజూ 12 గం. లకు కొంతమందికి ఉచితంగా భోజనం పెడతారు.





ఇంక అమరావతిచరిత్ర గురించి తెలుసుకుందామా? నేడు అమరావతి, ధరణికోట అనే పేర్లతో పిలవబడుతున్న ప్రాంతాలే ఆ నాటి ధాన్యకటకము. ఈ ప్రాంతము నదీతీరమగుటచేత సారవంతమైన భూమి వున్నందున ఇక్కడ ప్రజలు ఎక్కువగా నివసించేవాళ్ళు. మొదట ఇక్కడ నాగులు అనే అతి ప్రాచీన జాతివాళ్ళు నివసించేవారు. తర్వాత యక్షులు. వీరి కాలంలోనే ఇక్కడ శైవ మతాభివృద్ధి చెందింది. అంతేకాదు, బౌద్ధ, జైన మతాలు కూడా ఇక్కడ ప్రాచుర్యాన్ని పొందాయి. అశోక చక్రవర్తి బౌద్ధమత ప్రచారానికి మహాదేవస్థవీరుడు అనే ఆయనను ఈ ప్రాంతానికి పంపించాడు. అతడు ధాన్యకటకమును కేంద్రముగా చేసుకుని తన ప్రచారాన్ని సాగించాడు. శాతవాహనుల కాలంలో ఇప్పుడున్న స్తూప ప్రాంతములో అతి పెద్ద స్తూపము రమ్యమైన శిల్పాలతో అలరారింది. దీని నిర్మాణం నాగరాజులనుండి నాగార్జుని కాలం వరకు మొత్తం నాలుగు దశలలో పూర్తయింది.

అమరావతి విద్యా విషయంలో కూడా చాలా ప్రసిద్ధికెక్కింది. ఆచార్య నాగార్జునుడు స్థాపించిన విశ్వ విద్యాలయంలో చైనా, జపాను, టిబెట్టు, సింహళ దేశాలనుంచి వచ్చిన విద్యార్థులు విద్యని అభ్యసించేవాళ్ళు. ఇలాంటి విద్యాపీఠాలు ఇంగా వున్నందువల్ల విద్యనభ్యసించేవారి సంఖ్య వేలలో వుండేది. వాటి నిర్వహణ, విద్యార్థుల వసతి, భోజనాలన్నీ రాజులే ఏర్పాటు చేయించారు. తర్వాత ధాన్యకటకం నుంచి శ్రీ కొండకి విద్యాపీఠాన్ని మార్చి ఆ కొండకు నాగార్జున కొండ అని, ఆవిద్యా పీఠానికి నాగార్జున విద్యాపీఠమని పేరు పెట్టారు. శ్రీకృష్ణదేవరాయలు కూడా అమరావతిని సందర్శించి అనేక కానుకలు ఇచ్చారు.

తర్వాత కాలంలో ఇక్ష్వాకులు తెలుగు నేలను పరిపాలించారు. కానీ వారు శ్రీ కొండను (నేటి నాగార్జున కొండ) రాజధానిగా చేసుకున్నారు. దానితో ధాన్యకటకము ప్రాబల్యము తగ్గింది. శంకరాచార్యుల వారి కార్య దీక్షతో వైదిక మతం మళ్ళీ బలపడింది. క్రీ.శ. 5 వ శతాబ్దములో చైనా యాత్రికుడు హుయాన్ చాంగ్ కూడా ధాన్యకటకము గురించి వ్రాశాడు. క్రీ.శ. 1526 లో హంద్రికల పెదప్పంగారు ఆలయాన్ని మూడోసారి పునరుద్ధరించారు. తురుష్కుల దాడులలో ధాన్యకటకము అతలాకుతలమయింది. స్తూపము నేలమట్టనయింది. కోటపాడుపడింది. అయినా అమరేశ్వరుడు మాత్రం ఆంధ్రరాజులకు ఆరాధ్యదైవంగానే వున్నాడు.

వేల సంవత్సరాల చరిత్ర కలిగిన ఈ ఆలయాన్ని అభివృద్ధి పరచినవారిలో శ్రీ వాసిరెడ్డి వేంకటాద్రి నాయుడు ముఖ్యుడు. ఈయన హయాంలో ఆలయ పునరుద్ధరణ చెయ్యుటమేగాక అక్కడ పని చేసేవారికి, వ్యాపారులకు ఇళ్ళు కూడా కట్టించారు. క్రీ.శ. 1816 లో ఈయన మరణించిన తర్వాత స్వామివారి ధూపదీప నైవేద్యాలకు ఇబ్బంది ఏర్పడింది. అప్పుడు అర్చకులు హైదరాబాదు నవాబైన నాజరుద్దౌలా గారికి చందూలాల్ అనే దివానుగారి ద్వారా పరిస్థితి వివరించారు. నవాబు స్వామిని చెప్పమనండి చూద్దాం అన్నారుట. నవాబుకు అమరేశ్వర స్వామి కలలో కనబడి తన భక్తుల కోరిక తీర్చమని చెప్పాడుట. నవాబు సంతోషంతో ఖమ్మంజిల్లా మధిర తాలూకాలోని దెందుకూరు గ్రామంలో షుమారు 450 ఎకరాల భూమే కాక సంవత్సరానికి 1000 హాలీ రూపాయలు నగదు ఇవ్వటానికి ఫర్మానా జారీ చేశారు.

ఇంక ఆలయం గురించి తెలుసుకుందామా? అమృతలింగంలో పెద్దముక్క ఇక్కడ పడింది. అంతేగాక అది పెరగసాగింది. అప్పుడు సూర్యుడు మారేడు దళాలతో శివుణ్ణి అర్చించాడుట. దానితో పెరగటం ఆగింది. అంతేగానీ శివుని శిరస్సు మీద మేకు కొట్టటం నిజం కాదంటారు. ఈ ఆలయానికి మూడు ప్రాకారాలున్నాయి. నాలుగు దిక్కులా నాలుగు ధ్వజ స్తంభాలు వున్నాయి. ఇక్కడ ప్రణవేశ్వర, అగస్త్యేశ్వర, కోసలేశ్వర మొదలగు శివ లింగాలేకాక ఇంకా అనేక దేవతా మూర్తులున్నాయి. రెండవ ప్రాకారంలో వున్న కాలభైరవుడు ఈ క్షేత్ర పాలకుడు. మూడవ ప్రాకారంలో నైరుతిలో శ్రీశైల మల్లికార్జునుడు, వాయువ్య దిశలో కాశీ విశ్వేశ్వరుడు, ఈశాన్యంలో చండీశ్వరుడు, ఆగ్నేయంలో శ్రీ కాళ హస్తీశ్వరుడు ప్రతిష్ఠింపబడ్డారు. భౌగోళికంగా ఆ పుణ్య క్షేత్రాలు అమరావతికి ఆ దిక్కుల్లోనే వుండటం గమనించదగ్గ విషయం. శివ కేశవులకు బేధము లేదని నిరూపిస్తూ వేణు గోపాల స్వామి ఆలయం కూడా ఈ ప్రాకారంలో వుంది.

ఆలయంలో మనకు కనిపించే అర్చా మూర్తి 10 అడుగుల పొడుగు, రెండు అడుగుల వెడల్పు కలిగి తెల్లటి మార్బుల్ రాయిలాగా వుంటుంది. మిగతా భాగము క్రింది భాగములో భూమిలో వున్నది. స్వామికి అభిషేకం చేయటానికి వీలుగా గర్భ గుడిలో ఒక ప్రక్కనుంచి మెట్లు వుంటాయి. వాటి మీద నుంచి వెళ్తే పైన బాల్కనీలాంటి ప్రదేశంలో నుంచుని స్వామికి అభిషేకం చేస్తారు. అందరికీ గర్భ గుడిలోకి ప్రవేశం లేదు

ఇక్కడ అమ్మవారు శ్రీ బాల చాముండేశ్వరీ దేవి. ఈ దేవేరి శక్తి పీఠాలలో ఒకటిగా పరిగణిపబడుతోంది. భక్తుల ఈతి బాధలనుండి విముక్తి కలిగించి మనశ్శాంతిని, సుఖసంతోషాలను ప్రసాదించే చల్లని తల్లి.

పూర్వం దేవతలు దానవుల మీద యుద్ధానికి వెళ్ళే ముందు ఈ క్షేత్రంలో కొన్ని సంవత్సరాలు వుండి, ఈ స్వామిని అర్చించి తగిన శక్తిని పొందారు. ఈ స్వామిని అర్చించినవారిలో శౌనకాది మహా మునులు కూడా వున్నారు. యుగాల పర్యంతం పంచాక్షరీ మంత్రోఛ్ఛారణతో పవిత్రమైన ఈ ప్రాంతాన్ని దర్శించినంత మాత్రానే మనలోనూ నూతన శక్తి ప్రవేశిస్తుంది.స్థానం: అమరావతి, ఆంధ్ర ప్రదేశ్, భారతదేశం ప్రధాన దేవత: అమరేశ్వర స్వామి ఇతర దేవతలు: వేణుగోపాల స్వామి, బాల చామొండేశ్వరి టైమింగ్స్:ఆలయ ఉదయం 5:30 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు, సాయంత్రం 4 గం.ల నుంచి రాత్రి 8 గం.ల వరకు దేశంలోని వివిద ప్రాంతాల నుండి ూాఝీఝఝఝ్ఢఙ దూరములు వివరాలు 1. హైదరాబాద్ నుండి 269.4 కి.మీ

2. విశాఖపట్నం నుండి 389.1 కి.మీ

3. చెన్నై నుండి 447.5 కి.మీ

4. బెంగళూరు నుండి 654.9 కి.మీ

# అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను ఆదరించి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

- మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు అభినందనలు
- ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 14:**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్ విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులతోపాటు అన్ని పార్టీల అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల



విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ పాలనలో భాగమవుతున్న ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు ఇది గొప్ప బాధ్యత అని గుర్తు చేసారు. నేత సుభాష్ చంద్ర బోస్ ఆశయాలకు అనుగుణంగా సామజిక బాధ్యతలో భాగంగా గెలిచిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు తమ తమ మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పరిశుభ్రమైన తాగునీటి, భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థ నిర్వహణ, కాలుష్య నియంత్రణ, వీధి దీపాలు, పేదలకు గృహాలు కేటాయింపు వంటి స్థానిక సమస్యల పరిష్కారంపై దృష్టి పెట్టి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తెలంగాణను నిర్మించడానికి కృషి చేయాలనీ కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలుపవలసిన బాధ్యత మనందరిపై ఉందని జావేద్ లతీఫ్ అన్నారు.

# వాట్సప్‌లోనూ వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు



ఎమ్మార్పీ (MRP) కంటే ఎక్కువ ధరకు వస్తువులు విక్రయిస్తున్నారా? నాసిరకం ఉత్పత్తులు అంటగట్టి సేవాలోపానికి పాల్పడ్డారా? అయితే ఇక నుంచి మీ ఇంటి నుంచే వినియోగదారుల కమిషన్‌కు ఫిర్యాదు చేయొచ్చు. కేంద్ర వినియోగదారుల మంత్రిత్వ శాఖ ఇందు కోసం 'వాట్సప్ చాట్‌బాట్' సేవలను తీసుకొచ్చింది.వాట్సప్ నంబర్ 88000 01915 లో మొదట హాయ్ అని టైప్ చేయాలి. అక్కడి సూచనల ఆధారంగా వివరాలు నమోదు చేస్తే జాతీయ వినియోగదారుల కమిషన్ హెల్ప్‌లైన్‌లో ఫిర్యాదు నమోదవుతుంది. అనంతరం కేసు పరిష్కారం కోసం ఈ వివరాలు ఆయా జిల్లా వినియోగదారుల కమిషన్‌కు పంపుతారు. కేసు పరిష్కారం అయ్యే వరకు అవసరమైన సలహాలు, సూచనలు ఇస్తారు. దీంతో పాటు 1800114000 లేదా 1915 నంబర్‌కు కాల్ చేసి సైతం (ఉదయం 8గంటల నుంచి రాత్రి 8గంటల వరకు) ఫిర్యాదు చేయొచ్చు.ప్రతి రోజూవేలఫిర్యాదులు నమోదవుతుండగాఅందులో పరిష్కారమైన కేసులకు సంబంధించినవివరాలను కేంద్ర వినియోగదారులమంత్రిత్వశాఖ https:/consumerhelpline.gov.in/ వెబ్‌సైట్‌లోఎన్‌సీహెచ్ సక్సెస్ స్టోరీస్' పేరుతో పొందుపరుస్తోంది.

# మేము అనుకున్నన్ని రాలేదు...

- కాంగ్రెస్ పరిస్థితి కూడా అదే: కేటీఆర్
- మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై కేటీఆర్ ఆసక్తికర వ్యాఖ్యలు
- 30కి పైగా మున్సిపాలిటీలు వస్తాయని అనుకున్నామన్న కేటీఆర్
- హంగ్ వచ్చిన ప్రాంతాల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని వ్యాఖ్య

**భారతీయ వెలుగు ప్రతినిధి హైదరాబాద్**

తెలంగాణ మున్సిపల్ ఎన్నికల ఫలితాలపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తనదైన శైలిలో ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. ఈ ఎన్నికల్లో బీఆర్ఎస్ 30కి పైగా



మున్సిపాలిటీలను కైవసం చేసుకుంటుందని తాము అంచనా వేశామని... కానీ తుది ఫలితాల్లో ఆ సంఖ్య కొంత మేర తగ్గిందని ఆయన తెలిపారు. ఇదే సమయంలో కాంగ్రెస్ పార్టీపై కూడా ఆయన ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. అధికార కాంగ్రెస్ పార్టీకి కూడా ఆశించిన స్థాయిలో ఫలితాలు రాలేదని అన్నారు.

హంగ్ ఫలితాలు వచ్చిన మున్సిపాలిటీల్లో పరిస్థితి తమకు అనుకూలంగా ఉందని కేటీఆర్ చెప్పారు. చైర్మన్ పీఠాలను దక్కించుకోవడంలో కీలకమైన ఎక్స్ అఫీషియో ఓట్ల విషయంలో ఇప్పటికే రాష్ట్ర ఎన్నికల సంఘం అధికారులతో చర్చించామని తెలిపారు. తమ పార్టీకి ప్రజాప్రతినిధులు ఉన్న ప్రతి చోటా కచ్చితంగా పట్టు సాధిస్తామని ధీమా వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీ గాలిలో మేడలు కట్టిందని, కానీ క్షేత్ర స్థాయిలో ప్రజలు వారికి ఆశించినన్ని మున్సిపాలిటీలను ఇవ్వలేదని కేటీఆర్ ఎద్దేవా చేశారు. ఇదే సమయంలో ఆయన బీజేపీపై సెటైర్లు వేశారు. నిజామాబాద్, కరీంనగర్ వంటి ఒకటి రెండు ప్రాంతాల్లో మినహా ఆ పార్టీ ప్రభావం ఎక్కడా కనిపించలేదని అన్నారు.

# న్యాయవాది దారుణ హత్య

**భారతీయ వెలుగు ప్రతినిధి రంగారెడ్డి**



రంగారెడ్డి జిల్లా అత్తాపూర్లో న్యాయవాది ఖదీరు దుండగులు హత్య చేశారు. ఆఫీసులో ఉన్న ఖదీర్పై దుండగులు కత్తులతో దాడి చేసి.. అతికిరాతకంగా పొడవటంతో ఘటనాస్థలంలోనే అతడు మృతి చెందాడు. సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని సీసీటీవీ ఫుటేజ్ ఆధారంగా దుండగుల కోసం గాలిస్తున్నారు.కుటుంబ విభేదాలతో ఖదీర్ బావమరుదులే ఈ హత్య చేసినట్లు పోలీసులు అనుమానిస్తున్నారు

# రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేర్చే రీతిలో బడ్జెట్: ఎమ్మెల్యే రామకృష్ణారెడ్డి



**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి అనపర్తి/ రామవరం):**

కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజల ఆశలు నెరవేర్చే రీతిలో ఒక రోడ్డు మ్యాప్ విధానం లో బడ్జెట్ రూపొందించడం జరిగిందని అనపర్తి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే నల్లమిల్లి మాట్లాడుతూ 2014-19 విభజిత ఆంధ్రప్రదేశ్లో వృద్ధిరేటు 13.5 శాతం ఉండగా 2019-24 లో మూడు శాతానికి పడిపోయిందని మళ్లీ కూటమి ప్రభుత్వం ఆర్థిక వ్యవస్థ గాడిలో పెడుతూ మూడో బడ్జెట్ పయ్యావుల కేశవ్ ప్రవేశపెట్టారని తెలిపారు. విశాఖకు బడ్జెట్లో 28 వేల కోట్ల రూపాయల కేటాయించి ప్రణాళికలు రూపొందించడం, రాయలసీమను హార్టీ కల్చరల్ హబ్ గా తయారు చేసేందుకు 8 లక్షల నుండి 14 లక్షల హెక్టార్లలో హార్టీ కల్చరల్ పెంచడం కోసం బడ్జెట్లో కేటాయింపు చేయడం జరిగిందని ఆయన చెప్పారు. విద్యుత్ రంగానికి రూ.13,934 కోట్ల కేటాయించడం జరిగిందని పేర్కొన్నారు. తీవ్రమైన ఆర్థిక సంక్షోభంలో కూడా వృద్ధిరేటు నమోదయ్యే విధంగా బడ్జెట్ రూపొందించిన ఆర్థిక మంత్రికి ఎమ్మెల్యే నల్లమిల్లి కృతజ్ఞతలు తెలిపారు.ఈ సమావేశంలో అనపర్తి మండల టిడిపి అధ్యక్షులు కొవ్వూరి శ్రీనివాసరెడ్డి (దత్తుడు శ్రీను), నియోజకవర్గ జనసేన సమన్వయకర్త రావాడ నాగు, ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి తదితరులు ఉన్నారు.

# రిజర్వేషన్లలో మోసం చేసినా...
## మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల ఘన విజయం

- బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక

**భారతీయ వెలుగు, హైదరాబాద్, ఫిబ్రవరి 14:**

జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు.

సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు.

తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు.

ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం" అని గుజ్జ సత్యం



హెచ్చరించారు.

"రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం" అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43 శాతం సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు" అని అన్నారు.

బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, "బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు.

"బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.

బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ "బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది" అని హెచ్చరించారు.

ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ "ఈరోజు వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు.

బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు.

ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు

ఆదివారం ఫిబ్రవరి 15, 2026

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

- ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి
- టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్
- 17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు



**భారతీయ వెలుగు,హైదరాబాద్, ఫిబ్రవరి 14:**
కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు,రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తోక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా...అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ
రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రెడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

## తమ సమస్యలు పరిష్కారం అయ్యేవరకు సమ్మె కొనసాగిస్తాం...

– గ్రేటర్ హైదరాబాద్ రిగ్ ఓనర్స్ అసోసియేషన్



**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
తాము ఎదుర్కొంటున్న పలు సమస్యలను పరిష్కరించే వరకు సమ్మె కొనసాగిస్తామని గ్రేటర్ హైదరాబాద్ రిగ్ ఓనర్స్ అసోసియేషన్ వారు పేర్కొన్నారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలోని రిగ్ ఓనర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఫిబ్రవరి 1వ తేదీ నుండి నిరవధికంగా సమ్మె జరుగుతుందని వారు స్పష్టం చేశారు. బోర్లు వేస్తున్న సమయంలో గిట్టుబాటు ధరలు లేకపోవడంతో ఎంతోమంది నష్టపోతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ప్రధానంగా స్పేర్ పార్ట్స్ రేట్లు గాని, పైపులు, బిట్స్, హామర్స్, డీజిల్, ఆయిల్, లేబర్ ధరలు పెరగడం వల్ల నిరవధిక సమ్మె జరుగుతున్నట్లు తెలియజేశారు. గ్రేటర్ హైదరాబాద్ పరిధిలో రిగ్స్ మొత్తము ఆరున్నర నాలుగున్నర రోబోలను మొత్తం నిలిపివేసినట్లు తెలియజేశారు. ఈ విషయాన్ని వినియోగదారులు, కంపెనీవారు గ్రహించి తమకు సహకారం అందించాలని మనవి చేస్తున్నట్లు వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ అధ్యక్షులు ముసుకు అంజిరెడ్డి, ప్రధాన కార్యదర్శి జి నర్సిరెడ్డి, కోశాధికారి మోహన్ రెడ్డి, అసోసియేట్ అధ్యక్షులు సుధాకర్ రెడ్డి,సభ్యులు డి నరసింహ ముదిరాజ్, విష్ణువర్ధన్ రెడ్డి, అనిల్ కుమార్, కమలాకర్ రెడ్డి, శ్రీనివాసరెడ్డి, నాగిరెడ్డి, రాము, శ్రీనివాసరావు, రవీందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, గోవర్ధన్ రెడ్డి, విజయ శేఖర్ రెడ్డి, సిద్ధిరామిరెడ్డి ,తదితరులు పాల్గొన్నారు,

## మున్సిపల్ ఎన్నికల కాంగ్రెస్ ప్రభంజనం రానున్న గ్రేటర్ ఎన్నికల్లో కొనసాగిస్తాం... మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ సాధించిన ప్రభంజనంను అంతే ప్రభంజనంతో త్వరలో జరగబోయే గ్రేటర్ హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో సాధిస్తామని కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి అన్నారు. శనివారం బాలానగర్ డివిజన్ లోని ఇందిరానగర్ లో బాలానగర్ డివిజన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు మధు గౌడ్ ఆధ్వర్యంలో డివిజన్లోని బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశం జరిగింది. గ్రేటర్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ ఘన విజయం సాధించేందుకు తీసుకోవాల్సిన చర్యలపట్ల బూత్ స్థాయి కార్యకర్తలతో విస్తృతంగా చర్చలు జరిపారు. ఈ సందర్భంగా పలువురు కార్యకర్తలు మాట్లాడుతూ ప్రతీ ఒక్క బూత్ స్థాయి కాంగ్రెస్ పార్టీ కార్యకర్త ఎన్నికల్లో విజయమే లక్ష్యంగా పనిచేసే విధంగా ఉండాలని పిలుపునిచ్చారు. బూత్ స్థాయి కార్యకర్త తనకు అప్పజెప్పిన పనులను తూచా తప్పకుండా పాటించాలని అన్నారు. ముందుగా కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలను, కాంగ్రెస్ పార్టీ అభిమానులను, సానుభూతి పరులను తక్షణమే గుర్తించి వివరాలను సేకరించుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా కూకట్పల్లి నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఎ బ్లాక్ ఉపాధ్యక్షుడు మాదిరెడ్డి యుగంధర్ రెడ్డి మాట్లాడుతూ యుద్ధం జరుగుతున్న సమయంలో సైన్యంలో సైనికులు ఏవిధంగా నైతే విరచిత పోరాటం చేస్తూ ముందుకు సాగుతారో అదే విధంగా కాంగ్రెస్ పార్టీ బూత్ స్థాయి కార్యకర్తలు కూడా అలాగే వీరోచితంగా కష్టపడాల్సిన అవసరం ఉందన్నారు. ఒక మాటలో చెప్పాలంటే సర్జికల్ స్ట్రైక్ ఏవిధంగా జరిగిందో అదేవిధంగా బూత్ స్థాయి కాంగ్రెస్ కార్యకర్తలు సర్జికల్ స్ట్రైక్ చెయ్యాలని పిలుపునిచ్చారు. కష్టపడితే విజయం తథ్యమని, ఇప్పటి నుండే కార్యాచరణను తీసుకోవాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేతలు బంధిగా నరసింహ,మైనారిటీ నాయకులు అడ్వకేట్ హుస్సేన్,ఆకుల నరేందర్ ముదిరాజ్, మట్టే ప్రసన్న కుమార్, ఓ బి సి నరేష్,మాదరీ శ్రీనివాస్, ముప్పురి బాలరాజు,సోనూ అర్షద్, గజానంద్ శేఖర్, జిల్లా శివ, ఇమ్రాన్,ముస్తఫా, సోహైల్, అక్రమ్, రుక్మొద్దీన్, జమ్మూ, శ్రీకాంత్, పీటర్,రాము, షేక్ సావుద్ తదితరులు పాల్గొన్నారు.

## "సస్పెన్షన్ ముతవల్లీలకేనా? అధికారులపై చర్యలు ఎక్కడ?"





**భారతీయ వెలుగు/ ఎస్.పి.ఎస్.ఆర్ నెల్లూరు జిల్లా ఎ.ఎస్ పేట**
నెల్లూరు జిల్లా A.S. పేటలోని రహ్మతాబాద్ దర్గా పరిపాలనకు సంబంధించి ఇటీవలి కాలంలో అనేక సందేహాలు, అనుమానాలు ప్రజల్లో వ్యక్తమవుతున్నాయి. పవిత్ర ప్రార్థనా స్థలంగా కొనసాగాల్సిన దర్గా పరిపాలనపై రోజురోజుకీ వివాదాలు పెరుగుతుండటం భక్తుల్లో ఆందోళన కలిగిస్తోంది. దర్గా పరిపాలన ప్రస్తుతం వక్ఫ్ బోర్డు నియమించిన ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ ఆధ్వర్యంలో కొనసాగుతున్నప్పటికీ, పరిపాలనలో పారదర్శకత లోపిస్తున్నదన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి.
భక్తులు మరియు స్థానికుల అభిప్రాయం ప్రకారం, దర్గా ప్రాంగణంలో వసూలు చేస్తున్న చెల్లింపులకు సరైన రసీదులు ఇవ్వకపోవడం, గదుల అద్దెల విషయంలో ఏకపక్ష నిర్ణయాలు తీసుకోవడం, ఆదాయ--వ్యయాలపై స్పష్టమైన లెక్కలు అందుబాటులో లేకపోవడం వంటి అంశాలు తీవ్రమైన సందేహాలకు దారి తీస్తున్నాయి. ఈ అంశాలపై కొంతమంది భక్తులు న్యాయస్థానాలను కూడా ఆశ్రయించాల్సిన పరిస్థితి రావడం సమస్య తీవ్రతను సూచిస్తోంది.
వక్ఫ్ ఆస్తుల నిర్వహణలో బాధ్యత వహించే అధికారులు చట్టబద్ధంగా, పారదర్శకంగా వ్యవహరించాల్సిన అవసరం ఉన్నప్పటికీ, పలుమార్లు వచ్చిన ఫిర్యాదులు మరియు ప్రతినిధ్యాలపై ఇప్పటివరకు స్పష్టమైన చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో అనుమానాలను మరింత పెంచుతోంది. ముఖ్యంగా ముతవల్లీలపై చిన్న ఆరోపణలు వచ్చినా వెంటనే సస్పెన్షన్ చర్యలు తీసుకునే విధానం అమలులో ఉన్నప్పటికీ, అధికారులపై వచ్చిన ఆరోపణల విషయంలో మాత్రం అదే వేగం కనిపించకపోవడం వక్ఫ్ బోర్డు పరిపాలనలో ద్వంద్వ వైఖరిని సూచిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
ఈ నేపథ్యంలో రహ్మతాబాద్ దర్గా జూగా కొనసాగుతున్న మొహమ్మద్ హుస్సేన్ విషయంలో 2022 సంవత్సరంలో ప్రభుత్వ స్థాయిలో ఒక అధికారిక మెమో జారీ అయినట్లు తెలిసింది. ఆ మెమోలో పేర్కొన్న అంశాల ప్రకారం సంబంధిత అధికారికి కొన్ని జిల్లాల్లో ముఖ్యమైన బాధ్యతలు అప్పగించరాదనే సూచనలు ఉన్నాయన్న సమాచారం ఉన్నప్పటికీ, ఆ మెమోలోని పూర్తి వివరాలు ఇప్పటికీ ప్రజలకు వెల్లడించబడలేదు. ముఖ్యంగా నెల్లూరు జిల్లాలోనే అదే అధికారి కొనసాగుతుండటం ఎందుకనే ప్రశ్నలు భక్తులు మరియు స్థానికుల్లో తీవ్రంగా వినిపిస్తున్నాయి. ప్రభుత్వ స్థాయిలో జారీ అయిన సూచనలున్నప్పటికీ వాటి అమలుపై ఎలాంటి స్పష్టత లేకపోవడం, సంబంధిత అంశాలపై ఇప్పటివరకు చర్యలు తీసుకోకపోవడం వక్ఫ్ బోర్డు పరిపాలనపై మరింత అనుమానాలకు దారి తీస్తోంది.
ఇదే సమయంలో దర్గా పరిపాలనకు సంబంధించిన అంశాలపై పలు ☐× దరఖాస్తులు కూడా సమర్పించబడినప్పటికీ, కోరిన సమాచారం పూర్తిగా అందకపోవడం వల్ల పారదర్శకతపై మరింత సందేహాలు వ్యక్తమవుతున్నాయి. ప్రజాస్వామ్య వ్యవస్థలో సమాచారం హక్కు ఒక ప్రాథమిక హక్కు కాగా, ఆ సమాచారం సమయానికి అందకపోవడం కూడా పరిపాలనలో లోపాలను సూచిస్తున్నదనే అభిప్రాయం వ్యక్తమవుతోంది.
పత్రికా కథనాలు, ప్రభుత్వ స్థాయి సూచనలు, ప్రజల ఫిర్యాదులు, ☐× దరఖాస్తులు అన్నీ ఉన్నప్పటికీ ఇప్పటివరకు స్పష్టమైన విచారణ లేదా నిర్ణయాత్మక చర్యలు కనిపించకపోవడం ప్రజల్లో ఆందోళన కలిగిస్తోంది. పవిత్ర దర్గా పరిపాలనపై ప్రజలకు నమ్మకం కలిగే విధంగా స్వతంత్ర, నిష్పక్షపాత విచారణ జరిపి వాస్తవాలను ప్రజల ముందుంచాల్సిన అవసరం అత్యవసరంగా ఉందని భక్తులు మరియు స్థానికులు కోరుతున్నారు. ఈ అంశాలపై పారదర్శక విచారణ జరగడం ద్వారా మాత్రమే ప్రజల్లో ఉన్న సందేహాలు తొలగి, వక్ఫ్ బోర్డు పరిపాలనపై నమ్మకం పునరుద్ధరించబడుతుంది.

## డాక్టర్ గణేష్ గౌటే కు ఘన సత్కారం



**అనంతపురం, ఫిబ్రవరి 14:**
శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కు అనంతపురం లో ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ ని మర్యాదపూర్వకంగా డాక్టర్ గణేష్ గౌటే కలిసి అభినందించారు. శివసేన పార్టీ బలోపేతం కోసం రాబోయే రోజుల్లో పార్టీ తీసుకోవలసిన విధి విధానాల కోసం కొన్ని సలహాలు సూచనలు చేయడం జరిగింది. డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఎక్స్ సెన్సార్ బోర్డ్ అడ్వైజర్ రాజకీయంగా చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. వారి సూచనలు పార్టీ కోసం కోరడం జరిగిందని గణేష్ తెలిపారు. కార్యక్రమంలో హబీబ్ పఠాన్, ఫారూఖ్ పఠాన్, శ్రీనివాసులు, పవన్, డాక్టర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

## కోట్లాది రూపాయల అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే శంకుస్థాపన





**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి/పెదపూడి):**
అభివృద్ధి,సంక్షేమాన్ని సమాంతరంగా తీసుకెళ్తూ ప్రజలకు సుపరిపాలన అందించే దిశగా కూటమి ప్రభుత్వం అడుగులు వేయడం జరుగుతుందని ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి తెలిపారు. శనివారం పెదపూడి మండలంలో అభివృద్ధి కార్యక్రమాలకు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. పెదపూడి మండలం రాజుపాలెంలో రూ.30 లక్షల వ్యయంతో నిర్మించే మెటల్ రోడ్డు, గొల్లల మామిడాడ లో కోటి 75 లక్షలతో నిర్మించే సిసి రోడ్లు, మెటల్ రోడ్లు, పెద్దాడలో 45 లక్షల వ్యయంతో నిర్మించే రెండు సిసి రోడ్లు, మెటల్ రోడ్లు కు ఎమ్మెల్యే నల్లమిల్లి శంకుస్థాపన చేశారు. మండల కేంద్రం పెద్దపూడిలో కోటి 35 లక్షల వ్యయంతో నిర్మించే నాలుగు సీసీ రోడ్లు, మెటల్ రోడ్లు, దోమాడలో 14 లక్షలతో నిర్మించి రెండు సీసీ రోడ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే నల్లమిల్లి రామకృష్ణారెడ్డి శంకుస్థాపన చేశారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ చైర్మన్ జుత్తుగ సూర్యకుమారి, జనసేన అనపర్తి నియోజకవర్గ సమన్వయకర్త రావాడ నాగు, ఇంకా పలువురు కూటమి నేతలు తదితరులు పాల్గొన్నారు.

## మహాశివరాత్రి శుభాకాంక్షలతో గ్రామాభివృద్ధికి ఐక్యత పిలుపు

– కాంగ్రెస్ పార్టీ మర్పల్లి సొసైటీ డైరెక్టర్ యాదగిరి



**భారతీయ వెలుగు/బంట్వారం ప్రతినిధి ఫిబ్రవరి14 :**
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని గ్రామ ప్రజలందరికీ కాంగ్రెస్ పార్టీ మర్పల్లి సొసైటీ డైరెక్టర్ యాదగిరి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం ఆరోగ్యంగా, ఆనందంగా, ఐశ్వర్యంగా ఉండాలని ఆకాంక్షించారు. గ్రామం అభివృద్ధి దిశగా ముందుకు సాగాలంటే అందరూ ఐక్యంగా కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహాశివరాత్రి పండుగ భక్తి, ఐక్యత, సేవా భావాల ప్రతీక అని పేర్కొన్న ఆయన, ఈ పవిత్ర దినం మనలో మంచి ఆలోచనలు, సద్గుణాలు పెంపొందించుకోవడానికి మార్గం చూపుతుందని అన్నారు. గ్రామ ప్రజల సమస్యల పరిష్కారానికి తాను ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటానని, ప్రజాసేవనే తన ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. గ్రామంలో ప్రతి ఒక్కరు బాగుండాలి... అందులో నేనుండాలి" అనే సంకల్పంతో ప్రజల నమ్మకాన్ని నిలబెట్టుకునేలా పని చేస్తానని యాదగిరి తెలిపారు. యువత మంచి మార్గంలో నడిచి గ్రామానికి ఆదర్శంగా నిలవాలని, పెద్దలను గౌరవిస్తూ సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొల్పాలని కోరారు. మహాశివరాత్రి సందర్భంగా ఆలయాలలో నిర్వహించే ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, పండుగను భక్తిశ్రద్ధలతో మరియు శాంతియుత వాతావరణంలో జరుపుకోవాలని ఆయన సూచించారు గ్రామ అభివృద్ధి,సామాజిక ఐక్యత, ప్రజా సంక్షేమం లక్ష్యంగా తన కృషి నిరంతరం కొనసాగుతుందని యాదగిరి ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

## సువార్త మహాసభలో మాజీ ఎమ్మెల్యే సత్తి




**భారతీయ వెలుగు,తూ.గో.జిల్లా ప్రతినిధి(సత్తి వెంకటరెడ్డి,అనపర్తి):**
పాస్టర్ జయబాబు ఆధ్వర్యంలో బిక్కవోలు మండలం కాపవరంలో ఘనంగా నిర్వహించిన బైబిలు మిషన్ 16 వ సువార్త మహాసభలో అనపర్తి మాజీ ఎమ్మెల్యే డాక్టర్ సత్తి సూర్యనారాయణ రెడ్డి పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ సత్యంశెట్టి వెంకటరమణ, పంచాయతీ పాలకవర్గ సభ్యులు గంగులూరి సూరిబాబు, ఎంపీటీసీ మారెళ్ళ భీష్ముడు, పార్టీ నియోజకవర్గ చేతి వృత్తుల విభాగం అధ్యక్షులు, మాజీ ఎంపీటీసీ నిడదవోలు శ్రీనివాస్, పి నాని, వెంకటరావు, కచ్చా ఆనంద్ తదితరులు ఉన్నారు.

## ఎమ్మెల్యే అరాచక పాలనకు మా అభ్యర్థుల విజయమే నిదర్శనం

రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ మక్కాన్ సింగ్ దౌర్జన్యాలు, కాంగ్రెస్ దుర్మార్గ పాలనకు వ్యతిరేకంగా ప్రజలు ఓటేశారని రామగుండం మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ అన్నారు. శనివారం స్థానిక టీబీజీకేఎస్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఓడిన తమ బీఆర్ఎస్ అభ్యర్థులు కూడా తక్కువ ఓట్ల తేడాతోనే ఓడిపోయారని తెలిపారు. రామగుండం రాజకీయాల్లో ఇలాంటి ఎన్నికలు ఎప్పుడూ చూడలేదని, అభ్యర్థులు, నాయకులు, కార్యకర్తలను బెదిరించడం,

# భక్తుల కోరిన కోర్కెలు తీర్చే మహిమాన్విత పెదకాకాని శ్రీ భ్రమరాంభ మల్లేశ్వరస్వామి

గుంటూరు జిల్లా పెదకాకాని లో వెలసిన అతి పురాతన,చారిత్రకశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారి ఆలయ విశేషాలు : గుంటూరు పట్టణానికి 7 కి మీ దూరం లో గల పెద్ద కాకాని గ్రామం లో వెలసి ఉన్న చారిత్రకశ్రీ భ్రమరాంబ సమేత మల్లికార్జునస్వామి వారి ఆలయం ఎంతో పురాతనమైనది పూర్వ కాలంలో శివదేవుడు కొంతమంది మునీశ్వరులు వెంటరాగా భూలోక విహారం చేస్తూ, మంగళాద్రి, గర్తపురి(గుంటూరు ) మధ్యలో నున్న ఒక సుందర మైన వనాన్ని చూసి ఆకర్షితుడై కొంత కాలం అక్కడే నిలిచిపోయాడట. మహర్షులు, సిద్ధులు స్వామిని సేవించుచుండగా, స్వామి కూడ వారి సేవలను స్వీకరిస్తూ, వారిని అనుగ్రహిస్తూ అక్కడే ఉండిపోయారు. అక్కడ బిల్వపత్రార్చ నలతో, నృత్యగీతాలతో శ్రీ స్వామిని సేవించుకుంటున్నారు.

కాని శ్రీశైలము నందు పరమేశ్వరి యైన భ్రమరాంబికాదేవి శంకరుని ఆగమనం ఆలస్యమగుటకు విచారించి, వారి కొఱకు చెలికత్తెలైన జయ విజయ లను పంపించింది. వారివురు కాకాని యందలి సుందరోద్యానమున భక్తుల మధ్య పరవశుడై యున్న భోళాశంకరుని దర్శించి, అమ్మ ఆనతి ని విన్నవించారు. భ్రమరాంబికాదేవి వృత్తాంతమును విన్నశంకరుడు ఆమె కు బాధ కల్గించినందులకు నొచ్చుకొని, శ్రీశైలాన్ని చేరాడు. కాని కాకాని క్షేత్రమునందలి ప్రీతితో శ్రీ స్వామి ఇచ్చట శ్రీ భ్రమరాంబా సమేతము గా స్వయంభువు గా వెలసి, భక్తులను కాపాడు చున్నాడు.

స్థలపురాణం.:---- శ్రీశైల స్థలపురాణానుబంధము నందు" అంగక్షేత్రసంక్షిప్త చరిత్ర " భాగములో శ్రీమల్లిఖార్జునదేవుని అంశావతారములు, మల్లిఖార్జునదేవుని శ్రీశైల సమాగమము అను పంచమ ప్రకరణము లో" కాకాని ప్రశస్తి" ని గూర్చి ప్రస్తావించబడినది.

సాహితీసమరాంగణ సార్వభౌముడైన శ్రీ శ్రీకృష్ణదేవరాయలు ఈ స్వామిని దర్శించుకుని, సేవించిన అనుగ్రహం తోనే సంతాన వంతుడయ్యాడని, అందువల్లనే తన కుమారునకు" సదాశివరాయలు "అని పేరుపెట్టుకున్నాడని, స్థలపురాణం లో వ్రాయబడి ఉంది.

శ్రీ కృష్ణదేవరాయలు::------- శ్రీకృష్ణదేవరాయలు జైత్రయాత్రా సందర్భంలో అనగా శా.శ.1440 ప్రాంతములో ఇంద్రకీలాద్రి, శ్రీకాకుళం, అమరారమం, మంగళాద్రి దైవాలను దర్శించుకొని గర్తపురి వైపు పయనించుచుండగా, ఆయన మంత్రి గా ఉన్న కాకాని వాస్తవ్యుడైన రెంటూరి చిట్టరుసు మంత్రి " కాకానిమల్లన్న" ను గురించి, ప్రస్తావించడం జరిగింది. కాకాని ప్రాశస్త్యాన్ని విన్న



శ్రీకృష్ణదేవరాయలు తన మంత్రి చిట్టరుసుకు కాకాని ఆలయ పునర్ని ర్మాణానికి అనుమతి ని నివ్వడం జరిగింది. అంతే కాకుండా శ్రీ రాయల వారు మనసులో," తనకు పుత్ర సంతానం కలిగితే నీపేరు పెట్టుకుంటానని" మొక్కుకున్నారట. అదే ప్రకారం మంత్రి చిట్టరుసు ఆలయ నిర్మాణాన్ని పూర్తి చేసి , శ్రీ స్వామి వారిని పున: ప్రతిష్ఠ చేశాడు. శ్రీస్వామి ఆశీస్సుల తో శ్రీకృష్ణదేవరాయలు కు కుమారుడు కలడు. ఆయనకు" సదాశివ రాయలు" అని పేరు పెట్టుకోవడం జరిగింది.

రెంటూరి చిట్టరుసు మంత్రి వేయించిన శాసనం

ఈ విషయమంతా శ్రీకృష్ణదేవరాయల వారి కుమార్తె మోహనాంగి చే రచించబడి, శ్రీ కృష్ణరాయల వారికే అంకితమివ్వబడిన "మారీచీపరిణయము "అనే కావ్యం లో చతుర్థాశ్వాస ప్రారంభం లోని వచనం లో ప్రస్తావించబడింది.

ఇచ్చట వెలసిన శ్రీ భ్రమరాంబా సమేత శ్రీమల్లేశ్వర స్వామి వారు శ్రీశైలక్షేత్రం లో వెలసిన అష్టాదశ శక్తులలో ఒకరైన శ్రీ భ్రమరాంబా దేవి, ద్వాదశ జ్యోతిర్లింగములలో ఒకరైన శ్రీ మల్లిఖార్జునస్వామి వారి ప్రధానాంశాలైనందున ఈ క్షేత్రదర్శనం చేసిన వారికి శ్రీ శైల క్షేత్రదర్శనం చేసిన పుణ్యం లభిస్తుందట.ఆలయ రాజ గోపురం ఆలయ ప్రాగణం లో గణ నాయకుడు శ్రీ భరద్వాజమహర్షి సర్వతీర్థ సందర్శన చేస్తూ ఈ కాకాని క్షేత్రానికి వచ్చారు. శ్రీ స్వామి ని అభిషేకిస్తున్న సమయం లో శివానుగ్రహం వలన యజ్ఞ సంకల్పం కలిగింది మహర్షికి. సమస్త సంభారాలను సమకూర్చి, ఎందరో మహర్షుల నాహ్వానించి, యజ్ఞాన్ని ప్రారంభించారు. దేవతలకు ఆహుతులను అందించే సమయం లో ఒక కాకి వచ్చి వాటిని తిన సాగింది.యజ్ఞం అపవిత్ర మౌతోందని దానిని వారించబోయాడు. కాని ఆ కాకి మనుష్య భాష లో" తాను కాకాసురుడనే రాక్షసుడినని, బ్రహ్మదేవుని వరం వలన తనకు హవిర్భాగాలను స్వీకరించే అర్హత దక్కిందని, నీ యజ్ఞం సఫలం కావాలంటే యజ్ఞజలం తో నన్ను అభిషేకించు. నా కున్నశాపము తీరుతుంది. నీ యజ్ఞము సుసంపన్నమౌతుందని" పలికింది.

ఆలయప్రాకారం లోపల ఉత్తరంగా దర్శనమిచ్చే శివపార్వతులు ఆ మాటలు విన్న భరద్వాజమహర్షి యజ్ఞాన్ని పూర్తి చేసి, అభిషేకజలాన్ని ఆ కాకి పై చల్లగానే ఆ కాకి తన నల్లని రూపాన్ని వదిలి శ్వేతవర్ణాన్ని పొంది, మహర్షిని స్తుతించి, శ్రీమల్లేశ్వరుని మల్లికా కుసుమాలతో పూజించి, మానస సరోవర తీరం లోని,మహా అశ్వత్థ వృక్షపు తొర్రలో గల తన నివాసానికి చేరుకుంది. ఆ పక్షిరాజు మానస సరోవరం నుండి ఆకాశమార్గం లో దక్షిణ భారతదేశ లోని చెంగల్పట్టు వద్ద గల పక్షితీర్థానికి వెళ్లి, సర్వేశ్వరుని దర్శించి, బలిని స్వీకరించి, తిరిగి వెళుతూ, శ్రీ కాకాని మల్లేశ్వరుని దర్శించుకొని వెళుతూ ఉంటుందని స్థలపురాణం లో వివరించారు .

స్వామి దర్శనం::----- గర్భ గుడి లో శ్రీ మల్లేశ్వర స్వామి పానమట్టంపై అతిచిన్న లింగరూపం లో ధవళ వర్ణ కాంతి తో ప్రకాశిస్తూ, మల్లికా కుసుమ సదృశమైన చిరునవ్వులతో భక్తులను ఆశీర్వదిస్తున్నట్టు దర్శనమిస్తాడు.

శ్రీ కాకాని మల్లేశ్వరుని దివ్యరూపం

శ్రీ స్వామికి ఎడమ వైపున ఉన్న ఉపాలయం లో జగన్మాత శ్రీభ్రమరాంబాదేవి దివ్యమంగళ విగ్రహం ప్రసన్నవదనం తో చిద్విలాసరూపిణియై అభయముద్రతో భక్తులను అనుగ్రహిస్తూ కొలువు తీరి ఉంటుంది.

శ్రీ భ్రమరాంబా దేవి దివ్యమంగళ విగ్రహం

అంత్రాలయం లో ఒక చిన్న నందీశ్వరుడు, ముఖమండపం లో పెద్ద నందీశ్వరుడు వేంచేసి ఉన్నారు. ఆలయప్రాగణం లో ఈశాన్యం లో కళ్యాణ మండపము, దానిముందుగా రావి వేపచెట్ల పూజావేదిక, వాని చుట్టు భక్తులచే ప్రతిష్ఠించబడిన నాగశిలలు దర్శనమిస్తాయి. వాని చేరువలోనే నవగ్రహమండపాన్ని మనం చూడవచ్చు.

ముఖమండపం లోని నందీశ్వరుడు

ఆలయానికి ఉత్తరం గా శివపార్వతులు, వెనుక వైపు శ్రీ సుబ్రమణ్యేశ్వరస్వామి, ఎడమ వైపు రాహుకేతు మండపానికి తూర్పు గా వినాయకుడు కొలువు తీరి ఉన్నారు.

యజ్ఞాల బావి.::------- ఈ ఆలయానికి తూర్పు గా ఉన్న యజ్ఞాల బావి భరద్వాజ మహర్షి చే నిర్మించబడినది గా చెప్పబడుతున్న ఒకబావి ఉంది. సమస్త తీర్థ జలాలను,యజ్ఞ జలాన్నిభరద్వాజ మహర్షి దీనిలో ఉంచారని చెపుతారు. అందువల్లనే పసిపాపలు, బాలింతలు, వ్యాధిగ్రస్తులు ఈ జలాల్ని సేవిస్తే ఆరోగ్యం చేకూరుతుందని భక్తుల విశ్వాసం. ఈ బావి లోని నీరు ఎల్లకాలాలలోను నిర్మలం గాను, సమృద్ధి గాను ఉంటాయి. అందుకే దీనిని యజ్ఞాల బావి అని పిలుస్తారు.

కాకాసురుని వధానంతరం శ్రీ రామచంద్రుడు ఈ మల్లేశ్వరుని దర్శించి, కోటిబిల్వార్చన చేసినట్లుగా



చెప్పబడుతోంది. మహర్షి అగస్త్యుడు శ్రీ స్వామిని పూజించి ,ధ్యానం లో ఉండగా శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి దర్శనమైందని, ఆనందం తో మహర్షి శ్రీ స్వామిని పరిపరి విధాల స్తుతించారని ప్రతీతి. అందు వల్లనే నేమో ఇక్కడ నాగప్రతిష్ఠ ఒక సంప్రదాయం గా వస్తోంది. భక్తులు తమ కోరికలు నెరవేరితే ఇక్కడ నాగప్రతిష్ఠ చేయించడం, తమ పిల్లలకు శ్రీ సుబ్రమణ్యేశ్వర స్వామి వద్ద చెవిపోగులు కుట్టించడం అలవాటు గా ఉంది.

ఆలయ ముఖమండప దృశ్యం అదేవిధంగా రెంటూరి చిట్టరుసు మంత్రి వేయించిన శాసనం కళ్యాణ మండపం ప్రక్కనే లభిస్తోంది. (ఆర్కి-251/1895. కాకాని శాసనము, vol.iv ) . క్రీ.శ 1911 లో జీర్ణావస్థ పొందిన ఈ ఆలయాన్ని కాకాని వాస్తవ్యులైన శ్రీ కొల్లిపర వెంకటరత్నం ఆలయ పునర్నిర్మాణ, లింగ పున ప్రతిష్ఠాకార్యక్రమాలను నిర్వహించినట్టు కళ్యాణమండప సమీపం లోని శాసనం వలన తెలుస్తోంది.

ప్రదక్షిణలు ::------- సంతానార్థులైన దంపతులు ఈ క్షేత్రం లో మండల దీక్ష తో రోజుకు 108 చొప్పున 40 రోజులు ప్రదక్షిణలు చేసినచో సంతావంతులగుదురనే దృఢమైన విశ్వాసం భక్తులలో నెలకొని ఉంది.అనారోగ్యులు ప్రదక్షిణలు చేసిన ఆరోగ్యవంతులైన నిదర్శనములు అనేకం ఉన్నవని భక్తులు చెపుతారు

పాలపొంగలి ::----- శ్రీ స్వామి వారికి పాలపొంగలి నివేదనలు ఇక్కడ ప్రత్యేకత. శివ క్షేత్ర మైన ప్పటికీ వివాహాలు, సత్యన్నారాయణ వ్రతాలు,ఉపనయనాలు జరుపుకుంటారు. ముఖ్యంగా వాహనపూజకు ఇక్కడ అదిక ప్రాధన్యం ఉంది. వాహన యజమానులు క్రొత్త వాహనాలను కొన్నప్పుడు శ్రీస్వామి వారి సన్నిధి లో పూజచేయించుకోవడం శుభకరం గా భావిస్తారు.

రాహుకేతుపూజలు ::----- ఎవరి జాతకం లోనైనా కాలసర్పదోషం టే రాహుకేతు పూజలు చేయించుకోవాలని శాస్త్రం చెపుతోంది. అటువంటి వారి కోసం ఈ ఆలయ ప్రాగణం లో నైరుతి దిక్కున రాహుకేతు మండపాన్ని నిర్మించి, విగ్రహాలను ప్రతిష్ఠించారు.పర్వదినాల్లో యాత్రీకుల రద్దీని తట్టుకొనేందుకు ప్రత్యేకం గా అభిషేకమండపాన్ని కూడ నిర్మించారు.

ప్రత్యేక ఉత్సవాలు::------ ప్రతి సంవత్సరాది పండుగ రోజున శ్రీ స్వామి వారి పేరిట పంచాగాన్ని ప్రకటించి, శ్రీ స్వామి సమక్షం లో పంచాంగ శ్రవణం జరిపి, వచ్చిన భక్తులకు ఉచితం గా దేవస్థానం వారు పంచాగాలను పంచి పెడతారు. ప్రతి సంవత్సరం భాద్రపద మాసం లో గణపతి నవరాత్రోత్సవాలు. ఆశ్వయుజ మాసం లో శ్రీదేవీ నవరాత్రోత్సవాలు అత్యంత వైభవం గా జరుగుతాయి.

ప్రతి సంవత్సరంమాఘ బహుళ ఏకాదశి నుండి ఫాల్గుణశుక్ల పాడ్యమి వరకు శ్రీ స్వామివారి బ్రహ్మోత్సవాలు జరుగుతాయి. ఈ మహాశివరాత్రి ఉత్సవాలకు భక్తులు సుదూర ప్రాంతాల నుండి కూడ ప్రభలు కట్టుకొని, నృత్య వాద్యాలతో ఊరేగింపు గా వచ్చి ఈ ఉత్సవాల్లో భాగస్వాములౌతారు.

గుంటూరుజిల్లా లోని పెదకాకాని శ్రీ భ్రమరాంబా సమేత మల్లేశ్వరస్వామి వారు వెలసిన దివ్యక్షేత్రము. ఈ క్షేత్రము బారసాల, నామకరణము అన్నప్రాసన, పుట్టు వెంట్రుకలు, చెవులుకుట్టుట వంటి బాల్య సంస్కార ప్రక్రియలకు ప్రసిద్ధి చెందింది. శివాలయమైన కూడ వివాహ,ఉపనయనాది శు భకార్యాలను ఈ ఆలయం లో చేసుకోవడం ఒక ప్రత్యేకత. కొత్త దంపతులు కొంగుముడి వేసుకొని శ్రీ స్వామివారిని దర్శించుకొని, ఆవరణ లోనున్న శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరుని, శ్రీ వినాయకుని సేవించు కుంటారు. నాగదేవతలకు, నవగ్రహాలకు పూజలు చేస్తారు.

ఈ ఆలయంలో నాగదేవతల విగ్రహాలకు పూజలు చేసిన వారికి సర్ప దోషాలు పోయి,ఆనందంగా జీవిస్తారని చెపుతారు

భ్రమరాంభికా మల్లేశ్వర స్వామి వారిని దర్శించి ఆలయ ప్రాంగణంలో వివాహం చేసుకున్న వారికి త్వరగా సంతాన యోగం కలుగుతుందని తిరిగి ఆ దంపతులే తమ బిడ్డల బారసాల ఉత్సవాలకు వచ్చి మొక్కులు తీర్చుకుంటారు కాకాని భ్రమరాంభికా మల్లేశ్వర స్వామి వారి కృప మనందరిపై ఉండాలని ప్రార్ధిస్తున్నాను

# త్రిపుర ముఖ్యమంత్రి డాక్టర్ మానిక్ సాహా కు ఐ ఎఫ్ డబ్ల్యూ జె తరుపున పులిపలుపుల ఆనందం,

**- కార్మిక శాఖ మంత్రి టింకు రాయ్ కు బండి విజయ్ కుమార్ టి డబ్ల్యూ జేఎఫ్ తరుపున శాలువ కప్పి సన్మానం చేశారు .......**

**భారతీయ వెలుగు ప్రతినిధి ఫిబ్రవరి 14....**

త్రిపుర రాష్ట్రం రాజధాని కేంద్రం అగర్తలలోని షహీద్ భగత్ సింగ్ యూత్ హాస్టల్ లో ఈనెల 14 వ తేదీన జరిగిన త్రిపుర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ మహా సభలో వారు పాల్గొన్నారు. ఈ మహా సభలకు అసోసియేషన్ అధ్యక్షులు బిజయ్ పాల్ అధ్యక్షత వహించారు.అసోసియేషన్ కార్యదర్శి సునీల్ వందన సమర్పణ చేశారు. మహాసభలను ప్రారంభించిన ముఖ్యమంత్రి డాక్టర్ మాణిక్ సహా మాట్లాడుతూ పాత్రికేయ వృత్తిలో జర్నలిస్టులు నైతిక విలువలు కాపాడాలని ప్రజలకు వార్తలు అందించేటప్పుడు వాస్తవాలను ప్రకటించాలని ఏ చిన్న తప్పు జరిగినా అది సమాజం పై ప్రభావం చూపుతుందన్నారు. ప్రజాస్వామ్యంలో మీడియా జర్నలిస్టులు నాలుగవ మూల స్తంభంగా గుర్తించబడతారని వారికి ప్రజాస్వామ్యంలో ప్రధానమైన పాత్ర ఉందని చెప్పారు. ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడానికి జర్నలిస్టులు తగిన పాత్ర నిర్వహించాల్సిన అవసరం ఉందని ఉద్భోదించారు తమ




ప్రభుత్వం ప్రజాస్వామ్యంలో మూలస్తంభం గా ఉన్న పత్రికారంగాన్ని కాపాడేందుకు దోహదపడుతుందని తెలిపారు. ప్రజా సమస్యలకు సంబంధించిన వార్తలను ఖచ్చితమైన సమాచారంతో అందించాల్సిన అవసరం ఉందని సూచించారు. ప్రభుత్వానికి పాత్రికేయులు రెండు కళ్ల లాంటివారని పేర్కొన్నారు. ప్రభుత్వం పాత్రికేయుల ద్వారానే సమాచారాన్ని ప్రజలకు అందిస్తుందని చెప్పారు. అందువల్ల సమాజానికి వారి పాత్ర ప్రధానమైనదని అన్నారు. రాష్ట్ర కార్మిక శాఖ మంత్రి పింకు రాయి మాట్లాడుతూ ఇప్పటికే జర్నలిస్టుల సంక్షేమానికి ఎన్నో చర్యలు చేపట్టిందని చెప్పారు. జర్నలిస్టులు పలు సమస్యల తో సతమవుతున్నారని ,వారి పట్ల సానుభూతితో వ్యవహరిస్తున్నట్లు కృషి చేస్తున్నట్లు చెప్పారు.

త్వరలో ప్రభుత్వం త్రిపుర వర్కింగ్ జర్నలిస్ట్ అసోసియేషన్ ప్రతినిధులు ఆహ్వానించి వారి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటుందని చెప్పారు. అసోసియేషన్ అధ్యక్షులుబిజయ్ పాల్ అతిధులను వేదికపైకి ఆహ్వానించారు. పాత్రికేయులకు మీడియా సంస్థల నుంచి నియామక పత్రాలు లభించేందుకు కృషి చేయాలని, సీనియర్ జర్నలిస్టులకు ప్రస్తుతం ఇస్తున్న పదివేల రూపాయలపెన్షన్ను 20 వేల రూపాయలకు పెంచాలని, తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పాత్రికేయులకు ఇస్తున్న ఉచిత వైద్య ఆరోగ్య కార్డులు ప్రవేశపెట్టాలని తదితర అంశాలను ముఖ్యమంత్రి దృష్టికి తీసుకువచ్చారు. మహాసభ అనంతరం అదే ప్రాంగణంలో మీడియా వర్క్ షాపు నిర్వహించారు. కలకత్తా నుంచి పాత్రికేయ వృత్తిలో విస్తృత నైపుణ్యం సంపాదించిన సీనియర్ జర్నలిస్టులు శ్రీమతి మధుమిత, ప్రదీప్ భట్టాచార్య ప్రసంగించారు .ఈ మహాసభకు హాజరైన తెలంగాణ సీనియర్ జర్నలిస్టులను అసోసియేషన్ సన్మానించింది. ముద్రణ ఎలక్ట్రానిక్, డిజిటల్ రంగాలలో వార్తా సేకరణలో నైపుణ్యాలు , మెళకువలు ఎలా పాటించాలి వివరించారు .మహాసభలో పాల్గొన్న ప్రతినిధులు లేవనెత్తిన పలు అంశాలకు వారు వివరణలు ఇచ్చారు. మాసావులో పాల్గొన్న తెలంగాణ పాత్రలు అసోసియేషన్ మెమెంటోలు శాలువాలతో ఘనంగా సత్కరించారు.

# భక్తులను ఆకట్టుకున్న సాంస్కృతిక కార్యక్రమాలు

**అలరించిన నృత్యాలు, ప్రదర్శనలు ప్రారంభించిన ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్**



**భారతీయ వెలుగు ప్రతినిధి వేములవాడ**

మహా శివరాత్రి జాతర సందర్భంగా ఏర్పాటు చేసిన శివార్చన స్టేజిని రాజన్న సిరిసిల్ల జిల్లా ఇంచార్జి కలెక్టర్ గరిమ అగ్రవాల్, ఎస్పీ మహేష్ బి.గితే తో కలిసి శనివారం ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాకారులు చేసిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరిని ఆకట్టుకున్నాయి. నృత్య ప్రదర్శనలు అలరించాయి. అంతకు ముందు బేబీ ఫీడింగ్ సెంటర్ ను ఇంచార్జి కలెక్టర్ ప్రారంభించారు. క్యూ లైన్లలో ఏర్పాట్లు పరిశీలించారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా ఏర్పాట్లు చేశామని ఇంచార్జి కలెక్టర్ పేర్కొన్నారు.

# తండ్రికి తగ్గ తనయుడు..

**- సిపిఐ కంచుకోట ఎల్బీనగర్లో మరోసారి ఎగిరిన ఎర్రజెండా**
**- మాజీ మేయర్ పై 119 ఆధిక్యంతో సూర్య ఘనవిజయం**

**భారతీయ వెలుగు ప్రతినిధి గోదావరిఖని ఫిబ్రవరి 14:**

రామగుండం నోటిఫైడ్ ఏరియా నుండి మున్సిపాలిటీగా మారిన తర్వాత 1998లో జరిగిన మొదటి మున్సిపల్ కౌన్సిల్ ఎన్నికల్లో సిపిఐ పార్టీ అభ్యర్థిగా మార్కపురి తిరుపతి గెలుపొందారు. అనంతరం 19వ వార్డు అనేక రకాలుగా అభివృద్ధి చేయడంతో పాటు మున్సిపల్ లో ఉన్న అన్ని వార్డు సమస్యల పరిష్కారం కోసం పోరాటం చేశారు. ఆయన స్ఫూర్తితో 2009లో విద్యార్థి నాయకుడిగా ఏఐఎస్ఎఫ్ నుండి తన ప్రస్థానాన్ని ప్రారంభించిన ఆయన



కుమారుడు మార్కపురి సూర్య అంచెలంచెలుగా కమ్యూనిస్టు పార్టీలో ఎదుగుతూ అనేక పదవులు అలంకరించడంతో పాటు అనేక ప్రజా పోరాటాల్లో పాల్గొనడం అనేక కేసులను ఎదుర్కొన్నారు. 28 సంవత్సరాల తర్వాత మొన్న జరిగిన మున్సిపల్ కార్పొరేషన్ ఎన్నికల్లో భారత కమ్యూనిస్టు పార్టీ అభ్యర్థిగా మార్కపురి సూర్య పోటీ చేయడంతో పాటు ఆ స్థానం నుండి గెలిచి తండ్రికి తగ్గ తనయుడుగా పేరు తెచ్చుకున్నారు. కమ్యూనిస్టు భావజాలంతో అనేక ఉద్యమాల్లో పాల్గొన్న సూర్య రాబోయే రోజుల్లో రామగుండం కార్పొరేషన్ ప్రజల గొంతుకగా ప్రజా ఉద్యమాల్లో పాల్గొనడానికి ఎల్బీనగర్ ప్రజలు ఇచ్చిన విలక్షణ తీర్పు గొప్ప. సూర్య మాట్లాడుతూ ఎల్బీనగర్ ప్రజలు రామగుండం కార్పొరేషన్ ఎన్నికల్లో ఒక గట్టి సమాధానాన్ని చెప్పారని, వారి తీర్పు నాపై మరింత బాధ్యతను పెంచడంతోపాటు డివిజన్ అభివృద్ధి పట్ల నిబద్ధుడిని పనిచేసే విధంగా ప్రజలకు జీవితకాలం రుణపడి ఉంటానని అన్నారు.

# నేత్రదానం మహాదానం -- కీ.శే. చిదురాల శ్రీనివాస్ చూపు సజీవం....

**భారతీయ వెలుగు ప్రతినిధి జమ్మికుంట పిబ్రవరి 14....**

నేత్రదానంతో ఇద్దరికి వెలుగు సదాశయ ఫౌండేషన్ అభినందనలు ఎల్వీపీ ఐ బ్యాంక్కు నేత్రాలు తరలింపు కరీంనగర్ జిల్లా జమ్మికుంట మండలం జమ్మికుంట పట్టణంలోని దుర్గా కాలనీకి చెందిన కీర్తిశేషులు చిదురాల శ్రీనివాస్ (60) గారు 13-02-2026 శుక్రవారం రాత్రి 10 గంటల సమయంలో గుండెపోటుతో అకస్మాత్తుగా కన్నుమూశారు. ఆయన మరణం కుటుంబ సభ్యులు, బంధుమిత్రులను విషాదంలో ముంచెత్తింది. ఈ సందర్భంలో మానవతా దృక్పథంతో ముందుకు వచ్చిన కుటుంబ సభ్యులు నేత్రదానం చేయడానికి అంగీకరించడం విశేషం. గర్రెపల్లి వెంకటేశ్వర్లు, కాసం నాగరాజు అందించిన సమాచారంతో సదాశయ ఫౌండేషన్ జిల్లా అధ్యక్షుడు మచ్చగిరి నరహరి స్పందించి, కుటుంబ సభ్యులకు నేత్రదానం ప్రాముఖ్యతపై అవగాహన



కల్పించారు. వారి సమ్మతితో వెంటనే చర్యలు చేపట్టారు. సదషాయ ఫౌండేషన్ ఆధ్వర్యంలో, వరంగల్కు చెందిన ఎల్ వి ప్రసాద్ ఈయ్ ఇన్స్టిట్యూట్ (ఎల్వీపీ) టెక్నీషియన్ నరేందర్ సహకారంతో నేత్రాలను సేకరించి, హైదరాబాద్ ఎల్వీపీ ఐ బ్యాంక్కు తరలించారు. ఈ నేత్రదానం ద్వారా ఇద్దరు అంధులకు చూపు ప్రసాదించబడనుంది.



మరణానంతరం కూడా ఇద్దరికి వెలుగునిచ్చిన చిదురాల శ్రీనివాస్ సేవా భావం ప్రశంసనీయం. ఆయన భార్య చిదురాల భాగ్యలక్ష్మి, కుమారుడు చిదురాల కార్తీక్, కుమార్తె సకినాల అనూష, అల్లుడు విజయ్ కుమార్ ఈ నిర్ణయంతో సమాజానికి ఆదర్శంగా నిలిచారు. ఈ కార్యక్రమంలో సహకరించిన డీలర్ గర్రెపల్లి వెంకటేశ్వర్లు, చిటి కేసి శివానందయ్య, ముత్యాల జగదీశ్వర్, భాగ్యలక్ష్మి ఫర్టిలైజర్స్ ప్రతినిధులకు సదాశయ ఫౌండేషన్ ప్రతినిధులు ధన్యవాదాలు తెలిపారు. "నేత్రదానం మహాదానం" అనే నానుడికి తార్కాణంగా, చిదురాల శ్రీనివాస్ గారి నేత్రాలు ఇద్దరి జీవితాల్లో నూతన ఆశాకిరణాలు నింపనున్నాయి. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని, కుటుంబ సభ్యులకు

# రిజర్వేషన్లలో మోసం చేసినా...

## మున్సిపల్ ఎన్నికల్లో బీసీ అభ్యర్థుల ఘన విజయం

» బీసీల విజయం ప్రభుత్వానికి గట్టి హెచ్చరిక



**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**
జాతీయ బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించిన మీడియా సమావేశంలో బీసీ రిజర్వేషన్ బిల్లుపై రాజకీయ పార్టీల వైఖరిని తీవ్రంగా విమర్శించారు. ఈ సమావేశానికి జాతీయ బీసీ సంక్షేమ సంఘం జాతీయ ఉపాధ్యక్షులు గుజ్జ సత్యం అధ్యక్షత వహించారు. ఈ సమావేశానికి వివిధ బీసీ సంఘాల నాయకులు మహిళా నాయకులు పాల్గొన్నారు. సమావేశానికి అధ్యక్షత వహించిన గుజ్జ సత్యం మాట్లాడుతూ, "బీసీ రిజర్వేషన్ బిల్లును రాజకీయ ప్రయోజనాల కోసం వాడుకొని, అమలు విషయంలో మాత్రం అన్ని పార్టీలు బీసీలను మోసం చేశాయి. ఎన్నో హామీలు ఇచ్చినా, అసలు బీసీలకు చట్టబద్ధమైన రిజర్వేషన్ కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారు" అని మండిపడ్డారు. తాజా మున్సిపల్ ఎన్నికల్లో 116 మున్సిపాలిటీలు, 10 కార్పొరేషన్లలో మొత్తం 2900 కు పైగా ఎన్నికలు జరిగిన వార్డుల్లో మెజారిటీ బీసీ అభ్యర్థులు విజయాలు సాధించడం గమనార్హం. ఇందులో ఎక్కువ భాగం జనరల్ సీట్లలోనే వచ్చాయి, ఇది బీసీల ఐక్యతకు నిదర్శనం" అని అన్నారు. ఈ ఎన్నికల్లో బీసీలను కేవలం ఓటు బ్యాంక్‌గా చూసే రోజులు పోయాయి. ఇకపై మా హక్కులను విస్మరిస్తే ప్రజాస్వామ్య మార్గంలో మరిన్ని తీర్పులు ఇస్తాం" అని గుజ్జ సత్యం హెచ్చరించారు. రిజర్వేషన్ బిల్లుపై అన్ని రాజకీయ పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ బీసీలను మోసం చేశాయి. కానీ మున్సిపల్ ఎన్నికల్లో బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి, తమ వర్గానికి చెందిన అభ్యర్థులను గెలిపించడం చారిత్రాత్మకం" అని అన్నారు. గత గ్రామ పంచాయతీ ఎన్నికల్లోనూ బీసీ అభ్యర్థులు జనరల్ సీట్లలో 43% సాధించారు. ఇప్పుడు మున్సిపల్ ఎన్నికల్లో 53 శాతం విజయాలు సాధించడం చారిత్రకం. అన్ని పార్టీలు ఒకే తాటిపై నడుస్తూ మమ్మల్ని మోసం చేశాయి, కానీ బీసీ ఓటర్లు ఐక్యంగా నిలబడి తమ వర్గానికి చెందినవారిని గెలిపించారు" అని అన్నారు. బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్రు కుమార స్వామి మాట్లాడుతూ, "బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం ఇవ్వకుండా, కేవలం ఓటు బ్యాంక్‌గా మాత్రమే ఉపయోగించుకోవాలని చూసే రాజకీయ పార్టీలకు ఈ ఎన్నికల ఫలితాలు గట్టి బుద్ధి చెప్పాయి" అన్నారు.
"బీసీల ఐక్యతే ఈ విజయానికి మూలం. ఇకపై బీసీల హక్కుల కోసం మరింత సంఘటితంగా పోరాటం కొనసాగుతుంది" అని స్పష్టం చేశారు.
బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత మాట్లాడుతూ
"బీసీల ఓటు శక్తి ఎంత ప్రభావవంతమో ఈ ఎన్నికలు రుజువు చేశాయి. ఇకపై బీసీల హక్కులను విస్మరించే రాజకీయాలకు బీసీ సమాజం గట్టి సమాధానం ఇస్తుంది" అని హెచ్చరించారు.
ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్ మాట్లాడుతూ.. శనివారం వచ్చిన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో 53% పైగా బీసీ అభ్యర్థులు విజయం సాధించడం సాధారణ విషయం కాదు. ఇది బీసీ సమాజం ఇచ్చిన రాజకీయ తీర్పు. రిజర్వేషన్ లేకపోయినా, బీసీలు తమ శక్తిని ప్రజాస్వామ్య మార్గంలో నిరూపించుకున్నారు" అని అన్నారు. బీసీ రిజర్వేషన్ బిల్లు, మున్సిపల్ ఎన్నికల ఫలితాలు, బీసీల రాజకీయ, సామాజిక హక్కుల పరిరక్షణ కోసం ఉద్యమం మరింత ఉధృతం చేయాలని సమావేశానికి హాజరైన బీసీ నాయకులు పిలుపునిచ్చారు.
ఈ మీడియా సమావేశంలో బీసీ దళ్ జాతీయ అధ్యక్షుడు దుంద్ర కుమారస్వామి, రాష్ట్రీయ ఓబీసీ జాతీయ అధ్యక్షులు ఐలయ్య గౌడ్, బీసీ జేఏసీ కన్వీనర్ రాజునేత, మనోజ్ కుమార్, జోగు నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# ఎక్స్ అఫీషియో సభ్యులకు ఓటు హక్కు రాష్ట్ర ఎన్నికల సంఘం స్పష్టీకరణ

మున్సిపల్ పరోక్ష ఎన్నికలపై రాష్ట్ర ఎన్నికల సంఘం కీలక ప్రకటన జారీ చేసింది. మేయర్, డిప్యూటీ మేయర్, మున్సిపల్ ఛైర్‌పర్సన్, వైస్ ఛైర్‌పర్సన్ ఎన్నికల్లో ఎక్స్‌అఫీషియో సభ్యుల ఓటుహక్కుపై స్పష్టతనిచ్చింది. తెలంగాణ మున్సిపాలిటీస్ చట్టం-2019 ప్రకారం.. రాజ్యసభ సభ్యులు, ఎమ్మెల్సీలు, ఇతర ఎక్స్‌అఫీషియో సభ్యులకు ఓటు హక్కు తప్పనిసరి అని తెలిపింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కానివారు ఓటు వేసేందుకు అనర్హులని సీఈసీ స్పష్టం చేసింది. హైకోర్టు తీర్పు మేరకు రాష్ట్ర ఎన్నికల సంఘం కొత్త మార్గదర్శకాలు విడుదల చేసింది. మున్సిపల్ పరిధిలో ఓటరుగా నమోదు కాకుండా ఎక్స్‌అఫీషియో సభ్యులుగా ఓటువేసే వారిని అనర్హులుగా పరిగణిస్తారని, వారి ఓట్లు చెల్లవని న్యాయస్థానం తెలిపింది. ఈ నేపథ్యంలో కలెక్టర్లు, జిల్లా ఎన్నికల అధికారులకు సీఈసీ సర్క్యులర్ జారీ చేసింది. నిబంధనలను పక్కాగా అమలు చేయాలని ఆదేశించింది. దీంతో స్థానిక ఓటు హక్కు ఉంటేనే ఎంపీలు, ఎమ్మెల్సీలు.. మేయర్/ఛైర్ పర్సన్ పదవుల ఎన్నికల్లో ఓటువేసి ఫలితాలను ప్రభావితం చేసే అవకాశం ఉంటుంది.

# శైవక్షేత్రాలకు భక్తుల రాక శ్రీశైలంలో పెరిగిన రద్దీ

మహాశివరాత్రి ఉత్సవాలకు తెలుగు రాష్ట్రాల్లోని శైవ క్షేత్రాలు సర్వాంగ సుందరంగా ముస్తాబయ్యాయి. శైవ క్షేత్రాలకు భక్తులు చేరుకుంటున్నారు. ముఖ్యంగా ద్వాదశ జ్యోతిర్లింగాలలో ఒకటైన శ్రీశైలంలో భక్తుల రద్దీని క్రమబద్ధీకరించేందుకు పోలీస్ యంత్రాంగం, భక్తులను క్షేత్రాలకు చేర్చేందుకు ఆర్టీసీ అధికారులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. శ్రీశైల మల్లికార్జున స్వామికి నిర్వహించే అత్యంత పవిత్రమైన 'పాగాలంకరణ' ఘట్టాన్ని వీక్షించేందుకు భక్తులు భారీగా తరలివస్తున్నారు. ఈ నేపథ్యంలో కర్నూలు రేంజ్ డీఐజీ కోయ ప్రవీణ్, జిల్లా ఎస్పీ స్వయంగా ఏర్పాట్లను పరిశీలించారు.ఆలయ పరిసరాలను సీసీ కెమెరాల ద్వారా కమాండ్ కంట్రోల్ రూమ్ నుండి నిరంతరం పర్యవేక్షించాలని డీఐజీ ఆదేశించారు. క్యూ లైన్లలో భక్తులకు తాగునీరు, వైద్య సహాయం అందేలా చూడాలని, ఎండ తీవ్రత దృష్ట్యా ఆహ్లాదకర వాతావరణం కల్పించాలని సూచించారు. వాహనాల పార్కింగ్ విషయంలో భక్తులకు ఇబ్బంది కలగకుండా అదనపు సిబ్బందిని నియమించి, ట్రాఫిక్ క్రమబద్ధీకరించాలని స్పష్టం చేశారు. కృష్ణా జిల్లా మచిలీపట్నం నుంచి ప్రముఖ శైవ క్షేత్రాలకు వెళ్లే భక్తుల కోసం ఆర్టీసీ ప్రత్యేక ఏర్పాట్లు చేసింది. మచిలీపట్నం డిపో మేనేజర్ బస్టాండ్‌లో ఆకస్మిక తనిఖీలు నిర్వహించి ఏర్పాట్లను పర్యవేక్షించారు. ప్రసిద్ధ క్షేత్రాలైన పెదకళ్లేపల్లికి 15 బస్సులు, ఐలూరుకు 10 ప్రత్యేక బస్సులను అందుబాటులోకి తెచ్చారు. భక్తులపై అదనపు భారం పడకుండా, స్పెషల్ బస్సుల్లో కూడా సాధారణ ఛార్జీలనే వసూలు చేస్తున్నట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సుల ఫిట్‌నెస్‌ను స్వయంగా పరిశీలించిన డిపో మేనేజర్.. ప్రయాణికుల భద్రత విషయంలో డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. గ్యారేజీలో ఉన్న బస్సుల కండిషన్‌ను తనిఖీ చేశారు.

# నైపుణ్యాన్ని పెంచుకుంటేనే భవిష్యత్తు

» ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి.బాలకిష్టారెడ్డి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**
అందుబాటులోకి వస్తున్న ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం ద్వారా నైపుణ్యాన్ని పెంపొందించుకోవాలని ఉన్నత విద్యామండలి చైర్మన్ ప్రొఫెసర్ వి. బాలకిష్టారెడ్డి సూచించారు. అవంతి విద్యా సంస్థల చైర్మన్ ఎం. శ్రీనివాస్ రావు అధ్యక్షతన శనివారం కాచిగూడ లోని మ్యాడం అంజయ్య హాల్ లో 'హెచ్ఎర్ కాంక్లేవ్ -2026' పేరుతో నిర్వహించిన సమావేశంలో ఆయన ముఖ్యఅతిధిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా విద్యార్థులు మనచుట్టూ ఉన్నవారితో కాకుండా ప్రపంచంతో పోటీపడే విజ్ఞానాన్ని సంపాదించాలని, అప్పుడే దేశం అన్ని రంగాల్లో అభివృద్ధి సాధిస్తుందన్నారు. అభివృద్ధి చెందుతున్న దేశంగా కాకుండా అభివృద్ధి చెందిన దేశంగా ఎదగాలని, 2047 సంవత్సరం వరకు 30 ట్రిలియన్ డాలర్ ఎకానమి సాధించాలని ప్రధాని మోదీ చెప్పారని, ఆ దిశగా నేటి యువత కృషి చేయాలని సూచించారు. ప్రపంచానికి మానవ వనరులు అందించే దిశగా భారత దేశం అభివృద్ధిని సాధించాలన్నారు. విద్యా వ్యవస్థలో ఉన్న సమస్యలను అధిగమించి ముందుకు వెళ్ళాలని అన్నారు. ఎఐ టెక్నాలజీకి చాలా ప్రాధాన్యత ఉందని, మనల్ని టెక్నాలజీ కంట్రోల్ చేయకుండా మనమే టెక్నాలజీని కంట్రోల్ చేసే స్థాయిలో ఉండాలని సూచించారు. ప్రతి భావంతులకు అనేక అవకాశాలు ఉన్నాయని తెలిపారు. కార్యక్రమంలో అవంతి కళాశాల జనరల్ సెక్రెటరీ డాక్టర్ యం.ప్రియాంక, టెక్ మహేంద్ర ఇండియా గ్రోత్ హెడ్ చల్లా వివేకానంద, ఇన్ఫోసిస్ టెక్నికల్ స్పీకర్ డాక్టర్ సర్వేపల్లి కళ్యాణ్, హెచ్డిఎఫ్సి రీజినల్ మేనేజర్ రామ్కిషోర్, విప్రో టాలెంట్ అక్వజేషన్ అసోసియేట్ డైరెక్టర్ సేపురి నరేష్. అంతి కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎస్. అప్పారావు, హెచ్ ఆర్ డైరెక్టర్ డాక్టర్ వై. జయప్రద, వైస్ ప్రెసిడెంట్ ఎంవిఎస్ఎస్ నందేష్, డాక్టర్ రాకేష్, హెచ్ఎర్ ఆలీమొద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

# సిఎం, డిప్యూటి సిఎంల ఫోటోల మార్ఫింగ్ రాజశేఖర్ అనే వ్యక్తిపై కేసు నమోదు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్‌లపై జరుగుతున్న సామాజిక మాధ్యమాల దుష్ప్రచారంపై విజయవాడ సైబర్ క్రైమ్ పోలీసులు కఠిన చర్యలు చేపట్టారు. రాష్ట్రంలోని అత్యున్నత పదవుల్లో ఉన్న వ్యక్తులపై సోషల్ మీడియా వేదికగా అసభ్యకరమైన లేదా తప్పుదోవ పట్టించే రీతిలో పోస్టులు పెట్టినట్లు పోలీసుల దృష్టికి వచ్చింది. ఈ క్రమంలో సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలను మార్ఫింగ్ చేసి సామాజిక మాధ్యమాల్లో దుష్ప్రచారం చేసిన వ్యక్తిపై సైబర్ క్రైమ్ పోలీసులు కేసు నమోదు చేశారు. రాజశేఖర్ రావు అనే వ్యక్తి సీఎం, డిప్యూటీ సీఎం ఫోటోలను మార్ఫింగ్ చేసి సోషల్ మీడియాలో ప్రచారం చేస్తున్నట్లు ఆరోపణలు వచ్చాయి. ఈ ఘటనపై ఫిర్యాదు అందుకున్న పోలీసులు.. సంబంధిత వ్యక్తిపై కేసు నమోదు చేసి, విచారణ చేపట్టారు. సోషల్ మీడియా ద్వారా అసత్య ప్రచారం, మార్ఫింగ్ చేసిన ఫొటోలను ప్రచారం చేయడం చట్టవిరుద్ధమని అధికారులు హెచ్చరించారు. ఇలాంటి చర్యలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకుంటామని, సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా వినియోగించాలని సూచించారు. సోషల్ మీడియా ఎ÷-లాట్‌ఫామ్‌లపై ప్రత్యేక నిఘా ఉంచుతున్నామన్నారు. ప్రముఖుల ఫొటోలను ఎడిట్ చేసి

# వెన్నం శ్రీకాంత్ రెడ్డి- విజయ్ కాంత్ రెడ్డి లను పరామర్శించిన ఎంపీ డా. కడియం కావ్య, ఎమ్మెల్యే కడియం శ్రీహరి





**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**
మాజీ టి-పిసిసి రాష్ట్ర కార్యదర్శి వెన్నం శ్రీకాంత్ రెడ్డి, బిగ్ టీవీ న్యూస్ ఛానల్ చైర్మన్ వెన్నం విజయ కాంత్ రెడ్డి తండ్రి వెన్నం రాఘవేంద్ర రెడ్డి ఇటీవల మరణించగా మహబూబాబాద్ జిల్లా మహబూబాబాద్ మండలంలోని వారి స్వగ్రామం అయిన రెడ్యాల గ్రామానికి వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య, మాజీ ఉప ముఖ్యమంత్రి , స్టేషన్ ఘనపూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరి వెళ్లి ఆయన చిత్ర పటానికి పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వారి కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. వెన్నం రాఘవేంద్ర రెడ్డి గారి పవిత్ర ఆత్మకు శాంతి చేకూర్చాలని భగవంతుణ్ణి ప్రార్థించారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా దాడి నీ ఖండిస్తూ ఏఎస్ రాజు నగర్ లో రక్తదాన శిబిరం...





**భారతీయ వెలుగు ప్రతినిధి కూకట్పల్లి**
పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగి అమరులైన బ్లాక్ డే రోజు సందర్భంగా దేశం కోసం ప్రాణత్యాగం చేసిన ఆ వీరులను స్మరించుకుంటూ యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో వివేకానంద నగర్ డివిజన్ పరిధిలోని ఎ.ఎస్ రాజు నగర్ కాలనీ కమ్యూనిటీ హాల్ లో రక్తదాన శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తాజా మాజీ కార్పొరేటర్ దొడ్ల వెంకటేష్ గౌడ్ తో కలిసి పిఎసి చైర్మన్ ఆరెకపూడి గాంధీ శనివారం ప్రారంభించారు.
ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాక్ ఉగ్రమూకల దాడిలో 40 మంది సీఆర్పీఎఫ్ జవాన్లు నేలకొరిగన అమర వీరులను స్మరించుకుంటూ వారికి ఘన నివాళులర్పిస్తున్నాం అన్నారు. అమర వీరుల ప్రాణాలు వెలకట్టలేనివని, యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో మహా రక్త దానం శిబిరం నిర్వహించడం వారికి మనం ఇచ్చే ఘన నివాళులని యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ వారు అనేక సామాజిక కార్యక్రమాలు చేపట్టడం గొప్ప విషయం అని కొనియాడారు. అనంతరం రక్తదాన శిబిరాన్ని ప్రారంభించి, రక్తదానం చేసిన వారికి ప్రత్యేక అభినందనలు తెలియజేసారు. స్వచ్ఛంధంగా ముందుకు వచ్చి రక్తదానం చేయడం చాలా సంతోషకరమైన విషయం అని, మంచి స్పందన వచ్చినది అని అన్ని దానంల కన్నా రక్తదానం గొప్పదని, ప్రతి ఒక్కరు సామాజిక బాధ్యత గా తప్పనిసరిగా రక్తదానం చేయాలని, నిండు ప్రాణాలను కాపాడినవారు అవుతారని చైర్మన్ గాంధీ తెలియచేసారు.
ఈ కార్యక్రమంలో యువ ఫర్ తెలంగాణ ఫౌండేషన్ స్టేట్ కన్వీనర్ గవ్వల భారత్ కుమార్, హైదరాబాద్ కన్వీనర్ రుద్ర అభిరామ్ గౌడ్, కో కన్వీనర్ శివ గౌడ్, ఆధ్వర్యంలో రక్తదానం శిబిరం నిర్వహించగా నాయకులు, సంజీవ రెడ్డి, ఎర్రగుడ్ల శ్రీనివాస్ యాదవ్, దొడ్ల రామ కృష్ణ గౌడ్, శివరాజు గౌడ్, పోశెట్టి గౌడ్ మరియు తదితరులు పాల్గొన్నారు.

# దేశ భద్రతను కాంగ్రెస్ ప్రమాదంలో పడేస్తుంది

## ఈశాన్య ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తున్నాం!

అసోంకు కీలకం కానున్న రాబోయే ఐదేళ్లు
ప్రధాని నరేంద్ర మోదీ కీలక వ్యాఖ్యలు

కాంగ్రెస్ ఎల్లప్పుడూ దేశ భద్రతను ప్రమాదంలో పడేస్తుందని ప్రధాని నరేంద్ర మోదీ ఆరోపించారు. దేశాన్ని ముక్కలు చేయాలని కలలు కనేవారిని, ఈశాన్య ప్రాంతాన్ని భారత్ నుంచి వేరు చేయాలని నినాదాలు చేసేవారిని హస్తం పార్టీ సమర్థిస్తుందని విమర్శించారు. దేశాన్ని విభజించాలనుకునేవారే కాంగ్రెస్ ఆరాధకులుగా మారుతారని అన్నారు. స్వాతంత్ర్య ఉద్యమ సమయంలో ముస్లిం లీగ్ దేశాన్ని విభజించిందని, ఇప్పుడు నేటి కాంగ్రెస్ 'ముస్లిం లీగ్ మావోయిస్టు కాంగ్రెస్'గా మారిందని దుయ్యబట్టారు. అందుకే కాంగ్రెస్ పట్ల అసోం ప్రజలు జాగ్రత్తగా ఉండాలని సూచించారు. అసోంలోని గువాహటిలో జరిగిన ర్యాలీలో ఈ మేరకు మోదీ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో అసోం ఆకలితో అలమటించిందని ప్రధాని మోదీ ఆరోపించారు. అలాగే భయం గుప్పిట్లో ఉందన్నారు. అభివృద్ధి కోసం నిధులు ఇవ్వకుండా తప్పించుకునే హస్తం పార్టీ అసోంను అభివృద్ధి చేయగలదా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో కేంద్రం నుంచి అసోం పన్ను వాటాగా రూ.10,000 కోట్లు మాత్రమే అందుకునేదన్నారు. ఇప్పుడు బీజేపీ సర్కార్ హయాంలో కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కన్నా 5 రెట్లు ఎక్కువను పన్ను వాటాగా అందుకుంటోందని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ విస్మరించిన ఈశాన్య ప్రాంతాలకు తాము భక్తితో సేవ చేస్తున్నామని పేర్కొన్నారు.కాంగ్రెస్ అసంతృప్తికి అతిపెద్ద కారణం ఓటు బ్యాంకు రాజకీయాలే. హస్తం పార్టీ ఎప్పుడూ అసోంను ఎన్నికల కోణంలోనే చూసింది. ఆ పార్టీ హయాంలో కేంద్ర ప్రభుత్వ పథకాలు అసోంకు చేరడానికి సంవత్సరాల కాలం పట్టింది. కానీ బీజేపీ ఎల్లప్పుడూ అసోం, ఈశాన్య ప్రాంతాల అభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూనే ఉంది. కొంతకాలం క్రితం దేశంలో మొట్టమొదటి స్లీపర్ వందే భారత్ రైలు అసోం నుంచే ప్రారంభమైంది. సెమీకండక్టర్ రంగంలో అసోం వృద్ధి ఇంజిన్‌గా మారుతోంది. ఇక్కడ తయారయ్యే చిప్‌ల గురించి అసోం టీ లాగా ప్రపంచవ్యాప్తంగా చర్చించుకునే రోజు ఎంతో దూరంలో లేదు. ఆ రాష్ట్ర వృద్ధి ప్రయాణాన్ని చాయ్ నుంచి చిప్స్ వరకు చూడవచ్చని అన్నారు. కాంగ్రెస్ హయాంలో 3జీ, 4జీ టెక్నాలజీ వచ్చిందని, అలాగే 2+ స్కామ్ కూడా వచ్చిందని మోదీ ఎద్దేవా చేశారు. కాంగ్రెస్ దశాబ్దాల పాలనలో ఎయిమ్స్‌ల గురించి పట్టించుకోలేదన్నారు. కాంగ్రెస్ పాలనలో అసోంలో హింస, వేర్పాటువాదం ఉండేదన్నారు. అయితే ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ నేతృత్వంలో ఎన్?డీఏ సర్కార్ శాంతి, శ్రేయస్సు, వేగవంతమైన అభివృద్ధి అనే సంకల్పంతో ముందుకు సాగుతోందని పేర్కొన్నారు. ఒకప్పుడు బాంబు పేలుళ్లతో దద్దరిల్లిన అసోంలో ఇప్పుడు శాంతి నెలకొందన్నారు.కాంగ్రెస్ అధికారంలో ఉన్నప్పుడు ఈశాన్య ప్రాంతాన్ని నిర్లక్ష్యం చేసిందని మోదీ మండిపడ్డారు. బీజేపీ నేతృత్వంలోని ఎన్?డీఏ ప్రభుత్వం ఈ ప్రాంతాన్ని అష్టలక్ష్మిగా పరిగణిస్తుందని అన్నారు. అసోంలో మౌలిక సదుపాయాల పెంపుదలకు తమ ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాంగ్రెస్ భారత్‌ను ఒక దేశంగా పరిగణించడానికి కూడా నిరాకరిస్తుందని, భారతమాత పట్ల కనీస గౌరవం కూడా చూపదని ఆరోపించారు. బీజేపీ కార్యకర్తగా ఉండటం తన జీవితంలోని గొప్ప గౌరవం అన్నారు. "2014 నాటికి దేశంలో కేవలం 6 ఎయిమ్స్‌లు మాత్రమే ఉన్నాయి. ఆ ఏడాదే దేశానికి సేవ చేసే అవకాశాన్ని ప్రజలు నాకు ఇచ్చారు. ఆ తర్వాత కాలంలో ఎయిమ్స్‌ల సంఖ్య భారీగా పెరిగింది. బీజేపీ సర్కార్ గువాహటిలో ఎయిమ్స్‌ను ఏర్పాటు చేసింది. నిన్ననే 'పీఎం-రాహత్' పథకానికి ఆమోదం తెలిపాం. దేశంలోని ఏ ప్రాంతంలోనైనా, ఎవరైనా ప్రమాదంలో గాయపడితే కేంద్ర ప్రభుత్వం రూ.1.5 లక్షల వరకు ఉచిత చికిత్సను అందిస్తుంది. గత 11 ఏళ్లలో వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల కోసం అసోంకు కేంద్ర ప్రభుత్వం రూ.5.5 లక్షల కోట్లకు పైగా నిధులను కేటాయించింది. ఈశాన్య ప్రాంతాల కనెక్టివిటీని మరింత బలోపేతం చేయడంపై దృష్టి పెట్టాం. కనెక్టివిటీ పెరిగే కొద్దీ ఉపాధి అవకాశాలు కూడా పెరుగుతాయి. ఇటీవల గువాహటిలో పరీక్ష పే చర్చ కార్యక్రమం జరిగింది. బ్రహ్మపుత్ర నదిపై క్రూయిజ్‌లో విద్యార్థులతో నేను చర్చించాను. రాబోయే ఐదేళ్లు అసోంకు చాలా కీలకం." అని మోదీ పేర్కొన్నారు. అసోం అభివృద్ధిలో, ప్రజల జీవితాల్లో బ్రహ్మపుత్ర నదిది ప్రముఖ పాత్ర అని మోదీ పేర్కొన్నారు.

# రాష్ట్ర ప్రజలకు మహా శివరాత్రి శుభాకాంక్షలు..

» పిఆర్టియు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ (ఆర్కె)

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాష్ట్ర ప్రజలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ.. పి ఆర్ టి యు రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ రావుల కార్ వెంకటేష్ (ఆర్కె) ఒక ప్రకటన విడుదల చేశారు. ఈ సందర్భంగా పరమశివుని ఆశీస్సులతో ప్రతి కుటుంబంలో ఆయురారోగ్యాలు, ఐశ్వర్యం, ఆనందాలు నిండాలని ఆకాంక్షించారు. సమాజంలో శాంతి, సౌభ్రాతృత్వం నెలకొని ప్రజలు సుఖశాంతులతో జీవించాలని కోరుకున్నారు. మహా శివరాత్రి ఉపవాస దీక్షలు, జాగరణలు భక్తి భావంతో నిర్వహించి భగవంతుని కృపకు పాత్రులవ్వాలని ప్రజలను పిలుపునిచ్చారు. ఈ సందర్భంలో ఆ పరమశివుని ఆశీస్సులతో దీర్ఘకాలికంగా పెండింగ్ లో ఉన్న ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యలు ప్రభుత్వం దృష్టిలో తీసుకొని పరిశీలించి పరిష్కరించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఆ దేవదేవుని ప్రార్థించారు. సమాజంలో ఐక్యత, సౌభ్రాతృత్వం, పరస్పర గౌరవం పెంపొందాలని, యువత ధర్మబద్ధమైన మార్గంలో నడిచి సమాజ అభివృద్ధికి తోడ్పడాలని కోరారు. రాష్ట్ర ప్రజలు మరింత అభివృద్ధి పథంలో దూసుకెళ్లాలని, ప్రజలందరికీ శాంతి, సుఖసంతోషాలు కలగాలని పరమేశ్వరుడిని ప్రార్థించారు. ఓరుగల్లు అభివృద్ధి పథంలో ముందుకు సాగాలని, యువత ధర్మం, నీతి మార్గంలో నడవాలని మనసారా రావుల కార్ వెంకటేష్ ఆకాంక్షించారు.

# మన ఓరుగల్లు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా ఉత్సవాన్ని నిర్వహిస్తాం

» ప్రపంచంలో అత్యంత వైభవమైంది మన ఓరుగల్లు సంస్కృతి

» ఓరుగల్లు శివతత్వాన్ని, ఆధ్యాత్మికతను, కళలను, సంస్కృతిని చాటి చెప్పడానికే ఈ ఉత్సవం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**

మన ఓరుగల్లు ఆధ్యాత్మికత ఉట్టిపడేలా శివరాత్రి మహోత్సవాన్ని నిర్వహిస్తామని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్ ఏనుగుల రాకేష్ రెడ్డి అన్నారు. శనివారం ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి – 2026 ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం నిర్వహించే హయగ్రీవాచారి గ్రౌండ్స్ సభా ప్రాంగణాన్ని ఇండస్ ఫౌండేషన్ చైర్మన్, బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఏనుగుల రాకేష్ రెడ్డి, ప్రముఖ యోగ సాధకులు జిల్లా ప్రభు చైతన్య, హిందువాహిని ఉమ్మడి జిల్లా నేతలు శ్రీ రామ్ ఉదయ్, కార్పొరేటర్ రవి నాయక్, హిందువాహిని రాష్ట్ర సంపర్క ప్రముఖ్ సూర్య ప్రకాష్ రెడ్డి, సాయి, ఇండస్ ఫౌండేషన్ సభ్యులు సభా ప్రాంగణాన్ని పరిశీలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏనుగుల రాకేష్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రతీ సంవత్సరం లాగే ఈసారి కూడా ఓరుగల్లు ఆధ్యాత్మికత, శివతత్వం, కళలు, సంస్కృతి ఉట్టిపడేలా శివరాత్రి ఉత్సవాన్ని ఘనంగా నిర్వహించడం జరుగుతుందన్నారు. సాయంత్రం 5 గంటలకు శివపార్వతుల కళ్యాణం తో కార్యక్రమం ప్రారంభం అవుతుందన్నారు. పేరిణి





శివతాండవం, లింగోద్భవ సమయంలో సప్తహారతీ, కూచిపూడి, భరత నాట్యం, వంటి సాంప్రదాయ నృత్యాలు, దేశభక్తి ప్రదర్శనలు ఉంటాయని, ప్రముఖ ఆధ్యాత్మిక గురువు, ఇస్కాన్ స్వామీజీ రాధామనోహర్ దాస్ ప్రవచనం, పద్మశ్రీ కిన్నెర మొగులయ్య వారి కిన్నెర కళారూప ప్రదర్శన, ఆర్పీ పట్నాయక్, నల్గొండ గద్దర్, కాసర్ల శ్యామ్ వారి స్వరాభిషేకం, సాంస్కృతిక కార్యక్రమాలు ఉంటాయి. వివిధ రంగాల్లో విశేషమైన సేవలందిస్తున్న ప్రముఖులకు కాకతీయ పురస్కారాలు కూడా ప్రధానం చేయడం జరుగుతుందన్నారు. కాబట్టి, ఇది మన ఓరుగల్లు ఉత్సవం కాబట్టి ప్రతీ ఇంటి నుండి ఈ ఉత్సవానికి రావాలని పిలుపునిచ్చారు. యోగా సాధకులు, జిల్లా ప్రభు చైతన్య మాట్లాడుతూ.. ప్రస్తుత కాలంలో జెన్ జీ యువత వ్యసనాల వైపు మల్లుతున్న తరుణంలో ఆధ్యాత్మికత వైపు, సంస్కృతికి, కళల వైపు ఇండస్ ఫౌండేషన్, ఏనుగుల రాకేష్ రెడ్డి మళ్లిస్తున్న తీరు ఎంతో గొప్పదని అన్నారు. వీహెచ్పీ నేత శ్రీ రామ్ ఉదయ్ మాట్లాడుతూ..గత ఆరేళ్లుగా దిగ్విజయంగా నడుస్తున్న ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం కేవలం ఒక ఇండస్ ఫౌండేషన్ కార్యక్రమం లాగా కాకుండా ఒక కాకతీయుల ఉత్సవంగా, ఓరుగల్లు ప్రజల పండగగా, మినీ కుంభమేళా గా జరుగుతుందని, మన ప్రాంత విశిష్టతను ఈ మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం జాతీయ స్థాయిలో ఇనుమడింపచేస్తుందని అన్నారు. ఈ నెల 15 హన్మకొండ, హయగ్రీవాచారి గ్రౌండ్స్ లో ఇండస్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించే మహా శివరాత్రి ఆధ్యాత్మిక సాంస్కృతిక సమ్మేళనం అందరూ పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కార్యక్రమ కన్వీనర్ ను కత్తిల అభిషేక్, ఇండస్ ఫౌండేషన్ కార్యదర్శి పురుషోత్తం యాదవ్, కార్యక్రమం కోఆర్డినేటర్ లు సుకాంత్, దీపక్, అఖిల్ రెడ్డి, వంశీ, చిర్ర సుమన్, శానబోయిన రాజ్ కుమార్, దేవయ్య, కొమురయ్య, రాజేందర్, కొడారి రవి, లక్ష్మణ్, భాస్కర్, నరేష్, తిలక్ రెడ్డి, రమేష్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

# పుల్వామా అమరులకు ఘన నివాళులు అర్పిస్తూ.. కొవ్వొత్తు ర్యాలీలో పాల్గొన్న వరంగల్ ఎంపీ డా.కడియం కావ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**





పుల్వామా ఉగ్రదాడిలో అమరులైన 40 మంది సిఆర్పిఎఫ్ జవాన్లను స్మరించుకుంటూ ఫిబ్రవరి 14ను 'బ్లాక్ డే'గా పాటించారు. మాజీ కేంద్ర సాయుధ పోలీస్ బలగాల సంక్షేమ సంఘం (ఈ ఎక్స్ సి ఏ పి ఎఫ్ డబ్ల్యూ ఏ) ఆధ్వర్యంలో నిర్వహించిన కొవ్వొత్తుల ర్యాలీలో వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య పాల్గొన్నారు. హనుమకొండ కమిషనర్ ఆఫ్ పోలీస్ సిగ్నల్ పాయింట్ నుంచి అంబేద్కర్ విగ్రహం వరకు సాగిన ర్యాలీ లో పాల్గొని అమరవీరులకు ఎంపీ నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఎంపీ డా.కడియం కావ్య మాట్లాడుతూ.. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జవాన్ల త్యాగం, దేశభక్తి ఎప్పటికీ మన హృదయాల్లో నిలిచిపోతాయని అన్నారు. అమరవీరుల కుటుంబాలకు దేశం ఎప్పటికీ రుణపడి ఉంటుందని తెలిపారు.కొవ్వొత్తుల వెలుగుతో అమరుల జ్ఞాపకాలను స్మరించుకుంటూ, వారి అజేయ ఆత్మస్థైర్యానికి వందనం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో అధ్యక్షులు సురేందర్ నాథ్, వైస్ ప్రెసిడెంట్ ప్రభాకర్, వైస్ ప్రెసిడెంట్. నారాయణ చారి, జనరల్ సెక్రెటరీ, ఎలిగేటి శ్రీనివాస్, కోశాధికారి కిషోర్ జి, సీఏపీఎఫ్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# చిన్న పత్రికలపై చిన్న చూపు తగదు

▪ ఆర్ఎన్ఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు అక్రెడిటేషన్లు ఇవ్వాలి

▪ టీడబ్ల్యూజేఎఫ్ రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య డిమాండ్

▪ 17న"ఛలో సమాచార భవన్"కు పిలుపు

**హైదరాబాద్, ఫిబ్రవరి 14:**

కేంద్ర ప్రభుత్వ సంస్థ ఆర్ఎన్ఐ, పీఆర్ జీఐ రిజిస్ట్రేషన్ ఉన్న అన్ని పత్రికలకు ఎంప్యానల్మెంట్ తో సంబంధం లేకుండా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 17వ తేదీన "ఛలో సమాచార భవన్" కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్ ఫెడరేషన్ (టీడబ్ల్యూజేఎఫ్) వ్యవస్థాపక అధ్యక్షుడు, రాష్ట్ర కన్వీనర్ మామిడి సోమయ్య తెలిపారు. ఆ రోజు ఉదయం 11 గంటలకు హైదరాబాద్ మాసబ్ ట్యాంక్ లోని రాష్ట్ర సమాచార పౌరసంబధాల కమిషనర్ కార్యాలయం(సమాచారభవన్) ఎదుట జరిగే జర్నలిస్టుల నిరసన కార్యక్రమంలో వివిధ పత్రికల నిర్వాహకులు, జర్నలిస్టులు అధిక సంఖ్యలో పాల్గొనాలని ఆయన పిలుపునిచ్చారు. రాష్ట్ర ప్రభుత్వం 44 వేలకు పైగా అక్రెడిటేషన్ కార్డులు ఇవ్వనున్నట్లు ప్రకటించినప్పటికీ కేవలం ఎంపానల్మెంట్ అయిన కొన్ని పత్రికలకు, చానళ్ళకు మాత్రమే ఇస్తూ మిగతా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. గతంలో ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ లో ఎంపానల్మెంట్ తో సంబంధం లేకుండా ఆర్ఎన్ఐ గుర్తింపు ఉన్న అన్ని పత్రికలకు ఆయా పత్రికల సర్క్యులేషన్ ఆధారంగా జర్నలిస్టులందరికి అక్రెడిటేషన్ కార్డులిచ్చే వారని, తెలంగాణ రాష్ట్రం వచ్చిన తర్వాత ఆ పద్ధతిని తుంగలో తొక్కి పత్రికలకు ఎంప్యానల్ ముసుగు తొడిగి, నిబంధనల



పేరుతో చిన్న,మధ్య తరహా పత్రికలను పాతాళానికి తొక్కారని ఆయన ధ్వజమెత్తారు. తెలంగాణ స్వరాష్ట్రంలోనే చిన్న మధ్య తరహా పత్రికలకు, వాటిలో పనిచేస్తున్న జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగుతుందని మామిడి సోమయ్య ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ తొలి ప్రభుత్వం జర్నలిస్టులకు చేసిన అన్యాయంపై ఆనాడు గొంతెత్తిన ఈనాటి పాలకులు అధికారంలోకి వచ్చి రెండేండ్లయినా... అనేక పత్రికలను ఎంపానల్మెంట్ చేయకుండా జర్నలిస్టులకు అన్యాయం చేస్తున్నారనని ఆయన ధ్వజమెత్తారు. తమ ప్రభుత్వం అధికారంలోకి వస్తే జర్నలిస్టులందరికీ సరైన న్యాయం చేస్తామని నమ్మబలికిన పాలకులు మీడియా అక్రిడిటేషన్ ల విషయంలోనే వివక్ష చూపుతూ చిన్న మధ్య తరహా పత్రికలకు అన్యాయం చేస్తున్నారని అన్నారు. కేంద్ర ప్రభుత్వ సంస్థ అయిన ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ గుర్తింపు ఉన్న పత్రికలను ఎంప్యానల్ చేయకుండా రెండేళ్లుగా ఇబ్బందులకు గురిచేస్తున్నారని, కనీసం అక్రెడిటేషన్లు ఇవ్వకుండా అణిచివేస్తున్నారని ధ్వజమెత్తారు. మరోవైపు ఎంప్యానల్ లిస్టులో ఉన్న చాలా పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించి జర్నలిస్టులను ఆందోళనకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ఉమ్మడి ఆంధ్రప్రదేశ్లో సందర్భాన్ని బట్టి దరఖాస్తు చేసుకుంటే అడ్వర్టయిజ్మెంట్ తో పాటు అక్రెడిటేషన్ ఇచ్చే వారని, ప్రస్తుతం అడ్వర్టయిజ్మెంట్ల సంగతి దేవుడెరుగు గానీ...కనీసం అక్రెడిటేషన్ కార్డు ఇవ్వకపోవడం దుర్మార్గమని అన్నారు. ప్రభుత్వ వివక్ష కారణంగా స్వరాష్ట్రంలో చిన్న పత్రికల మనుగడ ప్రశ్నార్థకంగా మారుతుందని, దీని వల్ల ఎంతో మంది సీనియర్ జర్నలిస్టులకు పత్రికల నిర్వహణ భారమవుతుందని అన్నారు. దీనికి తోడు మూలిగే నక్కమీద తాటికాయపడ్డట్టు ఎంప్యానల్లో ఉన్న పత్రికలను ఆ జాబితా నుంచి తొలగించడం చాలా భాదాకరమని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం వెంటనే పునరాలోచన చేసి ఆర్ఎన్ఐ,పీఆర్జీఐ రిజిస్ట్రేషన్ కలిగి ఉన్న ప్రతి పత్రికకు అక్రిడిటేషన్ కార్డులు గతంలో మాదిరిగా ఇవ్వాలని మామిడి సోమయ్య డిమాండ్ చేశారు. అదేవిధంగా ఆయా పత్రికలకు ఎంప్యానల్తో సంబంధం లేకుండా నెలకు కనీసం ఒక అడ్వర్టయిజ్మెంట్ ఇవ్వాలని, ప్రింటింగ్ ప్రెస్ కోసం ఒక ఎకరం భూమిని ప్రభుత్వ నామినల్ ధరకు ఇచ్చి ప్రింటింగ్ ప్రెస్ ఏర్పాటుకు రుణ సదుపాయం కల్పించాలని కోరారు. జర్నలిస్టులకు అక్రెడిటేషన్ ఉన్న జిల్లాలోనే కాకుండా రాష్ట్రవ్యాప్తంగా ఆర్టీసీలో ప్రయాణించేందుకు ఉచిత బస్ పాస్ ఇవ్వాలని, హెల్త్కార్డులు,భీమా సౌకర్యం కల్పించాలని ఆయన డిమాండ్ చేశారు.

# గో రక్షణే హిందువుల కర్తవ్యం

» గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**



ముక్కోటి దేవతల ప్రతి రూపమైన గోవులను రక్షించడమే హిందువుల ప్రధాన కర్తవ్యమని తెలంగాణ గోశాల ఫెడరేషన్ రాష్ట్ర అధ్యక్షుడు మహేష్ అగర్వాల్ అన్నారు. లయన్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సమర్పణ్, తెలంగాణ గోశాల ఫెడరేషన్ సంయుక్త ఆధ్వర్యంలో శనివారం శ్రీరామచంద్ర డోంగ్రేజీ మహారాజ్ గోశాలలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తెలంగాణలో గోవధ నిషేధ చట్టాన్ని అమలు చేయడంలో ప్రభుత్వాలు, అధికారులు పూర్తిగా విఫమవుతున్నారని అన్నారు. హిందువుల ఆరాధ్య దైవం గోమాతను రక్షించుకోవాల్సిన అవసరం అందరిపైన ఉందని అన్నారు. గోరక్షా చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా పశువులకు ఉచితంగా మందులు, పశుదాణాను అందజేశారు. కార్యక్రమంలో ఇండియన్ ఇమ్యునోలాజికల్స్ డాక్టర్ గుణీంద్ర బోరా, డాక్టర్ రాజు గౌరు, పారావెట జంగిలి ప్రశాంత్, శ్రీకాంత్, లయన్స ఇంటర్నేషనల్ యానిమల్ వెల్ఫేర్ జిల్లా చైర్మన్ ప్రేమ్ చంద్ మునోత్, జస్మత్ పటేల్, తదితరులు పాల్గొన్నారు.

# హుస్నాబాద్ 14వ వార్డులో.. కాంగ్రెస్ కౌన్సిలర్ అభ్యర్థి దండి లక్ష్మి-కొమరయ్య ఘన విజయం

» కౌన్సిలర్ గా విజయం సాధించిన దండి లక్ష్మి కొమురయ్యలకు ప్రజలు నీరాజనాలు

» 14వ వార్డు ప్రజలకు ధన్యవాదాలు తెలియజేసిన కౌన్సిలర్ దండి లక్ష్మి- కొమురయ్య

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**

ఈనెల 11న జరిగిన హుస్నాబాద్ మున్సిపల్ ఎన్నికల్లో 14వ వార్డులో కాంగ్రెస్ పార్టీ కౌన్సిలర్ అభ్యర్థి దండి లక్ష్మి కొమురయ్య తన సమీప అభ్యర్థి పై 169 ఓట్ల మెజారిటీతో ఘన విజయం సాధించారు. కౌన్సిలర్ గా గెలుపొందిన దండి లక్ష్మి- కొమరయ్యలకు పార్టీ శ్రేణులు, అభిమానులు, వార్డు ప్రజలు అభినందనలు తెలియజేస్తూ.. హర్షం వ్యక్తం చేశారు. విజయం అనంతరం 14వ వార్డు అంతటా సంబరాలు వెల్లివిరిశాయి. విజయ సంబరాల అనంతరం




14వ వార్డులో ఇంటింటికి తిరుగుతూ.. గెలిపించిన వార్డు ప్రజలకు ప్రత్యేక కృతజ్ఞతలు.. ధన్యవాదాలు తెలియజేశారు. అనంతరం కౌన్సిలర్ దండి లక్ష్మి- కొమురయ్య మాట్లాడుతూ..తనపై విశ్వాసం ఉంచి గెలిపించిన ప్రతి ఓటరికి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలిపారు. "మీ నమ్మకాన్ని వమ్ము చేయకుండా, 14వ వార్డును సమగ్ర అభివృద్ధి దిశగా తీసుకెళ్తాను. మౌలిక వసతులు, పారిశుధ్యం, తాగునీరు, వీధి దీపాలు వంటి సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తాను" అని హామీ ఇచ్చారు. వార్డు ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, అందరికీ అందుబాటులో ఉండే ప్రజాప్రతినిధిగా పనిచేస్తానని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ఆశయాలకు అనుగుణంగా పారదర్శకంగా సేవలు అందించి, ఆదర్శ వార్డుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తానని స్పష్టం చేశారు. నాకు ఆశీస్సులు అందజేసిన మంత్రి పొన్నం ప్రభాకర్ కు, నా విజయానికి సహకరించిన వార్డు ఇన్చార్జిలకు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు, నాయకులకు పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేశారు.

# డాక్టర్ గణేష్ గౌటే కు ఘన సత్కారం

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**



శివసేన పార్టీ గ్రేటర్ హైదరాబాద్ అధ్యక్షుడు డాక్టర్ గణేష్ గౌటే కు అనంతపురం లో ఘన సత్కారం లభించింది. ఈ సందర్భంగా డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ ని మర్యాదపూర్వకంగా డాక్టర్ గణేష్ గౌటే కలిసి అభినందించారు. శివసేన పార్టీ బలోపేతం కోసం రాబోయే రోజుల్లో పార్టీ తీసుకోవలసిన విధి విధానాల కోసం కొన్ని సలహాలు సూచనలు చేయడం జరిగింది. డాక్టర్ పి. అబ్దుల్ రహ్మాన్ నేషనల్ కన్స్యూమర్ రైట్ కమిషన్ అడ్వైజరీ బోర్డు చైర్మన్, ఎక్స్ సెన్సార్ బోర్డ్ అడ్వైజర్ రాజకీయంగా చాలా అనుభవం ఉన్నటువంటి వ్యక్తి. వారి సూచనలు పార్టీ కోసం కోరడం జరిగిందని గణేష్ తెలిపారు. కార్యక్రమంలో హబీబ్ పఠాన్, ఫారూఖ్ పఠాన్, శ్రీనివాసులు, పవన్, డాక్టర్ గణేష్, తదితరులు పాల్గొన్నారు.

# అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను ఆదరించి గెలిపించిన ప్రజలకు ధన్యవాదాలు

» మున్సిపల్ ఎన్నికల్లో విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు అభినందనలు

» ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్

**భారతీయ వెలుగు చీఫ్ బ్యూరో, ఫిబ్రవరి 14**

తెలంగాణ రాష్ట్రంలోని మున్సిపల్ ఎన్నికల్లో అల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ ను ఆదరించి గెలిపించిన రాష్ట్ర ప్రజలకు ధన్యవాదాలు తెలిపుతూ ఆల్ ఇండియా ఫార్వర్డ్ బ్లాక్ పార్టీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు జావేద్ లతీఫ్ విజయం సాధించిన ఏ.ఐ.ఎఫ్.బి కౌన్సిలర్, కార్పొరేటర్ అభ్యర్థులతోపాటు అన్ని పార్టీల అభ్యర్థులకు హృదయపూర్వక అభినందనలు తెలిపారు. ప్రజల విశ్వాసాన్ని గెలుచుకుని మున్సిపల్ పాలనలో



భాగమవుతున్న ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులకు ఇది గొప్ప బాధ్యత అని గుర్తు చేసారు. నేత సుభాష్ చంద్ర బోస్ ఆశయాలకు అనుగుణంగా సామాజిక బాధ్యతలో భాగంగా గెలిచిన ఏ.ఐ.ఎఫ్.బి అభ్యర్థులు తమ తమ మున్సిపాలిటీలలో, కార్పొరేషన్ లలో పరిశుభ్రమైన తాగునీటి, భూగర్భ డ్రైనేజీ, మరుగుదొడ్ల నిర్మాణం, వ్యర్థ నిర్వహణ, కాలుష్య నియంత్రణ, వీధి దీపాలు, పేదలకు గృహాలు కేటాయింపు వంటి స్థానిక సమస్యల పరిష్కారంపై ద్రుష్టి పెట్టి ఆరోగ్యకరమైన, పరిశుభ్రమైన తెలంగాణను నిర్మించడానికి కృషి చేయాలనీ కోరారు. స్వచ్ఛ భారత్ అభియాన్ లో తెలంగాణ రాష్ట్రం అగ్రస్థానంలో నిలుపవలసిన బాధ్యత మనందరిపై ఉందని జావేద్ లతీఫ్ అన్నారు.

భారతీయ వెలుగు
TGTEL/26/A0320
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

# ఎల్కతుర్తి మండలం అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా అమర వీరులకు ఘన నివాళి

●సైనికుల త్యాగాలను మరవకూడదు పుష్కరి కార్తీక్ రావు





**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14 భారతీయ వెలుగు**

ఎల్కతుర్తి మండలంలోని అల్టిట్యూడ్ హైస్కూల్లో పుల్వామా దాడిలో లో అమరులైన జవాన్లకు ఘనంగా నివాళులు అర్పించారు. పాఠశాల ప్రాంగణంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో విద్యార్థులు, ఉపాధ్యాయులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.కార్యక్రమంలో భాగంగా అమర వీరుల చిత్రపటాలకు పుష్పాంజలి ఘటించి, రెండు నిమిషాల మౌనంపాటించారు. 2019 ఫిబ్రవరి 14న జమ్మూ కశ్మీర్‌లో జరిగిన ఈ ఉగ్రదాడి గురించి ఉపాధ్యాయులు విద్యార్థులకు వివరించారు. దేశ రక్షణలో ప్రాణత్యాగం చేసిన సైనికుల త్యాగస్ఫూర్తిని ప్రతి భారతీయుడు ఎప్పటికీ మరవకూడదని పేర్కొన్నారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పుష్కరి కార్తీక్ రావు మాట్లాడుతూ, “దేశం కోసం ప్రాణత్యాగం చేసిన అమర జవాన్లు మనందరికీ ఆదర్శప్రాయులు. వారి త్యాగం వలననే మనం ప్రశాంతంగా జీవిస్తున్నాం. విద్యార్థులు చిన్నప్పటి నుంచే దేశభక్తి, క్రమశిక్షణ, సేవాభావం అలవరచుకోవాలి. అమర వీరుల స్ఫూర్తిని జీవితాంతం గుర్తుంచుకోవాలి” అని తెలిపారు.విద్యార్థులు దేశభక్తి గీతాలు పాడుతూ అమర వీరుల సేవలను స్మరించుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో దేశభక్తి భావాన్ని పెంపొందిస్తాయని పాఠశాల యాజమాన్యం తెలిపారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ నవీన్, వైస్ ప్రిన్సిపాల్ లింగం మొగిలి, వ్యాయామ ఉపాధ్యాయులు కర్రె తిరుపతి, సరితా, లావణ్య, ఆశా బేగం, కృష్ణా, రమేష్, సరిత, శ్రావణి, శ్వేత, స్వప్న, కవిత, మమత, అనుష, గీత, కావ్య, రమ్య తదితరులు

# మహేశ్వరం శివగంగ బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ

●ధ్వజా రోహణం చేసిన ఆలయ వేదపండితులు





**భారతీయ వెలుగు న్యూస్, మహేశ్వరం ప్రతినిది:**

రంగారెడ్డి జిల్లాలో చారిత్రకంగా మహా ప్రసిద్ధిగాంచిన మహేశ్వరం శ్రీ శివగంగ రాజరాజేశ్వరస్వామి మహా శివ రాత్రి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి. గణపతి పూజతో వైదిక కార్యక్రమాలకు శ్రీకారం చుట్టిన వేదపండితులు పుణ్యాహ వచనం, ధ్వజా రోపణ పూజలతో ద్వారా సర్వ దేవతలను ఆహ్వానిస్తూ ఐదు రోజుల పాటు జరిగే బ్రహ్మోత్సవాలకు అంకురార్పణ చేశారు. ఆలయ కమిటీ చైర్మన్ అల్లే కుమార్, గ్రామ సర్పంచ్ మునగాపాటి నవీన్ ప్రధాన పూజారులు అలంపల్లి వీరేశం , శ్యాం సుందర్ శర్మ ,పంతులు,పురప్రముఖులు,గ్రామ పెద్దలు,మాజీ ఆలయ కమిటీ చైర్మన్లు,మాజీ సర్పంచులు, డైరెక్టర్లు కూన యాదయ్య,కాకి ఈశ్వర్, స్వర్ణగంటి ఆనందం,బొబ్బిలి పూర్ణ చంద్రారెడ్డి,కాకి కుమార్ సూర్యనారాయణ రెడ్డి,శ్రవణ్,సుధీర్ గౌడ్, పోతర్ల సుదర్శన్ యాదవ్,అల్లే బిక్షపతి,ఏకలవ్య,దోమ శ్రీనివాస్ రెడ్డి,వీరి బాబు, ఈ వో మురళీకృష్ణ, టీ నాగేశ్వర్ రావు, ఎం రమేష్, పోతర్ల తిరుపతయ్య,కర్రోళ్ల రాములు, ఎస్ సంజీవ,రాజ్ కుమార్ రావు,విజయ్,కృష్ణ తో పాటు తదితరులు పాల్గొని మొదటి రోజు పూజలు ప్రారంభింప చేశారు. సాయంత్రం అగ్ని ప్రతిష్ఠ వైదపూజ వంటి కార్యక్రమాలు శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఆదివారం మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజరాజేశ్వర స్వామి,హరిహరేశ్వర స్వామి,మల్లీశ్వరి స్వామి,అవిముక్తేశ్వర,అమదేశ్వర,ఏకాదశ రుద్రాభిషేకం, రాజరాజేశ్వరి దేవి,అమ్మవారి,కుంకుమార్చన,సహస్రనామార్చన బిల్వార్చన, మంత్ర పుష్పం వితరణ రాత్రికి ఆలయ ప్రాంగణంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తారు.మహాశివరాత్రి ఉపవాస దీక్షల అనంతరం భారీ సంఖ్యలో భక్తులు తరలి వచ్చే అవకాశాలు ఉన్నాయని ఆలయ కమిటీ విలాసాలు,వివిధ శాఖల అధికారులు పెద్ద ఎత్తున ఏర్పాటు చేశారు.ధ్వజారోహన అభిషేకం కార్యక్రమం

# తెలంగాణ బ్రాహ్మణ కార్పొరేషన్ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఏర్పాటు చేయాలి.

●గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం & బ్రాహ్మణ పురోహిత సంఘం విజ్ఞప్తి.



**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 14 బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా**

బ్రాహ్మణ సమాజంలో అత్యధికులు ఆర్థికంగా వెనుకబడి ఉన్నారు. ఆర్థికంగా వెనుకబడి ఉన్న బ్రాహ్మణ సోదరులు అనేక రంగాలలో అతి తక్కువ వేతనాలతో పనిచేస్తూ కుటుంబ పోషణ చేసుకోలేక పలు ఇబ్బందులకు గురవుతున్నారు. సొంత గృహాలు లేని అనేకమంది బ్రాహ్మణులు ఇంటి అద్దెలు చెల్లించలేక ఇబ్బందులు పడుతున్న మధ్యతరగతి బ్రాహ్మణ కుటుంబాలకు ప్రభుత్వం ముందుకు వచ్చి బ్రాహ్మణులకు ఇందిరమ్మ ఇండ్లు నిర్మించి ఇవ్వాలి. అతి తక్కువ సంపాదనతో కుటుంబ పోషణ చేసుకుంటున్న పురోహితులు, అర్చకులు, ప్రైవేట్ స్కూల్స్ ఉపాధ్యాయులు, బోధనేతర సిబ్బంది, వంట బ్రాహ్మణులు, మొదలగు ఆర్థికంగా వెనుకబడిన వారికి పెన్షన్లు కూడా మంజూరు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం పై ఉన్నదని బ్రాహ్మణ సంఘాల వారు కోరుతున్నారు.

ముఖ్యంగా బ్రాహ్మణ కార్పొరేషన్ ఏర్పాటు చేసి ఈ కార్పొరేషన్ కు ప్రతి ఏటా బడ్జెట్లో500 కోట్ల రూపాయలు కేటాయించి ఆర్థికంగా వెనుకబడిన బ్రాహ్మణ సమాజ అభివృద్ధికి, సంక్షేమ కార్యక్రమాలకు ఖర్చు చేయాలని గాయత్రి బ్రాహ్మణ సేవా సంఘం రాష్ట్ర అధ్యక్షులుడ బ్రాహ్మణ పురోహిత సంఘం అధ్యక్షులైన రామావఝుల. రవికుమార్ రాష్ట్ర ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు.

రాజకీయ పార్టీలలో ఉన్న బ్రాహ్మణ ప్రజాప్రతినిధులు, బ్రాహ్మణ నేతలు ఇందుకు కృషి చేయాలని బ్రాహ్మణ సంఘాలు కోరుతున్నాయి.

సర్వేజనా సుఖినోభవంతు

# పెద్దవీడు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం: మహేందర్ రెడ్డి హాస్పిటల్ సేవా కార్యక్రమం

**పెద్దవీడు, భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 13:**





రంగారెడ్డి జిల్లా షాబాద్ మండలం

పెద్దవీడు గ్రామంలో శనివారం ఉచిత వైద్య శిబిరాన్ని నిర్వహించారు. మహేందర్ రెడ్డి హాస్పిటల్ యాజమాన్యం మరియు వైద్య బృందం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఈ హెల్త్ క్యాంప్‌కు గ్రామస్థుల నుండి విశేష స్పందన లభించింది.వైద్య పరీక్షలు శిబిరానికి విచ్చేసిన వృద్ధులు, మహిళలు మరియు గ్రామస్థులకు నిపుణులైన వైద్యులు జనరల్ చెకప్ చేశారు.ఉచిత సేవలు రోగులకు అవసరమైన ప్రాథమిక చికిత్సతో పాటు, ఆరోగ్య సూచనలు మరియు సలహాలను డాక్టర్లు అందించారు.ఈ కార్యక్రమంలో మహేందర్ రెడ్డి హాస్పిటల్ వైద్య బృందం, పారామెడికల్ సిబ్బంది మరియు గ్రామ సర్పంచ్. మరియు గ్రామ ప్రముఖులు పాల్గొన్నారు.

గ్రామాల్లోని పేద ప్రజలకు వైద్య సేవలను చేరువ చేయాలనే ఉద్దేశంతో ఈ శిబిరాన్ని ఏర్పాటు చేసినట్లు నిర్వాహకులు తెలిపారు. తమ గ్రామంలోనే ఇలాంటి వైద్య సదుపాయం కల్పించినందుకు పెద్దవీడు గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.

# నిఘా నీడలో మహాజాతర -- 175 సీసీ కెమెరాలతో కట్టుదిట్టమైన పర్యవేక్షణ

**భారతీయ వెలుగు రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14**



వేములవాడ

మహాశివరాత్రి జాతర సందర్భంగా జిల్లా పోలీసు యంత్రాంగం విస్తృతంగా భద్రతా ఏర్పాట్లు చేపట్టారు. ఆలయ ప్రాంగణంతో పాటు పట్టణ కేంద్రంలోని కీలక ప్రాంతాల్లో మొత్తం 175 సీసీ కెమెరాలను ఏర్పాటు చేశారు.ఈ కెమెరాలను కమాండ్ కంట్రోల్ సెంటర్‌కు అనుసంధానం చేసి జాతర ప్రాంగణం ట్రాఫిక్ రద్దీ, క్యూలైన్లు పార్కింగ్ ప్రదేశాలపై నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు ఎక్కడైనా ఇబ్బందులు తలెత్తిన వెంటనే కమాండ్ కంట్రోల్ నుండి వైర్లెస్ సెట్ ద్వారా సంబంధిత సిబ్బందికి సమాచారాన్ని చేరవేస్తున్నారు

భక్తులు ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వామి వారి దర్శనం చేసుకునేలా, అలాగే అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా పోలీసులు అప్రమత్తంగా విధులు నిర్వహిస్తున్నారు.

# శ్రీ పశుపతినాథ్ దేవస్థానం దశమ వార్షికోత్సవ వేడుకలు ఘనంగా ప్రారంభం





●ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్

●ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి

**ఎల్కతుర్తి, ఫిబ్రవరి 14 భారతీయ వెలుగు**

హనుమకొండ జిల్లా ఎల్కతుర్తి మండలం వల్భాపూర్ గ్రామంలోని శ్రీ పశుపతినాథ్ దేవస్థానంలో దశమ వార్షికోత్సవ వేడుకలు భక్తి శ్రద్ధలతో ఘనంగా ప్రారంభమయ్యాయి.

ఈ సందర్భంగా ఆలయ అర్చకులు శ్రీ సదానిరంజన్ సిద్ధాంతి మాట్లాడుతూ స్వామివారి కృపతో ఉత్సవాలు విజయవంతంగా ప్రారంభమయ్యాయని తెలిపారు.ఉదయం నుంచే స్వామివారికిపంచామృతాభిషేకం సహిత రుద్రాభిషేకాలు, రుద్ర హోమం కార్యక్రమంలో విజయ భావనారుషి, సుశీల రత్నాకర్ రావు దంపతులు నిర్వహించారు. అనంతరం తీర్థప్రసాద వితరణ చేసి భక్తులకు అన్నప్రసాదం, అన్నదానం నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా గ్రామ సర్పంచ్ శ్వేతా శ్రీనివాస్ హాజరై ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ చైర్మన్ గంజి భావన ఋషి,కమిటీ సభ్యులు, ఉప సర్పంచ్ అంబల అనిల్ కుమార్,గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తమ మొక్కులు చెల్లించుకున్నారు.

వేడుకలు ఆధ్యాత్మిక వాతావరణంలో భక్తుల హర్షధ్వానాల మధ్య ముగిశాయి.

# ఎల్కతుర్తి మండలం బావుపేటలో కాంగ్రెస్ పార్టీ సంబరాలు

**ఎల్కతుర్తి ఫిబ్రవరి 14 భారతీయ వెలుగు**



ఎల్కతుర్తి మండలం బావుపేట గ్రామంలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా విజయ సంబరాలు నిర్వహించారు. రాష్ట్రవ్యాప్తంగా జరిగిన స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ 80 మున్సిపాలిటీలలో మరియు నాలుగు కార్పొరేషన్లలో విజయం సాధించిన నేపథ్యంలో పార్టీ నాయకులు, కార్యకర్తలు ఉత్సాహంగా సంబరాలు చేసుకున్నారు.గ్రామంలో కార్యకర్తలు ఒకరికి ఒకరు స్వీట్లు పంచుకొని, బాణాసంచా పేల్చుతూ ఆనందం వ్యక్తం చేశారు. పార్టీ జెండాలను ఎగురవేస్తూ నినాదాలు చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ప్రజలు కాంగ్రెస్ పార్టీ పట్ల నమ్మకం ఉంచి విజయం కట్టబెట్టారని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ దాట్ల రాముడు, ఉప సర్పంచ్ మేకల బాబు తదితరులు పాల్గొన్నారు. వారు మాట్లాడుతూ ప్రజా సంక్షేమమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని, ప్రజల ఆశలు నెరవేర్చేందుకు కృషి చేస్తామని తెలిపారు.

కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో పార్టీ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు పాల్గొని విజయోత్సాహాన్ని పంచుకున్నారు.

# మార్చి 28న గాయత్రి నగర్ సంఘ ఎన్నికలు

**మల్కాజిగిరి14 ఫిబ్రవరి (భారతీయ వెలుగు న్యూస్):**




మల్కాజ్‌గిరి నియోజకవర్గం, మౌలాలి డివిజన్ పరిధిలోని గాయత్రి నగర్ సంక్షేమ సంఘం కొత్త కమిటీ ఎన్నికల నిర్వహణకు సంబంధించి కమిటీ ప్రెస్ రీలీజ్ విడుదల చేసింది. సంఘం అధ్యక్షుడు కాంటేకర్ మహేష్ తెలిపారు.సంఘం నిర్వహణ కమిటీ ఎన్నికల నిమిత్తం ఫిబ్రవరి 12, 2026న ఎన్నికల నోటిఫికేషన్ జారీ చేయబడిందని తెలిపారు. ఫిబ్రవరి 19, 2026 ఉదయం 10 గంటల నుంచి సాయంత్రం వరకు నామినేషన్ల స్వీకరణ, పరిశీలన, ఉపసంహరణ తదితర ప్రక్రియలు నిర్వహించనున్నట్లు వెల్లడించారు.

మార్చి 28వ తేదీన ఎన్నికలు నిర్వహించి అదే రోజు ఓట్ల లెక్కింపు చేపట్టి ఫలితాలు ప్రకటించనున్నట్లు తెలిపారు.కుల, మత, ప్రాంతీయతకు అతీతంగా సభ్యులందరూ ఎన్నికల్లో పాల్గొని సంఘ అభివృద్ధికి సహకరించాలని అధ్యక్షుడు కాంటేకర్ మహేష్ కోరారు.

# ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజాసేవ చేయడమే నా లక్ష్యం

●వరిగుంతం గ్రామ సర్పంచ్ పుట్లగళ్ల మోహన్

**మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 14, (భారతీయ వెలుగు న్యూస్) :-**



కొల్చారం మండలంలోని వరిగుంతం గ్రామంలోనూతనంగా ఎన్నికైన సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ శనివారం మొట్టమొదటి గ్రామసభ నిర్వహించారు.

సర్పంచ్ మాట్లాడుతూ తాగునీటి సమస్య పారిశుధ్య కార్మికులతో మురికి కాలువలు తీయించడం విద్యుత్ స్తంభాలు వీధిలైట్లు తదితర అంశాలపై సర్పంచ్ పుట్లగళ్ల మోహన్ మాట్లాడారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు అంగన్వాడీ టీచర్లు ఆశ వర్కర్ ఫీల్డ్ అసిస్టెంట్ గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు

# నిజాయితీకి పట్టాభిషేకం.. ప్రజా సేవకు గుర్తింపుగా మాజీ ఎమ్మెల్యే శ్రీ గుమ్మడి నరసయ్యకు గౌరవడాక్టరేట్ తో సత్కారం అభినందనీయం.

**భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి14బ్యూరో చీఫ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా.**



నిస్వార్థ ప్రజా ప్రతినిధి.. ప్రజా పోరాటాల యోధుడు! బడుగు బలహీన వర్గాల ప్రజల ప్రియతమ నేత, నిరాడంబరతకు నిలువుటద్దం!నేటికీ ప్రజా సేవే ఊపిరిగా, ప్రజలే ప్రాణంగా, అభివృద్ధి ధ్యేయంగా నిరంతరం శ్రమిస్తున్న ఇల్లెందు మాజీ ఎమ్మెల్యే, నిజమైన ప్రజానేత గౌరవనీయులు శ్రీ గుమ్మడి నరసయ్య గారు చెన్నైలోని గ్లోబల్ హ్యూమన్ పీస్ యూనివర్సిటీ వారి నుండి గౌరవ డాక్టరేట్ అందుకున్న సందర్భం మనందరికీ గర్వకారణం.”పదవులు రావచ్చు.. పోవచ్చు.. కానీ ప్రజల గుండెల్లో సంపాదించుకున్న స్థానం శాశ్వతం.”ఐదు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలిచినా, సామాన్య రైతులా, సామాన్య ప్రయాణికుడిలా బ్రతుకుతున్న మీ జీవనశైలి నేటి తరానికి ఒక గొప్ప పాఠం. మీకు ఈ గౌరవ డాక్టరేట్ రావడం, ఆ పురస్కారానికే ఒక గౌరవం! ప్రియతమ నాయకునికి ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రజల హృదయపూర్వక అభినందనలు మరియు శుభాకాంక్షలు!

# ముత్యాలమ్మ తల్లికి బోనంతో మొక్కులు చెల్లించుకున్న 5వ వార్డ్ కౌన్సిలర్ శ్రీమతియరగాని సుష్మ మురళి

- యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో 5వ వార్డులో హుజూర్నగర్ పట్టణంలో కాంగ్రెస్ పార్టీ జెండాలతో మోటార్ సైకిల్ ల భారీ ర్యాలీ.
- యరగాని నాగన్న గౌడ్ దంపతులను 5 వార్డు కౌన్సిలర్ దంపతులను ఘనంగా సన్మానించిన వార్డు కమిటీ సభ్యులు.

భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం

తేదీ 14-02-26 శనివారం నాడు ఐదవ వార్డు ప్రజలు ఆశీర్వదించి అమూల్యమైన ఓట్లు వేసి గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలుపుతూ సంతోషంతో హుజూర్ నగర్ పట్టణంలోని ముత్యాలమ్మ తల్లి కి బోనంతో ప్రత్యేక పూజలు చేసి



5వ వార్డు కౌన్సిలర్ యరగాని సుష్మ దంపతులు మొక్కులు చెల్లించుకున్నారు. 5 వ వార్డు బూత్ కమిటీ సభ్యులు ముత్యాలమ్మ తల్లికి కొబ్బరికాయలు కొట్టి ప్రార్థించి యరగాని నాగన్న గౌడ్ దంపతులను 5వ వార్డు కౌన్సిలర్ గా విజయం సాధించిన యరగాని సుష్మ మురళి దంపతులను శాలువాలు కప్పి పూలమాలలు వేసి స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. ఐఎన్టీయూసీ ప్రధాన కార్యదర్శి యరగాని నాగన్న గౌడ్ ఆధ్వర్యంలో కాంగ్రెస్ జెండాలు చేత బూని ముత్యాలమ్మ గుడి దగ్గర నుంచి మోటర్ సైకిళ్లపై భారీ ర్యాలీ సుందరయ్య నగర్ సాయిబాబా థియేటర్ రోడ్డు మంత్రిగారి నివాసం ఇందిరా చౌక్ మెయిన్ రోడ్ గ్రంథాలయం బజార్ గుండా కాంగ్రెస్ పార్టీ కార్యాలయం వరకు కొనసాగింది. ప్రధాన సెంటర్లలో



బాణాసంచా కాల్చారు. తెలంగాణ రాష్ట్రంలో మున్సిపాలిటీ కార్పొరేషన్ల ఎన్నికలలో సూర్యాపేట జిల్లాలో హుజూర్నగర్ నియోజకవర్గంలో మున్సిపాలిటీలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు అధిక శాతం విజయం సాధించడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో డిసిసి మాజీ ఉపాధ్యక్షులు షేక్ మహమ్మద్ మన్సూర్ అలీ పిఏసిఎస్ మాజీ అధ్యక్షులు యరగాని శ్రీనివాస్ బూత్ కమిటీ సభ్యులు తోట యల్లయ్య శీలం సైదులు సోము శ్రీనివాస్ రెడ్డి యరగని సత్యం యరగాని సురేష్ పిట్టల రవి మద్దం పవన్ శీలం నవీన్ ములకలపల్లి టోని మామిడి వీరబాబు శీలంరాంబాబు తురక విక్రం జి సాయి షేక్ మంజూర్ అహ్మద్ 5 వ వార్డు మహిళలు పాల్గొన్నారు.

# ఎల్కతుర్తిలో శివాలయంలో మహాశివరాత్రి పండుగ ఏర్పాట్లు



- భక్తులు అధిక సంఖ్యలో పాల్గొనాలని అర్చకుల విజ్ఞప్తి

ఎల్కతుర్తి పిబ్రవరి 14 భారతీయ వెలుగు

ఎల్కతుర్తి మహాశివరాత్రినీ పురస్కరించుకుని ఎల్కతుర్తి శివాలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించేందుకు ఆలయ అధికారులు విస్తృత ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా ఆలయ అర్చకులు రవి మాట్లాడుతూ పర్వదినాన భక్తులకు శాస్త్రోక్తంగా అన్ని సేవలను నిర్వహించనున్నట్లు తెలిపారు. ఆదివారం ఉదయం నుంచే స్వామివారికి ప్రత్యేక



అర్చనలు, రుద్రాభిషేకాలునిర్వహించబడతాయి. మధ్యరాత్రి లింగోత్పత్తి సమయాన మహాపూజలను అత్యంత భక్తిశ్రద్ధలతో జరిపి, భక్తులకు ప్రత్యేక దర్శన సౌకర్యం కల్పించనున్నట్లు వెల్లడించారు. సోమవారం ఉదయం మహాభిషేకం, అలంకరణ, మహా మంగళహారతి కార్యక్రమాలు వైభవంగా జరుగుతాయని తెలిపారు. ఈ పర్వదినాన ఉపవాసం, జాగరణ, శివనామస్మరణ చేయడం ద్వారా అపారమైన పుణ్యఫలాలు లభిస్తాయని అర్చకులు నందనం రవి పేర్కొన్నారు. స్వామివారి దర్శనం చేసుకుంటే పాపక్షయం, ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు సిద్ధిస్తాయని వివరించారు. భక్తుల రాకను దృష్టిలో ఉంచుకుని తాగునీరు, క్యూలైన్లు, ప్రత్యేక దర్శన ఏర్పాట్లు పూర్తిచేసినట్లు తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి ఆశీస్సులు పొందాలని ఆలయ అర్చకులు కోరారు.

# ఎడుపాయల జాతరకు భారీ పోలీసు బందోబస్తు...

- -ఎడుపాయల జాతరలో సీసీటీవీ నిఘా, కంట్రోల్ రూమ్ ఏర్పాటు... క్యూలైన్లు, పార్కింగ్ నిబంధనలు పాటించాలి.
- -రాత్రంతా ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పోలీసుల నిఘా...
- -భక్తులు పోలీసుల సూచనలు పాటించాలి..
- -మెదక్ జిల్లా ఎస్పీ. డి. వి. శ్రీనివాస రావు ఐపీఎస్...

మెదక్ జిల్లా, ప్రతినిధి, ఫిబ్రవరి 14( భారతీయ వెలుగు న్యూస్):-

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ఈ నెల 15 నుండి 17 వరకు మూడు రోజుల పాటు జరుగనున్న ఏడుపాయల వనదుర్గ మాత జాతరకు వచ్చే లక్షలాది భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా పటిష్టమైన పోలీసు బందోబస్తు ఏర్పాటు చేసినట్లు మెదక్ జిల్లా ఎస్పీ డి.వి. శ్రీనివాస రావు



ఐపీఎస్ తెలిపారు. జాతర ప్రాంగణం మొత్తం సీసీటీవీ కెమెరాల నిఘాలో ఉంచడంతో పాటు, భక్తుల భద్రతను దృష్టిలో ఉంచుకొని ప్రత్యేక కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసినట్లు ఆయన వెల్లడించారు. భక్తులు ప్రశాంత వాతావరణంలో దర్శనం చేసుకుని వెళ్లేలా అన్ని ముందస్తు చర్యలు తీసుకున్నట్లు పేర్కొన్నారు. భక్తులు అనుమానాస్పద వస్తువులను తాకవద్దని, పోలీసుల సూచించిన ప్రాంతాల్లోనే వాహనాలను పార్క్ చేయాలని సూచించారు. క్యూ లైన్లు తప్పనిసరిగా పాటించాలని, బారికేడ్లు దాటి ముందుకు రావద్దని, చిన్న పిల్లలు, వృద్ధులు ప్రత్యేక జాగ్రత్తలు తీసుకోవాలని, అత్యవసర పరిస్థితుల్లో డయల్ 100 లేదా సమీప పోలీసు సిబ్బందిని సంప్రదించాలని సూచించారు. విలువైన వస్తువులను జాగ్రత్తగా ఉంచుకోవాలని, గొడవలు లేదా అవాంఛనీయ ఘటనలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని స్పష్టం చేశారు. మహిళల



భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యం ఇస్తూ షీ టీమ్స్, మహిళా పోలీసు సిబ్బంది, మఫ్టీ పోలీసులను మోహరించినట్లు తెలిపారు. రాత్రి వేళల్లో ఫుట్ పెట్రోలింగ్, మఫ్టీ పార్టీలు, క్యూఆర్టీ టీమ్స్ ద్వారా నిరంతర నిఘా కొనసాగుతుందని చెప్పారు. ఈ బందోబస్తులో ఒక అదనపు ఎస్పీ, 4 డీఎస్పీలు, 19 సీఐలు, 66 ఎస్ఐలు, 150 ఏఎస్ఐలు/హెడ్ కానిస్టేబుళ్లు, 220 కానిస్టేబుళ్లు, 120 మహిళా పోలీసులు, 266 హోంగార్డులు సహా సుమారు 900 మంది అధికారులు, సిబ్బంది విధులు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.
భక్తులు పోలీసుల సూచనలు పాటిస్తూ సహకరించి మహాశివరాత్రి జాతరను శాంతియుతంగా నిర్వహించుకోవాలని జిల్లా ఎస్పీ కోరారు.
ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ మహేందర్, డియస్పి లు ప్రసన్న కుమార్, నరేందర్ గౌడ్, రంగా నాయక్, సీఐ లు, ఎసై లు సిబ్బంది ఉన్నారు

# ఓటర్ల ఆగ్రహ జ్వాలలతో కదిలిన కుర్చీ పీఠాలు

- అహంకారమే వారి ఓటమికి దారితీసిందా..?

భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 ఫిబ్రవరి

హుజురాబాద్ నియోజకవర్గం లో ఇటీవల జరిగిన మున్సిపల్ ఎన్నికల లో ఓటర్లు తీవ్ర ఆగ్రహ జ్వాలలతో తుది తీర్పు వెలివర్చారు. భారత రాజ్యాంగం అందించిన "ఓటు" అనే వజ్రాయుధంతో హేమాహేమీలను వారి పీఠాలను పక్కన పెట్టించడం జమ్మికుంట, హుజురాబాద్ మండలాలలో చర్చినీయాంశంగా మారింది. వివిధ రాజకీయ పార్టీలను మారుస్తూ.. రాజకీయ కుర్చీల కోసం సకల ప్రయత్నాలు చేసిన మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కరీంనగర్ కనుమల్ల విజయ, జమ్మికుంట మాజీ మున్సిపల్ చైర్మన్ తక్కళ్లపల్లి రాజేశ్వర్ రావు తదితరులు మున్సిపల్ ఎన్నికలలో ఓటమిని చవిచూశారు. ఓటర్లు తమ



తక్కళ్ల పల్లి రాజేశ్వర్ రావు మాజీ జమ్మికుంట మున్సిపల్ చైర్మన్



మాజీ జిల్లా పరిషత్ చైర్మన్ కనుమల్ల విజయ

ఓటు హక్కును సద్వినియోగ పరుచుకొని జమ్మికుంటలో మార్పులు కోరుకున్నారు. వీరితో పాటుగా మాజీ మున్సిపల్ చైర్మన్ పోడేటి రామస్వామి, దేశిని కోటి, పొనగంటి మల్లయ్య తదితరులు కూడా ఓటర్ల అగ్రహంతో ఓటమిపాలు కావడం విశేషం. రాజకీయ ఉనికి కోసం దాదాపు 3 రాజకీయ పార్టీలను మారుస్తూ.. తనదైన శైలిలో పదవిలో కొనసాగడం తో వారి అహంకారానికి ఓటర్లు చెక్కుపెట్టారు.

# మైనార్టీకి వైస్ చైర్మన్ పదవి

- బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు

కోరుట్ల నియోజకవర్గం భారతీయ వెలుగు న్యూస్ మెట్ పల్లి: ఫిబ్రవరి 14

మున్సిపల్ చైర్మన్ ఎన్నికకు తమతో సహకరించిన మైనార్టీ అభ్యర్థికి వైస్ చైర్మన్ పదవిని ఇస్తామని బీజేపీ రాష్ట్ర నాయకులు డాక్టర్ రఘు స్పష్టం చేశారు. గత రెండు రోజుల క్రితం విడుదలైన మున్సిపల్ ఎన్నికల ఫలితాల్లో బీజేపీ అభ్యర్థులు మెజార్టీ స్థానాలు కైవసం చేసుకున్న సందర్భంగా పట్టణంలోని పార్టీ కార్యాలయంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పార్టీ అభ్యర్థుల గెలుపుతో మెట్ పల్లికి పూర్వ వైభవం వచ్చిందన్నారు. మెట్ పల్లి పట్టణంలో మైనారిటీలకు వైస్ చైర్మన్ ఇస్తామని చెప్పారు. ఇప్పటివరకు ఇతర ఏ



పార్టీ కూడా మైనారిటీలకు వైస్ చర్మన్ పదవి ఇస్తామని చెప్పలేదని అన్నారు. స్వతంత్ర అభ్యర్థులుగా గెలిచిన మైనారిటీ కౌన్సిలర్లు టచ్ లో ఉన్నారని తెలిపారు. ధర్మపురి అరవింద్ నేతృత్వంలో మైనార్టీ కౌన్సిలర్ అభ్యర్థులకు వైస్ చైర్మన్ ఇస్తామని మాకు ఆదేశాలు ఇచ్చారన్నారు. మెట్ పల్లి పట్టణంలో 26 వార్డులకు 14 వార్డులు గెలుస్తాం అనుకున్నామని, కానీ పది స్థానాలు కైవసం చేసుకున్నామన్నారు. బీజేపీ గతంలో మెట్ పల్లికి కంచుకోటగా ఉందని, ఇక్కడి నుండి సీనియర్ నాయకులు చెన్నమనేని విద్యాసాగర్ 4 సార్లు ప్రాతినిధ్యం వహించారని గుర్తు చేశారు. తెలంగాణ ఉద్యమంలో తెలంగాణ వాదం ఉన్నప్పుడు రెండు దఫాలు కోరుట్ల నియోజకవర్గ వర్గ ప్రజలు బీఆర్ఎస్ కు మొగ్గు చూపారని, ఇప్పుడు మళ్లీ బీజేపీకి ప్రజలు మొగ్గు చూపుతున్నారన్నారు. మెట్ పల్లి మున్సిపల్ చైర్మన్ పదవిని సొంతం చేసుకోవడానికి తాము సిద్ధంగా ఉన్నామన్నారు. నిజామాబాద్ ఎంపీ ధర్మపురి అరవింద్ ఆధ్వర్యంలో మెట్ పల్లిని స్మార్ట్ సిటీగా మార్చుకోవడానికి అవసరమైన ప్రణాళికతో ముందుకు వెళ్తామన్నారు. తెలంగాణలో మార్పు మెట్ పల్లి నుంచే మొదలయిందని, త్వరలోనే తెలంగాణ వ్యాప్తంగా బీజేపీ హవా ఉంటుందని పేర్కొన్నారు. ఈ సమావేశంలో బీజేపీ మెట్ పల్లి ఎన్నికల ఇంచార్జీ అమ్డాపూర్ రాజేష్, పోలీస్ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి



ఎల్ హెచ్ పి ఎస్ ఆధ్వర్యంలో రేపు ఉదయం 9 గంటలకు హుజూర్ నగర్ లో ఉన్న వర్తక సంఘం భవన్ నందు గిరిజన లంబాడి బంజారా ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా కామాచికుంట తండా గ్రామ సర్పంచ్ ధరావత్ గోవిందు నాయక్, గారికి ఆహ్వాన పత్రిక అందించడం



జరిగింది. భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 15 సూర్యాపేట జిల్లా హుజూర్నగర్ నియోజకవర్గం ఆర్సి రిపోర్టర్ అల్వాల రవిఈ కార్యక్రమంలో ఎల్ హెచ్ పి ఎస్ జాతీయ అధికార ప్రతినిధి బానోతు వెంకట్ రామ్ నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ సూర్యాపేట జిల్లా అధ్యక్షులు మాలోతు నాగు నాయక్, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా నాయకులు బీటెక్ సైదా నాయక్,

# జనసముద్రంగా మారిన జమ్మికుంట చౌరస్తా



- మహాశివరాత్రి వేల ఉపవాస దీక్ష కు వేళాయె..

భారతీయ వెలుగు జమ్మికుంట (టౌన్) న్యూస్ ప్రతినిధి: 14 ఫిబ్రవరి

జమ్మికుంట పట్టణంలో సాయంత్రం వేళ జన సముద్రంగా మారడంతో ట్రాఫిక్ కు చాలా ఇబ్బందికరంగా మారింది. మొన్నటి వరకు మున్సిపల్ ఎన్నికల్లో ఉన్న ఓటర్లు, ప్రజలు నేడు మహా శివరాత్రి పండుగ వైపు దృష్టి మళ్లించారు. ఉపవాస దీక్ష నిమిత్తమై నిత్యావసర సరుకుల కోసం వచ్చిన జనంతో షాపులు కిటకిటలాడాయి. మహాశివరాత్రి సందర్భంగా మహిళలు ఉపవాసం చేసే ఆనవాయితీ ఉన్న విషయం విధితమే. పూలు, పండ్లు, కందగడ్డ తదితర సరుకుల కొనుగోలు నిమిత్తమై షాపుల ముందు జనం బార్లు తీరారు. శివరాత్రి వేళ ఉపవాస దీక్ష చేపడితే అన్ని మంచే జరుగుతాయనే భరోసాతో మహిళలు పూజలో నిమగ్నం అయ్యే దిశగా అడుగులు వేయడానికి సిద్ధముగా ఉన్నారు. ఉపవాస దీక్ష అనంతరం గంగ స్నానం నిమిత్తమై కుటుంబ సమేతంగా జమ్మికుంట నుండి ఓదెల, మంచిర్యాల, బెల్లంపల్లి తదితర పట్టణాలకు వెళ్లే సాంప్రదాయాలు ఉన్నాయి.



# క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు,

- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్,

భారతీయ వెలుగు న్యూస్ మంచిర్యాల జిల్లా ప్రతినిధి ఫిబ్రవరి 14, 2026:

క్రీడల ద్వారా నాయకత్వ లక్షణాలు అలవాడతాయని మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శనివారం మంచిర్యాల జిల్లా కేంద్రంలోని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ మైదానంలో కొనసాగుతున్న సి. ఎం. కప్ 2025 పోటీలకు మంచిర్యాల జిల్లా యువజన క్రీడా సేవల అధికారి గుర్రాల హనుమంత రెడ్డి, జిల్లా మైనారిటీ సంక్షేమ శాఖ అధికారి నీరటి రాజేశ్వరి అధికారులు, క్రీడాకారులతో కలిసి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మాట్లాడుతూ గ్రామీణ స్థాయి నుండి యువతలో దాగి ఉన్న క్రీడా నైపుణ్యతను వెలికి తీసేందుకు ప్రభుత్వం సి. ఎం, కప్ క్రీడా పోటీలను నిర్వహిస్తుందని తెలిపారు. క్రీడల ద్వారా శారీరక, మానసిక ఆరోగ్యం కలుగుతుందని, క్రీడలతో ప్రశాంతత అలవాటు అవుతుందని తెలిపారు. నాయకత్వ లక్షణాలతో టీం వర్క్ ప్రాధాన్యత తెలుస్తుందని, కలిసి పని చేయడంతో



ఏదైనా సాధించవచ్చు తెలిపారు. క్రీడలలో గెలుపు, ఓటములు సామాన్యమని, క్రీడా స్ఫూర్తితో ఆటలలో పాల్గొనాలని తెలిపారు. ఒకసారి ప్రయత్నించి రాలేదు అని నిరుత్సాహపడకుండా సాధించే వరకు ఫలితం ఆశించకుండా ప్రయత్నిస్తూనే ఉండాలని తెలిపారు. సి.ఎం. పోటీలలో భాగంగా గ్రామీణ, మండల, నియోజకవర్గస్థాయి స్థాయి పోటీలను పూర్తి చేసుకుని జిల్లా స్థాయి పోటీలను నిర్వహించడం జరుగుతుందని, ఈ పోటీలలో గెలుపొందిన క్రీడాకారులు రాష్ట్ర స్థాయి ఆటల పోటీలలో పాల్గొంటారని తెలిపారు. ఈ పోటీలకు జిల్లాలోని మంచిర్యాల, చెన్నూర్, బెల్లంపల్లి నియోజకవర్గాల



నుండి దాదాపు 400 మంది క్రీడాకారులు హాజరయ్యారని, అథ్లెటిక్స్, బాస్కెట్బాల్, జిమ్నాస్టిక్స్, రూలర్ స్కేటింగ్, స్విమ్మింగ్, రెజ్లింగ్, సైక్లింగ్ క్రీడాంశాలలో పోటీలు నిర్వహించడం జరిగిందని తెలిపారు. ఎన్నికల సమయంలో సిబ్బంది సహకారం తక్కువగా ఉన్నప్పటికీ జిల్లాలో క్రీడా పోటీలను విజయవంతంగా నిర్వహించడం అభినందనీయమని తెలిపారు. ఒలంపిక్స్ లో తెలంగాణ రాష్ట్రం నుండి పాల్గొని పథకాలు సాధించాలని ఆకాంక్షించారు. క్రీడల కోటాలో ఉద్యోగ అవకాశాలు కూడా సాధించవచ్చు అని, క్రీడాకారులు ఏకాగ్రతతో శిక్షణ పొంది క్రీడలలో రాణించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, వివిధ క్రీడ సంఘాల ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

భారతీయ వెలుగు
జాతీయ తెలుగు దిన పత్రిక
ఆదివారం ఫిబ్రవరి 15, 2026

# మొయినాబాద్ రాజకీయాల్లో హైడ్రామా: తాజా పరిణామాలు

**మొయినాబాద్ మున్సిపల్ భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 13 , చేవెళ్ల నియోజకవర్గం ఇంచార్జీ**

క్యాంప్ రాజకీయాల కలకలం చైర్మన్ పీఠం దక్కించుకోవడానికి అవసరమైన మ్యాజిక్ ఫిగర్ ఏ పార్టీకి లేకపోవడంతో, గెలిచిన కౌన్సిలర్లను కాపాడుకోవడానికి బీఆర్ఎస్ ఇప్పటికే 'క్యాంప్' రాజకీయాలకు తెరలేపినట్లు తెలుస్తోంది. అల్లం శ్రీనివాస్ రెడ్డి ఆరోపిస్తున్నట్లుగా, కాంగ్రెస్ నాయకుల ప్రలోభాలకు గురికాకుండా తమ కౌన్సిలర్లను సురక్షిత ప్రాంతాలకు తరలించే యోచనలో బీఆర్ఎస్ నాయకత్వం ఉన్నట్లు సమాచారం. మున్సిపల్ చైర్మన్ ఎన్నికలో ఎమ్మెల్యేలు, ఎంపీల ఎక్స్-అఫీషియో ఓట్లు కీలకం కానున్నాయి. ప్రస్తుతం స్థానిక ఎమ్మెల్యే కాలే యాదయ్య బీఆర్ఎస్‌లో ఉన్నప్పటికీ, ఆయన



మద్దతు ఎవరికి ఉంటుందనేది ఇప్పుడు పెద్ద సస్పెన్స్‌గా మారింది. ఒకవేళ కాలే యాదయ్య కాంగ్రెస్‌కు అనుకూలంగా ఓటు వేస్తే, చైర్మన్ ఎన్నిక సమీకరణాలు పూర్తిగా మారిపోయే అవకాశం ఉంది. ఈ ఎన్నికల్లో గెలిచిన స్వతంత్ర అభ్యర్థులు ఇప్పుడు 'కింగ్ మేకర్స్'గా మారారు. కాంగ్రెస్ మరియు బీఆర్ఎస్ రెండు పార్టీలు కూడా వీరిని తమ వైపు తిప్పుకోవడానికి రహస్య చర్చలు జరుపుతున్నట్లు వార్తలు వస్తున్నాయి. రాష్ట్ర ఎన్నికల సంఘం షెడ్యూల్ ప్రకారం, ఫిబ్రవరి 16న కొత్తగా ఎన్నికైన కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం ఉంటుంది. అదే రోజు మధ్యాహ్నం చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక జరగనుంది. అప్పటి వరకు ఈ ఉత్కంఠ కొనసాగేలా కనిపిస్తోంది.

అల్లం శ్రీనివాస్ రెడ్డి విమర్శల నేపథ్యం

కాంగ్రెస్ నుండి బీఆర్ఎస్‌లో చేరిన అల్లం శ్రీనివాస్ రెడ్డి, ఇప్పుడు తన పాత పార్టీపైనే తీవ్ర స్థాయిలో విరుచుకుపడుతున్నారు. "కిడ్నాప్ రాజకీయాలు" అనే పదాన్ని ఉపయోగించడం ద్వారా ఆయన ఓటర్లలో కాంగ్రెస్ పట్ల వ్యతిరేకతను పెంచే ప్రయత్నం చేస్తున్నారు. ముఖ్యంగా ఎమ్మెల్యే కాలే యాదయ్య మౌనాన్ని ఆయన ప్రశ్నించడం వెనుక, పార్టీ కేడర్‌లో ధైర్యం నింపే ఉద్దేశం కనిపిస్తోంది.

# రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపికైన సిఓఇ అలుగునుర్ విద్యార్థినులు

**కరీంనగర్(భారతీయ వెలుగు న్యూస్):**

రీజినల్ స్పోర్ట్స్ స్కూల్ కరీంనగర్ జిల్లా కేంద్రంలో 14వ తేదిన నిర్వహించిన జిల్లా స్థాయి కరాటె పోటిలో సిఓఇ అలుగునుర్ విద్యార్థినులు అండర్ 53 కేజీ విభాగంలో కార్యటగిరిలో జాదవ్ హాసిని ప్రథమ స్థానం, ఎల్.నందిని రెండవ స్థానంలో గెలుపొందినారు, జాదవ్ హసిని రాష్ట్ర స్థాయికి ఎన్నిక కాబడినది. అండర్ 54 కేజీ క్యాటగిరిలో కొమిరె లాస్యప్రియ ప్రథమ స్థానంలో గెలుపొందింది. మరియు సిఎం కప్ రాష్ట్రస్థాయికి ఎన్నికయ్యారు. ఇదే రొజున అంబెడ్కర్ స్టేడియంలో నిర్వహించిన బాల్ బాడ్ మింటన్ లో గౌరిప్రియ, అమృత, రమ్యశ్రీ రాష్ట్ర స్థాయికి ఎన్నికయ్యారు. మెడల్స్ పొందిన వారిని



జోనల్ ఆఫీసర్ ప్రత్యుష గారు. సీనియర్ వైస్ ప్రిన్సిపాల్ మాధవి విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా పాఠశాల అధ్యాపక బృందం గెలుపొందిన విద్యార్థులను, పిఈటి అరుణను, కరాటే మాస్టర్ అయిలయ్యను అభినందించారు.

# ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు

- ●స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మరియు సెలబ్రేషన్స్
- ●కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ జిల్లా లో
ప్రభుత్వ బాలికల జూనియర్ కళాశాల మహబూబాబాద్ నందు స్పోర్ట్స్ అండ్ కల్చరల్ మరియు సెలబ్రేషన్స్ కళాశాల ప్రిన్సిపాల్ పొక్కుల సదానందం అధ్యక్షతన ఘనంగా నిర్వహించడం జరిగింది.

ఈ సందర్భంగ ప్రిన్సిపల్ మాట్లాడుతూ కళాశాలలో 2025 26 సంవత్స సంవత్సరంలో దాదాపు 560 మంది విద్యార్థులతో విద్యా సంవత్సరం ఏ విధమైన ఒడిదుడుకులు లేకుండా అనేక వసతులు కల్పించి ప్రతిరోజు ఉదయం సాయంత్రం స్టడీ అవర్స్ నిర్వహిస్తూ ఆల్మానిక్ ఆధారంగా తరగతుల బోధన నిర్వహిస్తూ, అన్ని రకాల పరీక్షలలో విద్యార్థులు రాణించేలా సంసిద్ధం చేశామని, గత సంవత్సరంలో కళాశాల విద్యార్థులు రాష్ట్రస్థాయి మార్కులు సాధించార ని ఈ సంవత్సరం కూడా అన్ని గ్రూపులలోని విద్యార్థులు ర్యాంకులను సాధిస్తారని ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

ముఖ్య అతిథిగా విచ్చేసిన డి.ఐ ఈ.ఓ సిహెచ్ మదర్ గౌడ్ మాట్లాడుతూ మహబూబాద్ జిల్లాలోని ఒక గౌరవప్రదమైన విద్యార్థుల సంఖ్యతో అత్యుత్తమ




ఫలితాలతో ముందున్న కళాశాల ఈ బాలికల కళాశాలని, దీనికోసం కఠోరంగా శ్రమిస్తున్న ప్రిన్సిపల్ పొక్కుల సదానందాన్ని, అధ్యాపక బృందాన్ని అభినందించారు, వారు చేస్తున్న కృషికి మీరు మంచి రిజల్ట్ తీసుకొస్తేనే సార్థకత ఉంటుందని ఉన్న సమయాన్ని వృధా చేయకుండా మంచిగా చదువుకొని పరీక్షల్లో ఇబ్బందులు పడకుండా విజయం సాధించాలని ఆశీస్సులు అందజేశారు.

ఈ కార్యక్రమానికి విశిష్ట అతిథిగా విచ్చేసిన జప్రముఖ సైకాలజిస్ట్ గుడిబోయిన పూర్ణచందర్ మాట్లాడుతూ విద్యార్థులు మానసికంగా దృఢంగా ఉన్నప్పుడే ఏ లక్ష్యాన్నైనా సులభంగా సాధిస్తారని ,అందులో ఆడవాళ్లు మానసికంగా చాలా స్ట్రాంగ్ అని, ఎటువంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఎదుర్కొని ముందుకు వెళ్తారని, వెళ్లాలని సూచిస్తూ ప్రతి విద్యార్థి తనను తానే ప్రేమించుకుంటూనే , తల్లిదండ్రులను మాత్రమే ప్రేమించాలని , సంబంధం లేని వ్యక్తులు ప్రేమ చూపినట్లు మాత్రమే నటిస్తారని , అది నిజమైన ప్రేమ కాదని, ప్రేమల వల్ల జీవితాన్ని ఆగం చేసుకోవద్దని సూచించారు. విద్యార్థులందరూ పాజిటివ్గా ఆలోచించాలని, మన ఆలోచనలన్నీ పాజిటివ్గా మొలచుకొని జీవితంలో రాణించాలని, ప్రపంచంలో విజేతలుగా నిలిచిన వారందరూ హార్డ్‌శ్రమ ద్వారా మాత్రమే విజేతలుగా నిలిచారని ,వారిని ఆదర్శంగా తీసుకొని ,అనవసర విషయాల జోలికి పోకుండా స్వీయ క్రమశిక్షణను పాటించి తల్లిదండ్రుల కలలను సహకారం చేయాలని తెలిపారు. ఇక్కడ ఉన్నత స్థాయిలో ఉన్న వాళ్ళందరూ కూడా గతంలో అనేక ఇబ్బందులకు ఎదురొడ్డు, పోరాడి ఈరోజు గౌరవమైన స్థాయిలో ఇక్కడ మీ ముందు ఉన్నారని, ఒక విజయం వెనుక ఎన్నో పరాజయాల అనుభవాలు ఉన్నాయని, మీరు ఆ విధంగా శ్రమిస్తే భవిష్యత్తులో ఉన్నత స్థితిలో ఉండవచ్చని అన్నారు, ఇంటర్మీ డియట్ స్థాయిలో సరైన మానసిక మరి పక్వత లేక విద్యార్థిని లు ప్రేమ అనే మాయలో చిక్కుకొని జీవితంలో ఘర్షణ వాతావరణం కొని తెచ్చుకుంటారని అలా కాకుండా స్పష్టమైన లక్ష్యాన్ని ఏర్పరచుకొని మంచి అవగాహనతో కష్టపడి విజయం సాధించాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో కళాశాల అధ్యాపకులు కుమార్, గణేష్, సాదికలి ,చొప్పరి శ్రీనివాస్, రియాజ్ రవి కిరణ్, కిరణ్ కుమార్, స్వాతి, భార్గవి, సరిత ,కిరణ్ కుమార్, సురేందర్, నవీన్, స్వరూప సృజన , పూర్ణిమ, శ్రవణ్ కుమార్, భాగ్యలక్ష్మి, లక్ష్మి, సత్యనారాయణ పాల్గొన్నారు

# ఆర్థిక సహాయం అందజేసిన మార్కెట్ చైర్మెన్

**చొప్పదండి(భారతీయ వెలుగు న్యూస్):**




చొప్పదండి పట్టణానికి చెందిన గీత కార్మికుడు పోతుగంటి బుర్ర ఎల్లయ్య గత రెండు రోజుల క్రితం తాడిచెట్టు ఎక్కే క్రమంలో ప్రమాదవశాత్తు మోకు జారడంతో కింద పడిపోయాడు ఆయనకు కుడి భుజం పక్కటెముకలు విరగడం జరిగింది. ఈ విషయం తెలుసుకుని మానవతా హృదయంతో వారి కుటుంబానికి పదివేలు (10,000/-) రూపాయల ఆర్థిక సహాయం అందజేసిన చొప్పదండి మార్కెట్ చైర్మన్ కొత్తూరి మహేష్.

# సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తిలిఉర్సు ఉత్సవాలు ప్రారంభం

హత్నూర మండలం
మండల పరిధిలోని కాసాల గ్రామ శివారులో గలఆర్టీసీ బస్టాండ్ సమీపంలో ఈనెల 17వ తేదీన హజ్రత్ సయ్యద్ ఆబేద్ హుస్సేన్ చిస్తి ఉర్సుఉత్సవాలు ఘనంగా నిర్వహిస్తున్నామని కార్యనిర్వాకులు అన్వర్ తెలిపారు 17వ తేదీన సందల్ ముబారక్ గంధం ఉంటుందని 18వ తేదీన చిరాగ్ దీపారాధన కార్యక్రమం ఉంటుందని అలాగే తర్వాత రోజు 19వ తారీఖున కాత్మా ఖురాన్ జిహారతు పాతియా వంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు



అన్వర్ తెలిపారు ఈ ఉర్సు ఉత్సవాలకు కర్ణాటక హైదరాబాద్ తదితర రాష్ట్రాలతో పాటు వివిధ జిల్లాల నుండి కూడా భక్తులు పాల్గొంటారని తెలిపారు ఈ మూడు రోజులపాటు వచ్చిన భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేశామని నిర్వాహకులు తెలిపారు మూడు రోజులపాటు భక్తులకు రోజు అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేసినట్లు తెలిపారు ఈ ఉత్సవాలకు మండలంలోని వివిధ గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొనలని ఉత్సవాలలో భాగంగా సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు

# కంబాలపల్లి ప్రాథమిక పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవం.

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ జిల్లా లో
కంబాలపల్లి ప్రాథమిక పాఠశాల నందు ఈరోజు ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం నిర్వహించుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొనడం జరిగింది ప్రధానోపాధ్యాయురాలు జి లక్ష్మీ గారు మాట్లాడుతూ ఇటువంటి కార్యక్రమాలు విద్యార్థులలో నాయకత్వ లక్షణాలను పెంపొందుతాయని బాధ్యతాయుత పౌరులుగా తీర్చిదిద్దడంలో విద్యార్థుల్లో క్రమశిక్షణ నెలకొల్పడంలో ఉపయోగకారిగా ఉంటాయని అభిప్రాయపడ్డారు భరత జాతి ఖ్యాతిని పేరు ప్రతిష్టలను పెంపొందించే వారిని సృష్టించేది



ఉపాధ్యాయ వృత్తి అని విద్యార్థిని విద్యార్థులు ఇట్టి కార్యక్రమంలో చురుగ్గా పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎం ఈ ఓ గా సిహెచ్ కనకారాం పాఠశాల ప్రధానోపాధ్యాయురాలుగా బాసంపల్లి సౌమ్య పాల్గొనడం జరిగినది. మండల విద్యాశాఖ అధికారిగా సిహెచ్ కనకారాం విధులు



నిర్వర్తించడం నాకు చాలా ఆనందాన్ని ఇచ్చింది అని భవిష్యత్తులో విద్యార్థులను తీర్చిదిద్దే ఉద్యోగంలో చేరుతానని అన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం ఆవునూరి రవి, ఆర్ రాధిక, ఏ సువర్ణ, సిహెచ్ శ్రీజ , డి కవిత పాల్గొన్నారు.

# పుల్వామా అమరవీరులకు 'న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ' ఘననివాళి

షాద్ నగర్: పుల్వామా ఉగ్రవాదుల ఆత్మాహుతి దాడిలో దేశం కోసం ప్రాణాలర్పించిన వీర జవాన్ల త్యాగాలను స్మరిస్తూ, షాద్ నగర్‌లోని న్యూ పవర్ కుంగ్ ఫు అకాడమీ ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. అకాడమీ మాస్టర్ అహ్మద్ ఖాన్ నేతృత్వంలో కుంగ్ ఫు విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొని అమరవీరులకు నివాళు లర్పించారు.



**ఈ సందర్భంగా మాస్టర్ అహ్మద్ ఖాన్ మాట్లాడుతూ..**

దేశ రక్షణ కోసం ప్రాణాలను సైతం లెక్కచేయకుండా పోరాడిన వీర సైనికుల త్యాగం వెలకట్టలేనిది. వారి శౌర్యం, దేశభక్తి ప్రతి భారతీయుడికి నిరంతరం స్ఫూర్తినిస్తాయి. భరతమాత ముద్దుబిడ్డల బలిదానాన్ని ఈ దేశం ఎప్పటికీ మరువదు.?అమరవీరుల స్మరణార్థం నిర్వహించిన ఈ కార్యక్రమంలో అకాడమీ విద్యార్థులు పెద్ద సంఖ్యలో పాల్గొని, జవాన్ల అమరత్వానికి సెల్యూట్ చేస్తూ అంజలి ఘటించారు.

# అంగరంగ వైభవంగ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాద ఆలయం శివ రాత్రి సందర్భంగా

- ●అంగరంగ వైభవంగా కాశీ విశ్వనాథ ఆలయం విద్యుద్దీపాలతో అలంకరణ
- ●పాత నేరేడ్మెట్ కాశీవిశ్వనాథ ఆలయం

**మల్కాజిగిరి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 14**

నేరేడ్మెట్ శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మల్కాజిగిరి పరిధిలోని శివాలయాలను సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. ఆయా ఆలయ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో ఆలయాలకు రంగులు వేశారు. ఓల్డ్ నేరేడ్మెట్ శ్రీ అన్నపూర్ణ సహిత కాశీ విశ్వనాద ఆలయంలో శివ రాత్రి సందర్భంగా చలువ పందిళ్లు వేయడంతో పాటు ఆలయ ప్రాంగణాన్ని విద్యుద్దీపాలతో తీర్చిదిదరు



విద్యుద్దీపాల అలంకరణలో శివాలయం శనివారం

నుంచి సోమవారం వరకు పలు కార్యక్రమాలను నిర్వహించనున్నారు ఉదయం గణపతి పూజ, అఖండదీపారాధన, మూల విగ్రహానికి ప్రత్యేక అభిషేకం. 15న సుప్రభాత సేవ, అమ్మవారికి ప్రత్యేక పూజలు, మహన్యాస పూర్వక రుద్రాభిషేకాలు, సామూహిక అర్చనలు, లింగోద్భవ సమయంలో పలు రకాల ద్రవ్యాలతో అభిషేకం. 16న తెల్లవారుజామున పార్వతి పరమేశ్వరుల కల్యాణోత్సవం నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు. సీతారాంనగర్లో కొలువు దీరిన అన్నపూర్ణ సహిత కాశి విశ్వేశ్వరస్వామి ఆలయంలో ఆదివారం ఉదయం 4.30గంటలకు మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకంతో ప్రారంభమయ్యే శివరాత్రి వేడుకలు రాత్రి 12గం టలకు లింగోద్భవ దర్శనం, రాత్రి 12. 31 గంటలకు శ్రీ కాశీవిశ్వేశ్వరస్వామి కల్యాణొత్సవంతో ముగుస్తాయని ఆలయ కమిటీ సభ్యులు తెలిపారు.

# రామేశ్వరాలయంలో 'మహా' బందోబస్తు..

## 100 మంది పోలీసులతో భద్రత కట్టుదిట్టం..

## డిసి పి శిరీష రాఘవేందర్

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని షాద్‌నగర్‌లోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన రామేశ్వరం దేవాలయం వద్ద పోలీసులు భారీ భద్రతా ఏర్పాట్లు చేశారు. శనివారం సాయంత్రం డిసిపి మరియు ఏసిపి ఆలయ పరిసరాలను పరిశీలించి, బందోబస్తు విధుల్లో పాల్గొనే పోలీసు సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని మొత్తం 100 మంది పోలీసు సిబ్బందిని



ప్రత్యేకంగా బందోబస్తు విధి నిర్వహణ కోసం నియమించారు. క్యూ లైన్ల నిర్వహణ, ట్రాఫిక్ నియంత్రణ మరియు భక్తులకు ఎటువంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను డిసిపి ఆదేశించారు.ఆలయ పరిసరాల్లో సీసీ కెమెరాల ద్వారా నిరంతరం నిఘా ఉంచుతామని, అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని వారు పేర్కొన్నారు.రేపు తెల్లవారుజాము నుండే భక్తులు భారీగా తరలివచ్చే అవకాశం ఉండటంతో, ఆలయ కమిటీతో సమన్వయం చేసుకుంటూ శాంతిభద్రతలను పర్యవేక్షించనున్నట్లు అధికారులు తెలిపారు.

# మానుకోట మున్సిపల్ చైర్మన్ పీఠం కాంగ్రెస్ దేనా

**మహబూబాబాద్ జిల్లా ప్రతినిధి భారతీయ వెలుగు న్యూస్ ఫిబ్రవరి 14**

మహబూబాబాద్ మానుకోట చైర్మన్ పీఠం కాంగ్రెస్ మున్సిపాలిటీ పరిధిలో
కాంగ్రెస్ గూటికి 28వ వార్డు కౌన్సిలర్ స్వతంత్ర



అభ్యర్థి బోల రాజు 30వ వార్డు స్వతంత్ర అభ్యర్థి లావణ్య చరణ్ లు ఎమ్మెల్యే భూక్య మురళీనాయక్, డిసిసి అధ్యక్షురాలు డాక్టర్ భూక్య ఉమామురళీనాయక్ సమక్షంలో కాంగ్రెస్ తీర్థం పుచ్చుకున్నారు 20 కి చేరిన కాంగ్రెస్ కౌన్సిలర్ ల బలగం...



# షూటింగ్ ఆలస్యం.. ధనుష్‌కు లీగల్ నోటీసులు

కోలీవుడ్ నటుడు ధనుష్ మరోసారి చిక్కుల్లో పడ్డారు. తమిళ నిర్మాణసంస్థ తేనాండాళ్ ఫిల్మ్స్‌తో ధనుష్ వివాదం రోజురోజుకు ముదురుతోంది. కమిట్‌మెంట్ పూర్తి చేయకపోవడం వల్ల సినిమా ఆలస్యమవుతోందని.. రూ.20 కోట్లు నష్టపరిహారం చెల్లించాలని లీగల్ నోటీసులు పంపింది. ప్రస్తుతం ఈ విషయం కోలీవుడ్‌లో చర్చనీయాంశంగా మారింది."2016లో ఈ నిర్మాణ సంస్థపై 'నాన్ రుద్రన్' సినిమా చేయడానికి ఆయన ఒప్పందం కుదుర్చుకున్నారు. తన స్వీయ దర్శకత్వంలో తెరకెక్కించాలని భావించారు. తర్వాత దర్శకుడు మారడంతో ధనుష్ (ఇష్టంఅబంష్ట) వారికి స్క్రిప్ట్ పూర్తిగా ఇవ్వలేదని నిర్మాణ సంస్థ ఆరోపణలు చేస్తోంది. దీని కారణంగా షూటింగ్ ఆలస్యం అవుతోందని దీంతో రూ.20కోట్లు నష్టం వచ్చిందని సంస్థ తెలిపింది. ధనుష్ ఇప్పటివరకు షూటింగ్‌కు హాజరుకాలేదని.. దీన్ని పక్కనపెట్టి ఇతర చిత్రాలను అంగీకరిస్తున్నారని లీగల్ నోటీసులు పంపింది. దీనిపై హీరో టీమ్ ఇంకా స్పందించలేదు. ప్రస్తుతం ధనుష్ తన 55వ సినిమాలో నటిస్తున్నారు. 'డీ 55' (ఇ55) వర్కింగ్ టైటిల్‌గా రూపొందుతోన్న ఈ సినిమాలో శ్రీలీల సాయి పల్లవి హీరోయిన్లుగా కనిపించనున్నారు.

# అట్లీ-అల్లు అర్జున్ మూవీ

## సినిమా షూటింగ్ డిలేపై అల్లు అసహనం



ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ తమిళ స్టార్ డైరెక్టర్ అట్లీ కుమార్ తో చేస్తున్న భారీ పాన్ ఇండియా సినిమా గురించి ఇండస్ట్రీలో ఆసక్తికరమైన చర్చ నడుస్తోంది. దాదాపు రూ.800 కోట్ల భారీ బడ్జెతో హాలీవుడ్ రేంజ్‌లో రూపొందుతున్న ఈ ప్రాజెక్ట్‌పై ఇప్పటికే ప్రేక్షకుల్లో భారీ అంచనాలు నెలకొన్నాయి. విజువల్ వండర్‌గా, హైఎండ్ గ్రాఫిక్స్‌తో ఈ సినిమాను తీర్చిదిద్దుతున్నట్లు సమాచారం. అందుకే ఈ సినిమాకు సంబంధించిన చిన్న న్యూస్ అయినా సోషల్ మీడియాలో క్షణాల్లో వైరల్ అవుతోంది. ట్రేడ్ వర్గాల అంచనాల ప్రకారం, ఈ సినిమా విడుదల తర్వాత ఇండియన్ సినిమా మేకింగ్ స్టైల్‌లో కొత్త ట్రెండ్ సెట్ అవుతుందని భావిస్తున్నారు. లార్జ్ స్కేల్ ప్రాజెక్ట్స్‌కు ఈ సినిమా ఫౌండేషన్‌గా మారే అవకాశం ఉందని సినీ విశ్లేషకులు చెబుతున్నారు. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా కొనసాగుతుందనే వార్తలు వినిపిస్తున్నప్పటికీ, తాజాగా ఈ ప్రాజెక్ట్‌పై మరో టాక్ ఇండస్ట్రీలో చక్కర్లు కొడుతోంది. అదేంటంటే? సినిమా షూటింగ్ అనుకున్న దానికంటే నెమ్మదిగా సాగుతుండటంతో అల్లు అర్జున్ అసంతృప్తిగా ఉన్నాడని గాసిప్స్ వినిపిస్తున్నాయి. ఎ లాన్ చేసిన రిలీజ్ డేట్‌కు సినిమా పూర్తి అవుతుందా లేదా అన్న ఆందోళన కూడా బన్నీకి ఉన్నట్లు టాక్. ఈ నేపథ్యంలో మేకర్స్‌తో మాట్లాడి, మేకింగ్‌ను మరింత పక్కాగా ప్లాన్ చేసి షూటింగ్ వేగవంతం చేయాలని సూచించినట్టు ఇండస్ట్రీ వర్గాల్లో చర్చ నడుస్తోంది. ఈ న్యూస్ ప్రస్తుతం సోషల్ మీడియాలో హాట్ టాపిక్‌గా మారింది. ఇక ఈ సినిమా తర్వాత అల్లు అర్జున్ మరో తమిళ స్టార్ డైరెక్టర్ లోకేష్ కనగరాజ్ తో కూడా సినిమా చేయనున్న విషయం తెలిసిందే. ఇప్పటికే ఆ ప్రాజెక్ట్‌కు సంబంధించిన అధికారిక ప్రకటన రావడంతో ఫ్యాన్స్‌లో మరింత ఎగ్జైట్మెంట్ పెరిగింది. ఆ సినిమా కూడా భారీ పాన్ ఇండియా లెవల్‌లో తెరకెక్కనుందని టాక్ వినిపిస్తోంది. మొత్తంగా చూస్తే, అట్లీ - అల్లు అర్జున్ కాంబినేషన్ మూవీ 2027లో ప్రేక్షకుల ముందుకు వచ్చే అవకాశాలు ఉన్నట్లు సమాచారం. ఈ రెండు ప్రాజెక్ట్స్ పూర్తయ్యే సరికి అల్లు అర్జున్ రేంజ్ గ్లోబల్ లెవల్‌కు వెళ్లే అవకాశం ఉందని సినీ వర్గాలు అంచనా వేస్తున్నాయి. ఫ్యాన్స్ మాత్రం ఈ భారీ సినిమాల కోసం ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




# రోషన్ హీరోగా ఏమో ఏమో ఇది మూవీ

ఛాంపియన్ హీరో రోషన్ మేక టాలెంటెడ్ డైరెక్టర్ శైలేష్ కొలను కాంబినేషన్‌లో రూపొందుతున్న సరికొత్త చిత్రానికి 'ఏమో ఏమో ఇది' అనే క్లాసిక్ టైటిల్‌ను ఖరారు చేశారు మేకర్స్. వాలెంటైన్స్ డే సందర్భంగా శనివారం ఈ సినిమా టైటిల్‌తో పాటు 'ద ఫస్ట్ బ్రీజ్' పేరుతో ఒక చిన్న గ్లింప్స్‌ను చిత్ర యూనిట్ విడుదల చేసింది. ఇప్పటివరకు 'హిట్' సిరీస్, 'సైంధవ్' వంటి ఇంటెన్స్ క్రైమ్ థ్రిల్లర్లతో మెప్పించిన శైలేష్ కొలను, ఈసారి పూర్తి భిన్నంగా రొమాంటిక్ కామెడీ జానర్‌ను ఎంచుకోవడం విశేషం. ఈ గ్లింప్స్‌లో హీరో రోషన్ (అభయ్) తన తల్లితో అమ్మాయిల గురించి, నేటి తరం రిలేషన్ షిప్స్ గురించి చేసే కామెడీ సంభాషణలు ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాయి. ఈ సినిమాలో రోషన్ సరసన 'కన్నప్ప' ఫేమ్ ప్రీతి ముకుందన్ (అపూర్వ పాత్రలో) కథానాయికగా నటిస్తోంది. సితార ఎంటర్‌టైన్‌మెంట్స్ మరియు ఫార్చ్యూన్ ఫోర్ సినిమాస్ బ్యానర్లపై సూర్యదేవర నాగవంశీ, సాయి సౌజన్య ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. 'ఖుషి', 'హాయ్ నాన్న' వంటి చిత్రాలకు అద్భుతమైన మ్యూజిక్ అందించిన హేషామ్ అబ్దుల్ వహాబ్ ఈ సినిమాకు సంగీతం సమకూరుస్తున్నారు. ప్రస్తుతం శరవేగంగా షూటింగ్ జరుపుకుంటున్న ఈ చిత్రాన్ని 2026 దసరా కానుకగా థియేటర్లలోకి తీసుకురావాలని నిర్మాతలు ప్లాన్ చేస్తున్నారు.

# ఘట్టమనేని మరో వారసుడు జయకృష్ణ ఎంట్రీ

## శ్రీనివాస మంగాపురం మూవీ పోస్టర్ విడుదల

వాలంటైన్స్ డే సందర్భంగా తెలుగు సినీ ప్రియులకు ఒక క్రేజీ అప్‌డేట్ వచ్చింది. సూపర్ స్టార్ కృష్ణ మనవడు, రమేష్ బాబు కుమారుడు జయకృష్ణ ఘట్టమనేని హీరోగా పరిచయమవుతున్న చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. ఈ చిత్రానికి సంబంధించిన ఫస్ట్ లుక్ మరియు టైటిల్ పోస్టర్‌ను చిత్ర బృందం నేడు విడుదల చేసింది. విడుదలైన పోస్టర్‌లో 'ఏ భాషలో చెప్పాలి నా ప్రేమని, వెయ్యేళ్ళ నా ఈ ఎడబాటుని' అంటూ కథానాయకుడు శ్రీను మంగతో చెప్పిన డైలాగ్ ప్రేక్షకులను విశేషంగా ఆకట్టుకుంటోంది.




ఘట్టమనేని కుటుంబం నుంచి మరో వారసుడు ఈ సినిమాతో టాలీవుడ్‌లోకి అడుగుపెడుతుండడంతో మూవీపై భారీ అంచనాలు నెలకొన్నాయి. బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడాని ఈ చిత్రంతో హీరోయిన్‌గా తెలుగు ప్రేక్షకులకు పరిచయం కాబోతుంది. ఇక ఈ సినిమాకు ఆర్ ఎక్స్ 100, మంగళవారం చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి దర్శకత్వం వహిస్తున్నాడు. వైజయంతీ మూవీస్, స్వప్న సినిమా మరియు ఆనంది ఆర్ట్స్ క్రియేషన్స్ వంటి ప్రతిష్టాత్మక నిర్మాణ సంస్థలు సంయుక్తంగా నిర్మిస్తున్న ఈ చిత్రానికి జి.వి. ప్రకాష్ కుమార్ సంగీతం అందిస్తున్నారు.

# 'ధురంధర్'లో విలన్ రోల్ మిస్సయారా?.. నాగార్జున క్లారిటీ..!



కథానాయకుడిగానే కాదు, ప్రత్యేక పాత్రల్లోనూ మెరుస్తున్నారు నాగార్జున ఇటీవల 'కూలీ'లో ప్రతినాయకుడు సిమన్ పాత్రలో నటించి మెప్పించారు. సినిమా ఫలితం ఎలా ఉన్నా, ఆయన పాత్ర, నటనకు మంచి మార్కులు పడ్డాయి. ఈ నేపథ్యంలో నాగార్జున ఓ మంచి అవకాశాన్ని పోగొట్టుకున్నారంటూ సామాజిక మాధ్యమాల వేదికగా వార్తలు హల్ చల్ చేశాయి. తాజా బాలీవుడ్ సంచలనం 'ధురంధర్'. రణ్‌వీర్ సింగ్ కథానాయకుడిగా ఆదిత్యధర్ రూపొందించిన ఈ మూవీ బాక్సాఫీస్ వద్ద భారీ విజయాన్ని అందుకుంది. ఇందులో రెహమాన్ డెకాయిత్ పాత్రలో అక్షయ్ ఖన్నా అదరగొట్టారు. ఈ పాత్ర కోసం చిత్ర బృందం నాగార్జునను సంప్రదించిందని వార్తలు వచ్చాయి. 'కూలీ' కారణంగానే 'ధురంధర్'లో రెహమాన్ పాత్రను వదులుకున్నారంటూ పలు వార్తలు రాసుకొచ్చారు. దీనిపై నాగార్జున స్పందించారు. అక్షయ్ ఖన్నా పాత్రను మీకు ఆఫర్ చేశారట నిజమేనా? అని ప్రశ్నించగా 'అలాంటిదేమీ లేదు. నాకు ఎవరూ ఏ పాత్ర చేయమని అడగలేదు. అయితే, 'ధురంధర్' సూపర్‌మూవీ. ఆదిత్యధర్ అద్భుతంగా దర్శకత్వం వహించారు. ఆయన తీసిన 'ఉరి' మూవీ కూడా ఇష్టమే. 'ధురంధర్'లో అందరూ చక్కగా నటించారు. అక్షయ్‌ఖన్నా నటన సినిమాకే హైలైట్. సీక్వెల్ కోసం ఆసక్తిగా ఎదురు చూస్తున్నా. అది కూడా విజయవంతం కావాలని ఆకాంక్షిస్తున్నా" అని అన్నారు.

ఇక నాగ్ 100వ సినిమా గురించి అడగ్గా 'మేమేమీ తొందరపడటం లేదు. సినిమా చకచకా పూర్తి చేసేయాలన్న ఆలోచన లేదు. దానిని ప్రత్యేక మూవీగా తీర్చిదిద్దాలనుకుంటున్నాం. 'ధురంధర్' చూసిన తర్వాత ఒక విషయమైతే అర్థమైంది. ప్రేక్షకులు అంతర్జాతీయ ప్రమాణాలతో తీసిన కథలను చూసేందుకు ఆసక్తి చూపుతున్నారు" అని అన్నారు. ప్రస్తుతం నాగ్ తన 100వ సినిమా 'చఖఅఅస్త్ర100'పై దృష్టి సారించారు. కార్తీక్ దర్శకత్వంలో రూపొందుతున్న ఈ చిత్రం త్వరలోనే సెట్స్ పైకి వెళ్లనుంది. అన్నపూర్ణ స్టూడియోస్ నిర్మిస్తున్న ఈ మూవీని యాక్షన్ డ్రామాగా తీర్చిదిద్దుతున్నారు. మరోవైపు 'ధురంధర్2' విడుదలకు రెడీ అవుతోంది. మార్చి 19న ఈ మూవీ హిందీతో పాటు, తెలుగు, తమిళ భాషల్లోనూ విడుదల కానుంది.

# ఏప్రిల్ 1న మ పెళ్లి నిజమే

## ర్యూమర్స్‌పై చమత్కరించిన మృణాల్ ఠాకూర్

సినీ ఇండస్ట్రీలో రూమర్స్ అనేవి కొత్త విషయం కాదు. ఇద్దరు నటీనటులు కలిసి ఒక ఈవెంట్‌లో కనిపించినా, సోషల్ మీడియాలో వారిద్దరి మధ్య ఏదో సంబంధం ఉందనే వార్తలు చక్కర్లు కొడుతుంటాయి. ఇదే పరిస్థితి ప్రస్తుతం కోలీవుడ్ స్టార్ హీరో ధనుష్ మరియు బాలీవుడ్ హీరోయిన్ మృణాల్ ఠాకూర్ విషయంలో కూడా కనిపిస్తోంది. గత కొద్ది రోజులుగా వీరిద్దరూ డేటింగ్‌లో ఉన్నారన్న ప్రచారం సోషల్ మీడియా నుంచి మెయిన్ స్ట్రీమ్ మీడియా వరకూ హాట్ టాపిక్‌గా మారింది. ఈ రూమర్స్‌కు అసలు కారణం ఒక పార్టీ. ఓ ప్రైవేట్ ఈవెంట్‌లో ధనుష్, మృణాల్ ఇద్దరూ కలిసి కనిపించడంతో మొదట సోషల్ మీడియాలో చర్చ మొదలైంది. దానికి తోడు మృణాల్ నటించిన ఓ సినిమా ఈవెంట్‌కు ధనుష్ హాజరుకావడం ఈ అనుమానాలకు మరింత బలం చేకూర్చింది. అప్పటి నుంచి వీరిద్దరూ రిలేషన్‌లో ఉన్నారని, త్వరలో పెళ్లి చేసుకోబోతున్నారనే వార్తలు వరుసగా వినిపించాయి. మృణాల్ గతంలో 'మేము కేవలం మంచి స్నేహితులమే' అని చెప్పినా కూడా ఈ ప్రచారానికి బ్రేక్ పడలేదు. కొందరు అయితే మరో అడుగు ముందుకేసి వాలెంటైన్స్ డే రోజున అంటే ఫిబ్రవరి 14న వీరిద్దరూ పెళ్లి చేసుకోబోతున్నారని కథనాలు సృష్టించారు. ఇటీవల తన హిందీ సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఒక ఇంటర్వ్యూలో పాల్గొన్న మృణాల్ ఠాకూర్‌ను ఈ విషయంపై ప్రశ్నించారు. ఫిబ్రవరి 14న ధనుష్‌తో పెళ్లి చేసుకుంటున్నారా?' అని అడగగా మృణాల్ నవ్వుతూ వ్యంగ్యంగా సమాధానం ఇచ్చింది. ఫిబ్రవరి 14 కాదు ఏప్రిల్ 1న చేసుకుంటానేమో. ఎందుకంటే అది ఏప్రిల్ ఫూల్స్ డే కదా!' అంటూ చమత్కరించింది. ఈ వ్యాఖ్య సోషల్ మీడియాలో వెంటనే వైరల్ అయింది. అదే ఇంటర్వ్యూలో మృణాల్ మాట్లాడుతూ, 'ఈ రూమర్స్ ఎక్కడి నుంచి వచ్చాయో కూడా నాకు తెలియదు. కొందరు 'మృణాల్ పెళ్లి అధికారికంగా ఖరారు అయింది' అంటూ ప్రచారం చేస్తున్నారు. ఇది నిజంగా భయంకరంగా ఉంది' అని చెప్పింది. ఇలా క్లియర్ క్లారిటీ ద్వారా ధనుష్‌తో పెళ్లి వార్తలకు మృణాల్ పూర్తిగా చెక్ పెట్టినట్టే అయ్యింది.



# లోపేశ్ కకనగరాజ్ హీరోగా డిసి

'ఖైదీ', 'విక్రమ్', 'కూలీ' వంటి విజయవంతమైన చిత్రాలతో దర్శకుడిగా తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న లోకేశ్ కనగరాజ్ ఇప్పుడు నటుడిగా మారబోతున్నారు. ఆయన కథానాయకుడిగా నటిస్తున్న చిత్రం 'డీసీ' . ఈ సినిమాకు అరుణ్ మాథేశ్వరన్ దర్శకత్వం వహిస్తుండగా.. సన్ పిక్చర్స్ నిర్మిస్తుంది. లోకేశ్ కనగరాజ్ సరసన వామికా గబ్బీ కథానాయికగా నటిస్తుంది. అనిరుధ్ రవిచందర్ సంగీతం అందిస్తున్నాడు. తాజాగా ఈ సినిమాకు సంబంధించిన గ్లింప్స్‌ను వాలంటైన్స్ కానుకగా విడుదల చేసింది చిత్రయూనిట్. గ్లింప్స్ లో లోకేష్ కనగరాజ్ ఇంటెన్స్ అండ్ రా లుక్ లో కనిపిస్తూ ప్రేక్షకులను ఆకట్టుకుంటున్నాడు. లోకేష్ ఇందులో దేవదాస్ పాత్రలో కనిపించబోతున్నాడు.



Publishers Gunnala lavanya Printers VASISTA PRINTERS Pothuganti Rajanna, 18-97#306, 3rd Floor, Rajini gandha Complex , kamala Nagar, Chaitanyapuri, Rangareddy, Telangana, 500060 Aditar Gunnala Anilreddy Phone 9642844456, 9705043131